www.peoplesnews.in

హైదరాబాద్
# పీపుల్స్ న్యూస్
ప్రజల గొంతుక... దినపత్రిక

ఎడిటర్ : కె. శ్రావణ్ కుమార్

తెలంగాణ - ఆంధ్రప్రదేశ్ సంపుటి : 16 సంచిక : 110 గురువారం, సెప్టెంబర్ 03, 2026 , పేజీలు - 12 వెల: 2/-

Circulated to Hyderabad, Rangareddy, Karimnagar, Nalgonda, Adilabad, Mahaboobnagar, Khammam, Medak, Warangal, Nizamabad




## టీజీఎస్ఆర్టీసీలో 1500 కండక్టర్
# పోస్టుల భర్తీ



హైదరాబాద్ :తెలంగాణలో ప్రజా పాలన ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా రవాణా శాఖ, టీజీఎస్ఆర్టీసీ సాధించిన ప్రగతిని ప్రభుత్వం వెల్లడించింది. ప్రజా రవాణాను బలోపేతం చేయడంతో పాటు మహిళలు, ప్రయాణికులు, కార్మికులకు మేలు చేసేలా అనేక సంస్కరణలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. సంస్థను దేశంలోనే అగ్రగామిగా నిలిపేందుకు తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.ప్రభుత్వం ఏర్పడిన 48 గంటల్లోనే 'మహాలక్ష్మి' పథకం కింద మహిళలకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించామని మంత్రి గుర్తుచేశారు. ఇప్పటివరకు ఈ పథకం ద్వారా 347.36 కోట్ల మంది మహిళలు ప్రయాణించారని, తద్వారా వారు రూ.12,167 కోట్ల ప్రయాణ ఖర్చును ఆదా చేసుకున్నారని వివరించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభమయ్యాక ఆర్టీసీ బస్సుల ఆక్యుపెన్సీ రేటు 67శాతం నుంచి 89శాతానికి పెరిగిందని తెలిపారు. దేశంలోనే తొలిసారిగా 600 బస్సులకు మహిళలనే యజమానులుగా కార్యక్రమాన్ని కూడా ప్రారంభించామన్నారు. ప్రయాణికుల సౌకర్యార్థం, పర్యావరణ పరిరక్షణ లక్ష్యంగా టీజీఎస్ఆర్టీసీలో భారీగా కొత్త బస్సులను ప్రవేశపెడుతున్నట్లు మంత్రి పొన్నం తెలిపారు. ఇప్పటివరకు 2,932 కొత్త బస్సులను కొనుగోలు చేయగా, అందులో 1,024 ఎలక్ట్రిక్ బస్సులు ఇప్పటికే రోడ్డెక్కాయని చెప్పారు. హైదరాబాద్ నగరంలో మరో 2,200 కొత్త ఎలక్ట్రిక్ బస్సులను అందుబాటులోకి తేనున్నట్లు వెల్లడించారు.

## రక్షణ ఎక్స్‌పోకు రండి
# అనుమతులు ఇప్పించండి :

- కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను కలిసిన సీఎం రేవంత్ రెడ్డి
- ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు రావాలని ఆహ్వానం
- ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు 1500 ఎకరాలు సేకరించి ఇస్తామన్న సీఎం



హైదరాబాద్ :తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్?లో ప్రతిష్టాత్మకంగా నిర్వహించనున్న ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026కు హాజరుకావాలని రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్‌సింగ్‌ను సీఎం రేవంత్ రెడ్డి ఆహ్వానించారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని, కావాల్సిన అనుమతులనూ మంజూరు చేయాలని కోరారు. దేవరకద్ర డీఆర్‌డీఎల్ ప్రాజెక్టుకు ఉచితంగా భూమి ఇస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు ఇప్పటికే 750 ఎకరాల భూసేకరణ జరుగుతోందన్న సీఎం, మరో 750 ఎకరాలు సేకరించి ఇస్తామని కేంద్రమంత్రికి చెప్పారు.రక్షణ ఎక్స్‌పోకు రండి : భారత్ ఫ్యూచర్ సిటీలో డిసెంబర్ 7 నుంచి 9 వరకు ఇన్వెస్ట్ తెలంగాణ గ్లోబల్ సమ్మిట్-2026 నిర్వహించనున్నట్లు సీఎం రేవంత్? కేంద్రమంత్రికి తెలిపారు. సదస్సులో భాగంగా నిర్వహించే రక్షణ ఎక్స్‌పోను ప్రారంభించాలని కోరారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్‌నాథ్ సింగ్‌తో సమావేశమైన రేవంత్ రెడ్డి రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలను ఆయన దృష్టికి తీసుకెళ్లారు. రక్షణ ఎక్స్‌పోలో ఏరోస్పేస్, డిఫెన్స్, స్పేస్ రంగాలకు సంబంధించిన ప్రత్యేక సదస్సు నిర్వహిస్తామన్నారు. ఎయిర్‌షో, పారిశ్రామిక, భూ రక్షణ వ్యవస్థల ప్రత్యక్ష ప్రదర్శనలు ఉంటాయని వివరించారు. రక్షణ రంగ పరిశ్రమలు, స్టార్టప్‌లు, యువ శాస్త్రవేత్తలు ఎక్స్‌పోలో పాల్గొంటారని, ఇలాంటి సదస్సుకు రక్షణమంత్రి హాజరై వారికి మార్గనిర్దేశం చేస్తే ఎంతో స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు.

# రాజీనామా కోరలేదు
## అధిష్ఠానం నిర్ణయం కోసం వేచి చూస్తున్నా



హైదరాబాద్, సెప్టెంబర్ 2: కాంగ్రెస్ అధిష్ఠానం నుంచి పిలుపురావడంతో ఢిల్లీకి వెళ్లిన మంత్రి కొండా సురేఖ.. పలువురు పార్టీ పెద్దలతో భేటీ అవుతున్నారు. ఇందులో భాగంగా బుధవారం ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేతో మంత్రి సమావేశమయ్యారు. అనంతరం మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో సురేఖ మాట్లాడుతూ.. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిశానని.. ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదని అన్నారు. అధిష్ఠానం ఏం చేస్తుందో వేచిచూస్తున్నట్లు తెలిపారు. రాజీనామా చేయాలని తనను కోరలేదని చెప్పారు.బీసీ అయిన తనకు ఒక న్యాయం.. ఇతర సామాజికవర్గాలకు మరో న్యాయం పాటిస్తారా అని కొండా సురేఖ ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజికవర్గాల నేతలపై పెద్దఎత్తున అనేక ఆరోపణలు ఉన్నాయన్నారు. వాటన్నింటికీ ఏం సమాధానం చెబుతారని.. ఎలాంటి చర్యలు తీసుకుంటారని అడిగారు. అన్ని అంశాలపై ఇప్పటికే ఖర్గే, రాహుల్, ప్రియాంక సహా అధిష్ఠాన పెద్దలందరికీ తెలియజేసినట్లు చెప్పారు. సీఎం రేవంత్‌పై అధి,ష్ఠానం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు

## 22ఎ భూములపై అసెంబ్లీలో
# ఏం మాట్లాడతారో రండి



హైదరాబాద్, సెప్టెంబర్ 2 : 22ఎ భూములపై అసెంబ్లీలో చర్చిద్దామని.. బీఆర్ఎస్ నేతలు సభలో ఏం మాట్లాడతారో మాట్లాడాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సవాల్ చేశారు. 22ఎ భూములను అడ్డుపెట్టుకుని దందాలు చేస్తామంటే కుదరదని హెచ్చరించారు. బీఆర్ఎస్, బీజేపీ పార్టీలు ప్రతిపక్ష పాత్రను విస్మరించాయని ధ్వజమెత్తారు. తెలంగాణలో ఇందిరమ్మ రాజ్యం వెయ్యి రోజులు పూర్తి చేసుకుందని తెలిపారు. కేసీఆర్ హయాంలో రూ.8.21 లక్షల కోట్ల అప్పులు చేశారని ధ్వజమెత్తారు.(బుధవారం) హైదరాబాద్‌లో మీడియాతో మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి చిట్‌చా ట్ చేశారు. బీఆర్ఎస్ హయాంలో చేసిన అప్పులు, పెట్టిన బకాయిలు తాము చెల్లిస్తున్నా మని స్పష్టం చేశారు. యాస, భాషలతో ప్రజలను మభ్య పెట్టలేరని అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీముబారక్ బకాయిలను తామే చెల్లించామని వెల్లడించారు. బీఆర్ఎస్ హయాంలో సర్పంచ్‌లకు పెట్టిన బకాయిలను కూడా తామే చెల్లించామని పేర్కొన్నారు.మా పాలనలోని వెయ్యి రోజుల్లో రూ.1.76లక్షల కోట్లను రైతులకు ఇచ్చాం. ఆనాడు వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నారు.. మేము వరికి క్వింటాకు రూ.500 బోనస్ ఇచ్చాం. ప్రజలను కావాలని మా ప్రభుత్వంపై బీఆర్ఎస్ నేతలు రెచ్చగొడుతున్నారు. ఉప ఎన్నికల్లో ఓడినా బీఆర్ఎస్‌కు జ్ఞానోదయం కాలేదు. లోక్‌సభ ఎన్నికల్లో గుండు సున్నా వచ్చినా గులాబీ పార్టీకి జరాలేదు. గ్రామపంచాయతీ ఎన్నికల్లో ఓడించాంఅయినా వారిలో మార్పు రాలేదు. ఆనాడు బతుకమ్మ చీరల్లో అవినీతికి పాల్పడ్డారు. రాహుల్ గాంధీని విమర్శిస్తావా కేటీఆర్..?. అధికారంలోకి వస్తామని మీరు కలలు కంటూనే ఉండండి. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను మేము నిర్మిస్తున్నాం.

## ఉత్తరాంధ్రను ముద్దాడిన
# గోదారమ్మ



అనకాపల్లి జిల్లా : ఉత్తరాంధ్ర దశాబ్దాల కల సాకారమైంది. పోలవరం ప్రాజెక్టు ఎడమ ప్రధాన కాలువ ద్వారా గోదావరి జలాలు ఉత్తరాంధ్ర నేలను తాకాయి. ఈ చారిత్రక ఘట్టానికి అనకాపల్లి జిల్లా పాయకరావుపేట వేదికైంది. ముఖ్యమంత్రి చంద్రబాబు గోదావరి జలాలకు జలహారతి ఇచ్చి, పవిత్ర జలాలను శిరస్సున చల్లుకున్నారు. అనంతరం నేలపై సాష్టాంగ ప్రమాణం ఆచరించి, ఉత్తరాంధ్ర ప్రజల చిరకాల వాంఛ నెరవేరిన క్షణాన తన కృతజ్ఞతను చాటుకున్నారు. ఓ దశలో కాలువ నుంచి నీరు ప్రవహిస్తుంటే, చంద్రబాబు మెడలోని పచ్చ కండువా తీసి గాల్లో గిరగిరా తిప్పి తన ఆనందం వ్యక్తం చేశారు. చంద్రబాబును చూసి మిగతా నేతలు, రైతులు కూడా తమ కండువాలను గాల్లో ఊపుతూ హర్షం వెలిబుచ్చారు అంతకుముందు, పాయకరావుపేట వద్ద ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో సీఎం చంద్రబాబు శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు రెగ్యులేటర్ బటన్ నొక్కి ఉత్తరాంధ్ర సుజల స్రవంతి పథకంలోకి గోదావరి నీటిని విడుదల చేశారు. దాంతో కాలువలోకి ప్రవేశించిన గోదావరికి చంద్రబాబు జలహారతి పట్టారు. అనంతరం చంద్రబాబు, మరికొందరు రైతులు కూడా రెగ్యులేటర్ ఆన్ చేశారు.

## మంత్రివర్గంలో మార్పులా? సమూల ప్రక్షాళనా! -
# ఉత్కంఠగా కాంగ్రెస్ రాజకీయం

హైదరాబాద్ :: తెలంగాణ మంత్రివర్గంలో జరగనున్న మార్పులపై కాంగ్రెస్ పార్టీ వర్గాల్లో ఉత్కంఠ నెలకొంది. సీనియర్ నాయకులంతా ఢిల్లీకి వెళుతున్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్, మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కొండా సురేఖ, స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కూడా అక్కడే ఉన్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్‌బాబు నేడు ఢిల్లీ వెళ్లనున్నారు. కేంద్ర మంత్రులను కలవడానికని, జలశక్తి మంత్రిత్వశాఖ నిర్వహించే సమావేశానికని, వై.ఎస్.రాజశేఖరరెడ్డి అవార్డు ప్రదానోత్సవానికని ఇలా ఒక్కొక్కరు ఒక్కో కారణం చెబుతున్నారు. రాష్ట్రంలో జరుగుతున్న రాజకీయ పరిణామాల దృష్ట్యా వారందరి ఢిల్లీ పర్యటన తీవ్ర ఆసక్తికరంగా మారింది. విదేశీ పర్యటనకు వెళ్లిన కాంగ్రెస్ జనరల్? సెక్రటరీ కేసీ వేణుగోపాల్ మంగళవారం తెల్లవారుజామున ఢిల్లీ చేరుకున్నారు.సీఎం రేవంత్‌రెడ్డి నిన్న సాయంత్రమే కేసీతో సమావేశమై ఇటీవల పరిణామాల గురించి సుదీర్ఘంగా చర్చలు చేశారు. సురేఖ వ్యవహారంతోపాటు ఒకరిద్దరు మంత్రుల వ్యవహారశైలి గురించి, మంత్రివర్గంలోకి తీసుకోవాల్సిన వారి గురించి మాట్లాడినట్లు సమాచారం. భట్టి, మహేశ్‌కుమార్‌గౌడ్‌లతో కూడా కేసీ చర్చించే అవకాశాలు ఉన్నాయి. ఈ సమావేశం నేడు జరగవచ్చని తెలుస్తోంది. పార్టీ క్రమశిక్షణ ఉల్లంఘనల వంటివి పునరావృతం కాకుండా



ఉండేందుకు లైన్? దాటిన వారిపై చర్యలు అవసరమనే అభిప్రాయంతో మహేశ్‌కుమార్‌గౌడ్ కూడా ఉన్నారు. ఈ నేపథ్యంలో మంత్రి కొండా సురేఖ, చిన్నారెడ్డిలపై చర్య అనివార్యమనే అభిప్రాయం పార్టీ వర్గాల నుంచి పెద్ద ఎత్తున వ్యక్తమవుతోంది.

## సీఈవోగా విశ్రాంత ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా నియామకం

అయోధ్య: అయోధ్య రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ తొలి చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ (సీఈఓ)గా ఇండియన్ ఎయిర్ ఫోర్స్ రిటైర్డ్ ఎయిర్ మార్షల్ జితేంద్ర మిశ్రా నియమితులయ్యారు. సీఈఓ ఎంపిక కోసం విశ్రాంత న్యాయమూర్తి జస్టిస్ ప్రమోద్ కోహ్లీ నేతృత్వంలో ఏర్పాటైన ముగ్గురు సభ్యుల కమిటీ జితేంద్ర మిశ్రాను ఎంపిక చేసింది. ఈ నేపథ్యంలో సమావేశమైన రామ జన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ జితేంద్ర మిశ్రా నియామకానికి ఆమోదం తెలిపింది. ఆలయానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించడం, ఆర్థిక వ్యవహారాలను పర్యవేక్షించడం, రోజువారీ ఆలయ నిర్వహణ సిబ్బందిని సమన్వయం చేయడం వంటి విధులను ఆయన నిర్వర్తించనున్నారు. జితేంద్ర మిశ్రా గతంలో భారతీయ వాయుసేనలో సీనియర్ అధికారిగా, ఎయిర్ ఆఫీసర్ కమాండింగ్-ఇన్-చీఫ్‌గా విశేష సేవలందించారు.

## రేవంత్ రెడ్డి ప్రభుత్వం
# సాధించిన ప్రగతి ఇదే



హైదరాబాద్ :కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణలో వెయ్యి రోజుల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా, రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై కల్వకుంట్ల కవిత తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. ఈ వెయ్యి రోజుల కాలం పూర్తిగా ప్రజా వ్యతిరేక విధానాలు, నెరవేర్చని హామీలతోనే సాగిందని ఆమె ధ్వజమెత్తారు.గడిచిన వెయ్యి రోజుల్లో రేవంత్ రెడ్డి ప్రభుత్వం పేదల బతుకులను బాగు చేసింది ఏమీ లేదని, కేవలం కొందరి సొంత ప్రయోజనాలకే ప్రాధాన్యమిచ్చిందని మండిపడ్డారు. హైడ్రా పేరుతో నిరుపేదల ఇళ్లను నిర్దాక్షిణ్యంగా కూల్చివేయడం, సంక్షేమ గురుకులాల్లో భద్రత లేక విద్యార్థులు వరుసగా మరణించడం, జాబ్ నోటిఫికేషన్లు రాక నిరుద్యోగులు ఆత్మహత్యలు చేసుకోవడం, పంటలకు మద్దతు ధర లేక అన్నదాతల బలవన్మరణాలు పెరిగిపోవడం.. వీటికి తోడు రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించి నేరాలు నిత్యకృత్యం కావడమే ఈ ప్రభుత్వం సాధించిన అసలైన 'ప్రగతి' అని ఎద్దేవా చేశారు. ఉద్యమకారుల నెత్తురు చిందిన నాటి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ పతనానికి కౌంట్‌డౌన్ ప్రారంభమైందని, ఈ సర్కార్ కాలం చెల్లిపోయిందని హెచ్చరించారు. ప్రభుత్వ అరాచకాలను, ప్రజా వ్యతిరేక విధానాలను ఎట్టిపరిస్థితుల్లోనూ సహించేది లేదని, ప్రతిపక్షంగా ప్రజల పక్షాన నిలబడి చివరి వరకు పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. రానున్న రోజుల్లో తెలంగాణలో మళ్లీ ప్రజల ప్రభుత్వమే అధికారంలోకి రావడం ఖాయమని అన్నారు.

గురువారం,
సెప్టెంబర్ 03, 2026
హైదరాబాద్
పీపుల్స్ న్యూస్
దినపత్రిక



# మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు.. బీజేపీ అధిష్ఠానం కీలక బాధ్యతలు



**అమరావతి, సెప్టెంబర్ 2:** వైద్యారోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్‌కు బీజేపీ అధిష్ఠానం కీలక బాధ్యతలు అప్పగించింది. ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పూర్తి చేసుకున్న సందర్భంగా దేశవ్యాప్తంగా నిర్వహించనున్న 'సేవా సంకల్ప్ అభియాన్' కార్యక్రమాలకు దక్షిణాది రాష్ట్రాల ఇన్‌ఛార్జిగా మంత్రి సత్యకుమార్‌ను నియమించింది. సెప్టెంబర్ 17 నుంచి అక్టోబర్ 17 వరకు నెల రోజుల పాటు బీజేపీ, ఎన్డీయే ప్రభుత్వాల ఆధ్వర్యంలో వివిధ ప్రజా సంక్షేమ, సేవా కార్యక్రమాలను నిర్వహించనున్నారు. ప్రజాసేవ, దేశాభివృద్ధి, 'వికసిత్ భారత్--2047' సంకల్పాన్ని ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేలా ఈ అభియాన్‌లో పలు కార్యక్రమాలను రూపొందించారు. దక్షిణాది రాష్ట్రాల్లో ఈ కార్యక్రమాల సమన్వయం, అమలు, పర్యవేక్షణ బాధ్యతలను మంత్రి సత్యకుమార్ నిర్వహించనున్నారు. అభియాన్‌లో భాగంగా 'ఆశీర్వాద్ కా దియా', 'నమో సేవా గాథ', 'ఆంగన్ కా ఉత్సవ్', 'కహానీ బద్లావ్ కి', 'సేవా జ్యోతి యాత్ర' వంటి పలు సేవా.. ప్రజా భాగస్వామ్య కార్యక్రమాలను నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించారు. ప్రజలను భాగస్వామ్యం చేస్తూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేపడుతున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్లడమే లక్ష్యంగా అభియాన్ కొనసాగనుంది. ఈ నేపథ్యంలో తమిళనాడులోని తిరుచిరాపల్లిలో మరికాసేపట్లో జరగనున్న రాష్ట్రవ్యాప్త కార్యశాలలో మంత్రి సత్యకుమార్ పాల్గొననున్నారు. దక్షిణాది రాష్ట్రాలకు సంబంధించిన కార్యక్రమాలపై ఈ కార్యశాలలో చర్చించి.. అభియాన్‌ను విజయవంతంగా నిర్వహించేందుకు అవసరమైన కార్యాచరణపై దిశానిర్దేశం చేయనున్నట్లు తెలుస్తోంది.

# ప్రభుత్వ భూమిలో ఎమ్మార్వో వాటా తేలేనా..?

- మాజీ కార్పొరేటర్ కబ్జాపై రెవెన్యూ అధికారుల మౌనం
- ఐదంతస్తుల నిర్మాణం కళ్లముందే సాగుతున్నా చర్యలేవీ..?
- "మినిస్టర్ ఆదేశాలు" అంటూ పొంతనలేని సమాధానాలపై అనుమానాలు
- కోట్ల విలువైన సర్కారు భూమి రక్షణపై ఉన్నతాధికారుల నిర్లక్ష్యమా..?



డిప్యూటీ తహసిల్దార్ సుధాకర్






**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
కోట్లాది రూపాయల విలువైన ప్రభుత్వ భూమి కబ్జాకు గురవుతుంటే రెవెన్యూ యంత్రాంగం ఏం చేస్తోంది? అక్రమ నిర్మాణం కళ్లముందే ఆకాశాన్నంటుతున్నా అధికారులు ఎందుకు స్పందించడం లేదనే ప్రశ్నలు కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని గాజులరామరంలో తీవ్ర చర్చకు దారితీస్తున్నాయి. గాజుల రామరం సర్వే నంబర్ 329లో ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురైందని, అక్కడ మాజీ కార్పొరేటర్ ఆధ్వర్యంలో బహుళ అంతస్తులభవననిర్మాణంకొనసాగుతోందని స్థానికులు ఆరోపిస్తున్నారు.

**నోటీసులకే పరిమితమైన రెవెన్యూ చర్యలు?**
ప్రభుత్వ భూమి ఆక్రమణపై స్థానిక ఎమ్మార్వోను వివరణ కోరగా.. ఇప్పటికే నోటీసులు జారీ చేశామని, తమ పరిధిలో చేయగలిగింది అంతేనన్నట్టుగా సమాధానం ఇచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. అయితే నోటీసులు జారీ చేసిన తర్వాత కూడా నిర్మాణ పనులు ఎలా కొనసాగుతున్నాయన్నది ఇప్పుడు ప్రధాన ప్రశ్నగా మారింది. అధికారుల ఆదేశాలను లెక్కచేయకుండా నిర్మాణం కొనసాగుతున్నా తదుపరి చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని ప్రజలు ప్రశ్నిస్తున్నారు.అక్రమ నిర్మాణంపై గతంలోనూ పలు దినపత్రికల్లో కథనాలు వెలువడినప్పటికీ సంబంధిత రెవెన్యూ అధికారుల్లో ఆశించిన స్థాయిలో కదలిక కనిపించకపోవడం అనుమానాలకు తావిస్తోందని స్థానికులు అంటున్నారు.

**"మినిస్టర్ ఆదేశాలు" అంటూ కొత్త వాదన**
ఇదే వ్యవహారంపై డిప్యూటీ తహసీల్దార్ సుధాకర్ ను వివరణ కోరగా.. సదరు భూమి 22(ఏ) నిషేధిత జాబితా నుంచి తొలగించబడిందని, అంతేకాకుండా రెవెన్యూ మంత్రి నుంచి ప్రత్యేక ఆదేశాలు వచ్చాయని చెప్పినట్లు సమాచారం. అయితే ఆ ఆదేశాలు ఏమిటి? వాటి ఆధారంగా ఏ నిర్ణయం తీసుకున్నారు? ప్రభుత్వ భూమి హోదా మారిందా? మారితే ఏ ఉత్తర్వుల ద్వారా మారింది? అనే ప్రశ్నలకు స్పష్టమైన సమాధానాలు ఇవ్వాల్సిన అవసరం ఉందని స్థానికులు కోరుతున్నారు.

**అధికారుల మౌనం వెనుక మర్మమేంటి?**
ప్రభుత్వ భూమిలో నిర్మాణం జరుగుతుంటే సంబంధిత శాఖలు పరస్పరం బాధ్యతలు నెట్టుకోవడం ఎందుకన్న ప్రశ్నలు తలెత్తుతున్నాయి. కోట్ల విలువైన సర్కారు భూమిలో బహుళ అంతస్తుల భవనం నిర్మాణం దాదాపు పూర్తయ్యే స్థాయికి చేరిందంటే.. అక్రమ నిర్మాణదారులకు ఎవరి అండ ఉందనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.అయితే రెవెన్యూ అధికారులపై వస్తున్న ముడుపులు, వాటాలు, అవినీతి ఆరోపణలకు ఇప్పటివరకు అధికారిక నిర్ధారణ లేదు. సంబంధిత అధికారులు స్పష్టమైన రికార్డులు, ఉత్తర్వులు, భూ హోదాకు సంబంధించిన ఆధారాలను బహిర్గతం చేస్తే వాస్తవ పరిస్థితి తేలిపోతుందని స్థానికులు అంటున్నారు.

**ఫిర్యాదులు అందినా ఫలితం శూన్యమా?**
సర్వే నంబర్ 329లోని ప్రభుత్వ భూమిపై ఆక్రమణ, నిర్మాణానికి సంబంధించి పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ సమస్య పరిష్కారం కాలేదని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఫిర్యాదులు చేసిన ప్రజలకు స్పష్టమైన చర్యల వివరాలు వెల్లడించకుండా అధికారులు వ్యవహరిస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వ భూములు రక్షించాల్సిన రెవెన్యూ యంత్రాంగం క్షేత్రస్థాయిలో ఎందుకు కఠిన చర్యలు తీసుకోవడం లేదన్నది ఇప్పుడు చర్చనీయాంశంగా మారింది. అక్రమ నిర్మాణం పూర్తయిన తర్వాత చర్యలు తీసుకోవడం కంటే.. నిర్మాణం జరుగుతున్న దశలోనే అడ్డుకోవాల్సిన బాధ్యత అధికారులపై ఉందని ప్రజలు పేర్కొంటున్నారు.

**ఉన్నతాధికారులు రంగంలోకి దిగాలంటున్న ప్రజలు**
సర్వే నంబర్ 329 భూమిపై సమగ్ర స్థల పరిశీలన, అధికారిక సర్వే, రికార్డుల పరిశీలన చేపట్టాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు. భూమి ప్రభుత్వానిదే అయితే తక్షణమే ఆక్రమణను తొలగించి, అక్రమ నిర్మాణంపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.అదేవిధంగా 22(ఏ) జాబితా నుంచి భూమిని తొలగించినట్లయితే అందుకు సంబంధించిన ఉత్తర్వులు, ఫైల్ నంబర్, తేదీ, నిర్ణయాధికారం వంటి వివరాలను ప్రజల ముందుంచాలని డిమాండ్ చేస్తున్నారు. "మినిస్టర్ ఆదేశాలు వచ్చాయి" అనే మౌఖిక సమాధానాలతో కోట్ల విలువైన ప్రభుత్వ భూముల వ్యవహారాలు ముగిసిపోవద్దని వారు స్పష్టం చేస్తున్నారు.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి సర్వే నంబర్ 329 వ్యవహారంపై పూర్తి స్థాయి విచారణ జరిపి, ప్రభుత్వ భూమి హోదా, ఆక్రమణ, నిర్మాణ అనుమతులు, 22(ఏ) జాబితా నుంచి తొలగింపు తదితర అంశాలపై వాస్తవాలను వెలుగులోకి తేవాలని స్థానికులు కోరుతున్నారు.

# బీసీ విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం



**విజయవాడ, సెప్టెంబర్ 2 :** బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో నాణ్యమైన విద్యతో పాటు విద్యార్థుల ఆరోగ్య పరిరక్షణకు ప్రాధాన్యం ఇస్తున్నామని ఏపీ మంత్రి సవిత ( వ్యాఖ్యానిం చారు. ఆయా హాస్టళ్లు, గురుకులాలు, వాటి పరిసరాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించామని పేర్కొన్నా రు. విజయవాడలోని గుణదల బీసీ బాలికల కళాశాల వసతి గృహంలో శానిటరీ కిట్లను మంత్రి సవిత (బుధవారం) పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ శాఖ కార్యదర్శి సత్యనారాయణ, డైరెక్టర్ మల్లిఖార్జున, ఇతర బీసీ సంక్షేమ శాఖ అధికారులు పాల్గొన్నారు. విద్యార్థులతో కలిసి మంత్రి సవిత మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థినుల వినతి మేరకు గుణదల హాస్టల్‌లో గ్రంథాలయం ఏర్పాటుకు హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి సవిత మాట్లాడారు.బీసీ హాస్టళ్లలో 1,200 మంది పారిశుద్ధ్య సిబ్బందిని నియమించామని మంత్రి సవిత వెల్లడించారు. ఏపీవ్యాప్తంగా ఉన్న బీసీ హాస్టళ్లకు రూ.6 కోట్ల విలువైన శానిటరీ కిట్లు అందజేస్తున్నామని చెప్పుకొచ్చార. ఒక్కో కిట్‌లో 11 రకాల వస్తువులు ఉంటాయని వివరిం చారు. ఇప్పటికే బీసీ హాస్టళ్లు, గురుకులాల్లో దోమ తెరలు ఏర్పాటు చేశామని అన్నారు. ఆర్వో ప్లాంట్లు, ఇన్వర్టర్లు ఏర్పాటు చేశామని చెప్పుకొచ్చారు.బీసీ విద్యార్థుల రక్షణకు సీసీటీవీ కెమెరాలు ఏర్పాటు చేస్తున్నామని మంత్రి వెల్లడించారు. మెనూ సక్రమంగా అమలు చేసేలా 142 మంది కుక్‌లు, కమాటీలను నియమించామని తెలిపారు. ఇంటిని మైమరి పించేలా హాస్టళ్లు, గురుకులాల్లో వసతులను కల్పిస్తున్నామని చెప్పారు. వచ్చే పదోతరగతి, ఇంటర్ పరీక్షల్లో ఈ ఏడాది కంటే మెరుగైన ఫలితాలు సాధిస్తామని అన్నారు. బీసీ బిడ్డలకు విద్యా, వసతి మంత్రి సవిత పేర్కొన్నారు.

# రైతులను అడ్డం పెట్టుకుని డ్రామాలు ఆడొద్దు



**శ్రీశైలం, సెప్టెంబర్ 2:** శ్రీశైలం జలాల కోసం వెలుగోడు రిజర్వాయర్ ముట్టడి పేరుతో మాజీ ఎమ్మెల్యే శిల్పా చక్రపాణి రెడ్డి, ఆయన కొడుకు రవి కిషోర్ రెడ్డి నాటకాలు ఆడుతున్నారని శ్రీశైలం ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆరోపించారు. ఎల్ నినో ప్రభావం వల్ల నీరు వచ్చే పరిస్థితి లేదని, అందువల్ల ప్రత్యామ్నాయ పంటలపై దృష్టి సారించాలని ఆరు నెలల క్రితమే స్పష్టం చేశామని ఆయన పేర్కొన్నారు. కానీ వైసీపీ నాయకులు రైతులను అడ్డం పెట్టుకుని శ్రీశైలం జలాల కోసం పోరాటాలు చేయడం రైతులను తప్పుదోవ పట్టించడమే అవుతుందని ఆయన అన్నారు. తమ ఉనికిని కాపాడుకోవడం కోసం రైతులను అడ్డుపెట్టుకుని డ్రామాలు చేయడం సమంజసం కాదని హితవు పలికారు.రైతుల పట్ల చిత్తశుద్ధి ఉన్నట్లయితే వైసీపీ హయాంలో రైతుల సంక్షేమం కోసం ఏం చేశారో చెప్పాలని రాజశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. శిల్పా చక్రపాణి రెడ్డి ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు ఎన్నిసార్లు రైతులకు నీళ్లు ఇచ్చారో చెప్పాలని ఆయన నిలదీశారు. 'వైసీపీ ప్రభుత్వ హయాంలో కర్నూలులో నీటి సమస్యలను పరిష్కరించాలని అప్పటి నీటిపారుదల శాఖ మంత్రి అనిల్‌కుమార్ యాదవ్ దగ్గరికి వెళ్తే మీరేం చేశారు.. పోలీసులతో రైతులను అడ్డగించలేదా..? ఆనాడు ఏం అయింది మీ చిత్తశుద్ధి?' అని ఎమ్మెల్యే నిలదీశారు.

# స్థానిక ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోంది

**కర్నూలు, సెప్టెంబర్ 2 :** వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై ఏపీ మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఉనికి కోసం గొడ్డలి పార్టీ ఆరాట పడుతోందని విమర్శించారు. వైసీపీ ఏ రోజు ప్రజల సమస్యలపై ఎందుకు స్పందించ లేదని ప్రశ్నించారు. ఈరోజు (బుధవారం) కర్నూలు జిల్లాల్లో మంత్రి బీసీ జనార్దన్ రెడ్డి పర్యటించి, పలు కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడారు. ఎల్‌నినో ప్రభావం ఉన్నప్పటికీ సీఎం చంద్రబాబు ముందస్తు ఆలోచనతో ప్రజలకు ఏ ఇబ్బంది లేకుండా చూస్తున్నారని పేర్కొన్నారు.జగన్ హయాంలోని ఐదేళ్లలో ప్రజా సంక్షేమం కోసం ఏమి చేశారో చెప్పే దమ్ము ఉందా అని బీసీ జనార్దన్ రెడ్డి నిలదీశారు. సీఎం చంద్రబాబు దూరదృష్టితో పట్టిసీమను పూర్తి చేసి ఆదుకున్నారని తెలిపారు. పులివెందులకు కూడా నీరు ఇచ్చిన ఘనత చంద్రబాబుదని చెప్పుకొచ్చారు. 36 నీటి ప్రాధాన్య ప్రాజెక్టులకు నీరు ఇస్తున్నామని వెల్లడించారు. ఏపీలో డ్రిప్ ఇరిగేషన్ లేకుండా చేసింది జగన్ మోహన్ రెడ్డినే అని విమర్శించారు.వైసీపీ నేతలు దొంగ దీక్షలు, ధర్నాలు చేస్తే ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరని మంత్రి అన్నారు. ప్రజలకు, రైతులకు ఏ విధంగా నీరు ఇవ్వాలో అధికారులతో తాము సమీక్షలు చేస్తున్నామని తెలిపారు. తలకిందులు చేసిన కూడా గొడ్డలి పార్టీ అధికారంలోకి వచ్చే పరిస్థితి లేదన్నారు.

# భూ భారతి రిజిస్ట్రేషన్లకు మోక్షం ఎన్నడు?




**హనుమకొండ:** స్లాట్ బుక్ చేసుకున్నాం.. సర్కారుకు చెల్లించాల్సిన చలాన్ల డబ్బులు ముందే కట్టాం.. అయినా రోజుల తరబడి తహసీల్దార్ ఆఫీసుల చుట్టూ కాళ్లరిగేలా తిరగాలా? అని రైతులు, భూ కొనుగోలుదారు లు అధికారులను నిలదీస్తున్నారు. హనుమ కొండ జిల్లాలోని ఆరు మండలాల్లో వేలేరు, పరకాల, కమలాపూర్, దామెర, ఐనవోలు, కాజీపేటలో భూ భారతి రిజిస్ట్రేషన్ల నిలిపివేత వెనుక కలెక్టరేట్ డి-సెక్షన్ సూపరింటెండెంట్ నాగరాజు తీసుకున్న అనాలోచిత నిర్ణయాలే కారణమన్న ఆరోపణలు తీవ్రమవుతున్నాయి. వివిధ ప్రాంతాల్లో ఉద్యోగం, ఉపాధి కోసం వెళ్లిన వారు పనులను వదులుకొని వారం రోజులుగా రిజిస్ట్రేషన్ కోసం జిల్లాలో ఎదురుచూ స్తున్నారు. ఆగస్టు 25 నుంచి 31 తేదీ సోమవారం వరకు పూర్తిగా రిజిస్ట్రేషన్లు నిలిచిపోవడంతో బాధితులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.ఇదేమి అలసత్వం?పాత ఆపరేటర్లను విధుల నుంచి తొలగించిన అధికా రులు, పోర్టల్‌లో వారి లాగిన్ ఐడీలను డిసేబుల్ చేయడంలో ఎందుకు ఆసల్యం చేస్తున్నారని పలువురు ప్రశ్నిస్తున్నారు. కొత్త సిబ్బందికి ప్రత్యేక లాగిన్ ఐడీలు ఇవ్వడంలో నిర్లక్ష్యం ఎందుకని మండిపడుతున్నారు. పర్యవేక్షణ లోపంతో సాంకేతిక చిక్కులు తలెత్తుతుంటే ఉన్నతాధికారులు ఏం చేస్తున్నారని రైతులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. వ్యవసాయ, వ్యవసాయేతర భూముల మార్పిడి, కుటుంబ హక్కుల బదిలీ, వారసత్వ నమోదు, గిఫ్ట్ డాక్యుమెంట్లు, సేల్ డీడ్స్ వంటి అత్యవసర రిజిస్ట్రేషన్లు ఆగిపోవడంతో వందలాది మంది తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఆఫీసుల చుట్టూ తిరిగే రైతుల ఆవేదన అధికారులకు పట్టడం లేదా.. అని ప్రశ్నిస్తున్నారు.

# ములుగు గడ్డపై ఎగిసిన గులాబీ జెండా

**- కాంగ్రెస్ వైఫల్యాలపై బిఆర్ ఎస్ భారీ ర్యాలీ**














**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02(పీపుల్స్ న్యూస్)**

కాంగ్రెస్ మోసపూరిత హామీలపై బి ఆర్ ఎస్ శ్రేణుల నిరసన జ్వాల 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీతో ములుగులో ర్యాలీ, ధర్నా పాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి ప్రజలను మోసం చేస్తోందని నిరసిస్తూ, బి ఆర్ ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు మేరకు ములుగు జిల్లా కేంద్రంలో బుధవారం భారీ నిరసన ర్యాలీ నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన 420 హామీలను గుర్తుచేస్తూ 420 ఫీట్ల భారీ ఫ్లెక్సీతో చేపట్టిన ఈ ర్యాలీకి బి ఆర్ ఎస్ ములుగు జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు, నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతి నాయకత్వం వహించారుములుగు శివారులోని డి ఎల్ ఆర్ ఫంక్షన్ హాల్ వద్ద ప్రారంభమైన ఈ ర్యాలీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకు సాగింది. అనంతరం ప్రధాన చౌరస్తాలో ధర్నా నిర్వహించి కాంగ్రెస్ ప్రభుత్వ విధానాలపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు ర్యాలీలో బి ఆర్ ఎస్ నాయకుల ముఖ్య ప్రసంగ అంశాలు.ఆరు గ్యారెంటీల మోసం: 100 రోజుల్లో చేస్తామన్న హామీలు మూడేళ్లు కావస్తున్నా నెరవేర్చ లేదు. మహాలక్ష్మి పథకం ద్వారా రూ.2500, తులం బంగారం, స్కూటీలు ఏమయ్యాయని ప్రశ్నించారు. రైతాం గానికి అన్యాయం: రైతుబంధు స్థానంలో ఇస్తామన్న రూ.15, 000 రైతు భరోసా ఇప్పటివరకు ఖాతాల్లో పడలేదు. కౌలు రైతులను పూర్తిగా విస్మరించారుయువతను దగా చేసిన ప్రభుత్వ ం: 2 లక్షల ఉద్యోగాల భర్తీ లేదు, నిరుద్యోగ భృతి రూ.4000 అమలే కాలేదు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలతో చెలగాట మాడుతున్నారు.కేసీఆర్ పాలనే శ్రీరామరక్ష తెలంగాణను 10 ఏళ్లు అభివృద్ధి పథంలో నడిపిన కేసీఆర్ పై బురదజల్లడమే కాంగ్రెస్ పనిగా పెట్టుకుంది. సమ్మక్క బ్యారేజీ, మిషన్ భగీరథ ద్వారా గిరిజన గూడేలకు నీరందించిన ఘనత బి ఆర్ ఎస్ ప్రభుత్వానిదే. హామీలు నెరవేర్చకపోతే ఈ తిరుగుబాటు కేవలం ములుగుకే పరిమితం కాదని, తెలంగాణలోని ప్రతి గ్రామానికి విస్తరిస్తుందని నాయకులు. ఇప్పటికైనా ప్రభుత్వం మేల్కొని ప్రజా సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ మండల స్థాయి నాయకులు, ప్రజాప్రతినిధులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు

# ములుగు గడ్డపై బిఆర్ఎస్ సమరభేరి ర్యాలీ విజయవంతం

**ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**




**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)**

బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపుమేరకు ములుగు గడ్డపై సమరభేరి ర్యాలీని విజయవంత చేసినందుకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలుబుధవారం ములుగు గడ్డపై వెయ్యి రోజుల పాలనపై కాంగ్రెస్ ప్రభుత్వ వైఖరిని నిరసిస్తూ 420 హామీలు ఆరు గ్యారెంటీ లపై పెద్ద ఎత్తున కదలి వచ్చిన నా బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులందరికీ ప్రతి ఒక్కరికి పేరు పేరునా హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అబద్ధపు ప్రచారాలతో గద్దెనెక్కిన మరింత ఉవ్వెత్తున ఉద్యమాలు చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పి ములుగు జిల్లా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే వరకు ఇదే స్ఫూర్తితో మరొక 6 రోజులు ఉద్యమాలను కొనసాగించాలని కాకులమర్రి లక్ష్మణ్ బాబు పిలుపునిచ్చారు ఈ ములుగు జిల్లా కేంద్రంలో జరిగిన ర్యాలీ కార్యక్రమానికి సహకరించిన తెలంగాణ ఉద్యమకారులకు బిఆర్ఎస్ పార్టీ శ్రేణులకు ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియాకు ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసిన ములుగు జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు....

# జాతీయ స్మారక కట్టడం గా గొల్లల గుడి

**ములుగు జిల్లా పాలంపేటలోని 'గొల్లల గుడి'కి జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తింపు**

**భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) అధికారిక పత్రికా ప్రకటన**





**(రామప్ప)ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)**

తెలంగాణలోని ములుగు జిల్లా, పాలంపేటలో గల 'గొల్లల గుడి'ని జాతీయ ప్రాధాన్య కట్టడంగా గుర్తిస్తూ కేంద్ర ప్రభుత్వం అధికారిక ప్రకటన జారీచేసింది. ఈ మేరకు కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వశాఖ పరిధిలోని భారత పురావస్తు అధ్యయన విభాగం (ఏఎస్ఐ) జారీ చేసిన 31.08.2026 నాటి ప్రకటన నం.ఎస్.ఒ.4802(ఇ) 'గెజిట్ ఆఫ్ ఇండియా' (ప్రత్యేక సంచిక) పార్ట్– ××లోని సెక్షన్ 3 ఉప సెక్షన్ (ఌఌ) కింద ప్రచురితమైంది. "ప్రాచీన కట్టడాలు–పురావస్తు ప్రదేశాలు–అవశేషాల చట్టం–1958" (1958నాటి 24వ చట్టం)లోని సెక్షన్ 4, ఉప–సెక్షన్ (3) కింద సంక్రమించిన అధికారాల మేరకు 'ఏఎస్ఐ' ఈ ప్రకటన జారీ చేసింది.ములుగు జిల్లా పాలంపేట గ్రామంలోని యునెస్కో ప్రపంచ వారసత్వ ప్రదేశం 'కాకతీయ రుద్రేశ్వర' (రామప్ప) ఆలయానికి నైరుతి దిశలో ఈ 'గొల్లల గుడి' ఉంటుంది. ఇది తూర్పు ముఖంగా గల మండపం, దాని చుట్టూ మూడు గర్భాలయాలతో కూడిన 'త్రికూటాలయం'గా కనిపిస్తుంది. దీని ప్రహరీ శిల్పాలంకృతమై, పైకప్పు అంచు నిర్మాణం, ద్వారబంధాల వద్ద చెక్కిన హంసల వరుసతో, 'సునిశిత రంధ్రాల వల' పనితనంతో ఈ ఆలయం ఎంతో విశిష్టమైనదిగా అలరారుతోంది.ఈ ప్రధాన గుడికి ముందు వైపున రెండు ప్రత్యేక ఉప ఆలయాలు ఎంతో అందంగా చెక్కిన ద్వారపాలకుల విగ్రహాలతో అలంకృతమై ఉంటాయి. వీటికి ముందు గల అంతరాలయాల అంచులు కూడా చక్కని తెరలతో శోభాయమానంగా కనిపిస్తాయి. ప్రధాన ఆలయ నిర్మాణం ముందు భాగాన మండపం గుండా మధ్యలో గల ప్రధాన మందిరానికి మార్గం ఉంటుంది. దీనికి ఉత్తర, దక్షిణ, పశ్చిమ దిశలలో అంతరాలయాలతో మూడు గర్భాలయాలు కూడా ఉంటాయి. ఆలయ కుడ్యాలపై కనిపించే వివిధ గూళ్లలో విష్ణుమూర్తి, లక్ష్మి, గణేశుడు, మహిషాసురమర్దిని విగ్రహాలు దర్శనమిస్తాయి. జంతువుల ఆకారాలు, పుష్పాలంకరణతో కూడిన ఎత్తయిన వేదికపై ఈ ఆలయం నిర్మితమైంది.

# పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలి

**- ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలి**
**పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా,**
**- మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క**












**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్)**

పాఠశాల స్థాయి నుంచే విద్యార్థినులు సాంకేతిక పరిజ్ఞానం పెంపొందించుకోవాలని, ఉన్నత లక్ష్యాలతో చదివి ఉత్తమ ఫలితాలు సాధించాలని పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ నీటిసరఫరా, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క అన్నారు.బుధవారం మంగపేట మండల కేంద్రంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో బాలవికాస స్వచ్ఛంద సంస్థ సహకారంతో ఏర్పాటు చేసిన 14 ల్యాప్‌టాప్‌లతో కూడిన కంప్యూటర్ ప్రయోగశాలను మంత్రి అనసూయ సీతక్క ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ విద్యార్థినులు చదువుతోపాటు సాంకేతిక పరిజ్ఞానంపై పట్టు సాధించాలని సూచించారు. ఉన్నత చదువులకు వెళ్లినప్పుడు కంప్యూటర్లు, ఇతర సాంకేతిక పరికరాలను వినియోగించడంలో ఇబ్బందులు ఎదురుకాకుండా ఇప్పటి నుంచే వాటి వినియోగంపై అవగాహన పెంచుకోవాలన్నారు. విద్యార్థినులు కంప్యూటర్ విద్యను అభ్యసించేందుకు 14 ల్యాప్‌టాప్‌లను అందుబాటులోకి తీసుకువచ్చామని, ఈ అవకాశాన్ని ప్రతి విద్యార్థిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయాల్లో చదివిన విద్యార్థినులు రాష్ట్రస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కన్నాయిగూడెం కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో పదో తరగతి వరకు చదివి, అనంతరం జవహర్‌నగర్‌లో ఇంటర్ విద్యను అభ్యసించిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించిందని గుర్తుచేశారు. ఆమెను స్ఫూర్తిగా తీసుకొని విద్యా సంవత్సరం ప్రారంభం నుంచే పట్టుదలతో చదవాలని, పదో తరగతి, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరాల పరీక్షల్లో అత్యుత్తమ మార్కులు సాధించాలని సూచించారు. తల్లిదండ్రులకు, విద్యాలయానికి మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు.విద్యాలయంలో భోజన నాణ్యత, మరుగుదొడ్ల నిర్వహణ, నీటి సరఫరా, ఇతర సౌకర్యాల గురించి మంత్రి విద్యార్థినులను నేరుగా అడిగి తెలుసుకున్నారు. ఏవైనా ఇబ్బందులు ఉంటే సంకోచించకుండా తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు.విద్యార్థినులు తమ భద్రత పట్ల అప్రమత్తంగా ఉండాలని, పగలు లేదా రాత్రి వేళల్లో ఉపాధ్యాయులకు తెలియజేయకుండా ఒంటరిగా బయటకు వెళ్లవద్దని సూచించారు.చదువుతోపాటు శారీరక ఆరోగ్యంపై కూడా శ్రద్ధ వహించాలని తెలిపారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకునే అలవాటును పెంపొందించుకోవాలని సూచించారు. సమష్టిగా శ్రమదాన కార్యక్రమాల్లో పాల్గొని విద్యాలయ ప్రాంగణాన్ని శుభ్రంగా ఉంచుకోవాలన్నారు. అందుబాటులో ఉన్న స్థలంలో కూరగాయల పెంపకంపై అవగాహన పెంచుకోవడంతోపాటు జామ, మామిడి వంటి పండ్ల మొక్కలను నాటి సంరక్షించాలని సూచించారు. భవిష్యత్తులో తాము చదివిన విద్యాలయానికి తిరిగి వచ్చినప్పుడు, తాము నాటిన మొక్కలు వృక్షాలుగా ఎదగడం చూసి ఆనందించేలా వాటిని సంరక్షించాలన్నారు. విద్యార్థినులందరూ బాగా చదివి ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షిస్తూ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాశాఖ అధికారి సిద్ధార్థ రెడ్డి, జీసీడీఓ బుర్ర రజిత, మండల విద్యాశాఖ అధికారి మేనక, పాఠశాల ప్రత్యేక అధికారి భాగ్యలక్ష్మి, ఉల్లాస్ సమన్వయకర్త కృష్ణ బాబు, పాఠశాల ఉపాధ్యాయ బృందం, స్థానిక ప్రజాప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# జనం కోసం జననాయకుడు కాకులమర్రి లక్ష్మణ్ బాబు

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02)పీపుల్స్ న్యూస్)**



ములుగు గడ్డపైబిఆర్ఎస్ పార్టీ జెండా ఎగరవేయ టమే లక్ష్యంగా ముందుకు సాగుతున్న కాకుల మర్రి లక్ష్మణ్ బాబు బిఆర్ఎస్ పార్టీ నాయకులను కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటూ నేనున్నానని ధైర్యాన్ని కల్పిస్తూ ముందుకు సాగే మహా నాయకుడే కాకులమర్రి లక్ష్మణ్ బాబు

# పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

**ములుగు జిల్లా ప్రతినిధి, సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్):**



ములుగు జిల్లా పాలంపేటలో ఓ యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. పాలంపేటకు చెందిన పిట్టల సాగర్ (24) గత కొన్ని రోజులుగా తల్లిదండ్రులు మృతి చెందడంతో ఆస్తిపాస్తులు, ఇల్లు లేకపోవడం, భవిష్యత్తు, వివాహం తదితర విషయాలపై ఆందోళన చెందుతూ బాధపడుతున్నాడు. ఈ క్రమంలో సెప్టెంబర్ 1న మధ్యాహ్నం సుమారు ఒంటి గంట సమయంలో తన అన్న రత్నాకర్‌కు ఫోన్ చేసి మాట్లాడి ఫోన్ కట్ చేశాడు. కొద్దిసేపటి తర్వాత షేరు మహేష్ రత్నాకర్‌కు ఫోన్ చేసి, ఎల్లమ్మతల్లి ఆలయం సమీపంలోని కాలవ వద్ద సాగర్ అపస్మారక స్థితిలో పడి ఉన్నాడని సమాచారం ఇచ్చాడు.

దీంతో రత్నాకర్‌తో పాటు గోపి, సాంబయ్య, నానమ్మ అయి లక్ష్మి తదితరులు అక్కడికి వెళ్లి చూడగా సాగర్ స్పృహలో లేకపోవడంతో పాటు నోటివెంట నురగ వస్తున్నట్లు గుర్తించారు. అతని పక్కన తంసప్ బాటిల్, పురుగుల మందు ప్యాకెట్ ఉన్నట్లు తెలిపారు. వెంటనే ఆటోలో ములుగు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స అందించారు. అనంతరం మెరుగైన వైద్యం కోసం వరంగల్‌లోని ఎంజీఎం ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, సెప్టెంబర్ 2న తెల్లవారుజామున సుమారు 4 గంటల సమయంలో సాగర్ మృతి చెందాడు. మృతుడి సోదరుడు పిట్టల రత్నాకర్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

# వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా వైఎస్ జగన్‌ను కలిసిన బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత సతీష్



దివంగత ముఖ్యమంత్రి, మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి వర్ధంతిని పురస్కరించుకుని పులివెందులలోని క్యాంపు కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వైఎస్ జగన్మోహన్ రెడ్డిని బీఆర్ఎస్ నాయకురాలు ఎడ్ల కవిత సతీష్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైఎస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి నివాళులు అర్పించి, ఆయన ప్రజాసేవను, పేదలు మరియు సామాన్య ప్రజల సంక్షేమం కోసం చేపట్టిన పలు కార్యక్రమాలను స్మరించుకున్నారు. అనంతరం వైఎస్ జగన్మోహన్ రెడ్డితో ఎడ్ల కవిత సతీష్ కొద్దిసేపు ఆత్మీయంగా మాట్లాడారు. వైఎస్సార్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో అమలు చేసిన సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని ఈ సందర్భంగా ఆమె పేర్కొన్నట్లు తెలిపారు. ముఖ్యంగా రైతులు, పేదలు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్సార్ అందించిన ప్రాధాన్యతను ఆమె గుర్తు చేసుకున్నారు. వైఎస్ రాజశేఖరరెడ్డి ఆశయాలు, ప్రజా సంక్షేమ దృక్పథం నేటికీ ప్రజలకు స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నాయని ఎడ్ల కవిత సతీష్ అన్నారు. ప్రజల సంక్షేమమే ప్రధాన లక్ష్యంగా పనిచేసిన మహానేతగా వైఎస్సార్‌కు ప్రజల హృదయాల్లో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్మోహన్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకోవడం సంతోషంగా ఉందని ఎడ్ల కవిత సతీష్ తెలిపారు. ఈ ఆత్మీయ భేటీలో పలు సామాజిక, రాజకీయ అంశాలపై కూడా చర్చ జరిగినట్లు సమాచారం. వైఎస్సార్ వర్ధంతి సందర్భంగా పులివెందులలో ఆయన కుటుంబ సభ్యులు, అభిమానులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో హాజరై మహానేతకు ఘనంగా నివాళులు అర్పించారు

# వైఎస్ఆర్ సేవలు చిరస్మరణీయం

## - జవహర్‌నగర్‌లో ఘనంగా 17వ వర్ధంతి కార్యక్రమం

**మేడ్చల్--మల్కాజిగిరి : సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**



దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖరరెడ్డి 17వ వర్ధంతి కార్యక్రమాన్ని మేడ్చల్--మల్కాజిగిరి జిల్లా జవహర్‌నగర్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి డీసీసీ అధ్యక్షుడు తోటకూర జంగయ్య యాదవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్‌మెంట్ వైస్ చైర్మన్ డాక్టర్ గడ్డం శ్రీనివాస్ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. వైఎస్ఆర్ ముఖ్యమంత్రిగా పనిచేసిన కాలంలో చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి పనులు ప్రజల జీవితాల్లో చెరగని ముద్ర వేశాయని గుర్తుచేశారు. ముఖ్యంగా పేదలు, రైతులు, బలహీన వర్గాల సంక్షేమానికి ఆయన అందించిన సేవలను కొనియాడారు. వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు నేటికీ ప్రజల మనసుల్లో నిలిచిపోయాయని పేర్కొన్నారు. ఆయన ఆశయాలను ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని డాక్టర్ వైఎస్ఆర్‌కు ఘన నివాళులర్పించారు.

# గోవిందరావుపేటలో కాంగ్రెస్ శంఖారావం

### వెయ్యి రోజుల ప్రజాపాలనలో సంక్షేమం అభివృద్ధికి కొత్త దిశ








**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)**

మహిళలకు ఉచిత బస్సు నుంచి రైతులకు రుణమాఫీ వరకు.. ప్రతి వర్గానికీ అండగా ప్రజా ప్రభుత్వం..

విమర్శలకు కుంగేది లేదు.. పొగడ్తలకు పొంగేది లేదు: మంత్రి సీతక్క ములుగు జిల్లా అభివృద్ధే ధ్యేయం.. ప్రజల కోసం నిరంతరం పనిచేస్తా: పైడాకుల అశోక్.గోవిందరావుపేట: గోవిందరావుపేట మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పాలడుగు వెంకటకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహించిన మండల స్థాయి విస్తృత సమావేశం కాంగ్రెస్ శ్రేణుల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. తెలంగాణ రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, మహిళా--శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ ముఖ్య అతిథులుగా పాల్గొని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారుఈ సందర్భంగా గోవిందరావుపేట మండల అభివృద్ధి, కాంగ్రెస్ ప్రభుత్వం వెయ్యి రోజుల ప్రజాపాలన, అమలు చేస్తున్న





సంక్షేమ పథకాలు, రైతులు--మహిళలు--విద్యార్థులు--యువతకు అందుతున్న ప్రయోజనాలు, ములుగు జిల్లా భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలు, పార్టీ గ్రామ కమిటీల బలోపేతం వంటి అనేక అంశాలపై విస్తృతంగా చర్చించారు.వెయ్యి రోజుల ప్రజాపాలన.. ప్రజల జీవితాల్లో మార్పే లక్ష్యం కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుంచి ప్రజల సమస్యలను తెలుసుకుంటూ.. ప్రజల అవసరాలకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటూ.. సంక్షేమం, అభివృద్ధిని సమాంతరంగా ముందుకు తీసుకెళ్తున్న ప్రజా ప్రభుత్వంగా నిలిచిందని సమావేశంలో నాయకులు పేర్కొన్నారు. వెయ్యి రోజుల ప్రజాపాలనలో ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గ్రామానికి, ప్రతి కుటుంబానికి వివరించాల్సిన బాధ్యత కాంగ్రెస్ కార్యకర్తలపై ఉందన్నారు. సన్న బియ్యంతో పేదల ఆహార భద్రతకు భరోసా.పేద కుటుంబాలకు నాణ్యమైన ఆహారం అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పంపిణీ చేపట్టడం ద్వారా ప్రభుత్వం ఆహార భద్రతకు ప్రాధాన్యత ఇచ్చిందని నాయకులు తెలిపారు. రేషన్ ద్వారా పేదలకు అందుతున్న బియ్యం నాణ్యతను మెరుగుపరచడం ప్రజా ప్రభుత్వ నిబద్ధతకు నిదర్శనమన్నారు.నూతన రేషన్ కార్డులు.. అర్హుల కుటుంబాలకు ప్రభుత్వ భరోసా..ఏళ్లుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు అందించే ప్రక్రియను ప్రభుత్వం చేపట్టిందని తెలిపారు. రేషన్ కార్డు ద్వారా పేదలకు ఆహార భద్రతతో పాటు అనేక ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత లభిస్తుందని పేర్కొన్నారు.చేయూత పెన్షన్లు.. బలహీన వర్గాలకు ఆర్థిక అండ..వృద్ధులు, వితంతువులు, దివ్యాంగులు తదితర అర్హులైన లబ్ధిదారులకు చేయూత పెన్షన్ల ద్వారా ప్రభుత్వం ఆర్థిక భరోసా కల్పిస్తోందని నాయకులు వివరించారు. జీవిత చరమాంకంలో ఉన్న వృద్ధులు, అండ కోల్పోయిన కుటుంబాలు ప్రభుత్వంపై నమ్మకంతో జీవించేలా చేయడం ప్రజాపాలనలో భాగమన్నారు.మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం.. ఆర్థిక స్వాతంత్ర్యానికి అడుగు..మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం ద్వారా రాష్ట్ర ప్రభుత్వం మహిళలకు ఆర్థికంగా, సామాజికంగా మరింత స్వేచ్ఛ కల్పించిందని నాయకులు తెలిపారు. ఉద్యోగం, విద్య, వైద్యం, వ్యాపారం, స్వయం ఉపాధి తదితర అవసరాల కోసం మహిళలు సులభంగా ప్రయాణించే అవకాశం ఏర్పడిందన్నారు.మహిళా సంఘాలకు జీరో పర్సెంట్ వడ్డీ.. స్వయం సమృద్ధి వైపు మహిళలు..మహిళా సంఘాలను ఆర్థికంగా బలోపేతం చేసేందుకు ప్రభుత్వం వడ్డీలేని రుణాలు అందిస్తూ మహిళా సాధికారతకు పెద్దపీట వేస్తోందని తెలిపారు.మహిళలు ఇతరులపై ఆధారపడకుండా స్వయం కుటుంబ ఆర్థిక పరిస్థితిని మెరుగుపరుచుకునేలా ప్రభుత్వం చేయూతనిస్తోందన్నారు.రైతు భరోసా.. రైతు సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ విధానంరైతాంగాన్ని ఆదుకోవడంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని నాయకులు పేర్కొన్నారు. పంట రుణమాఫీ, రైతు భరోసా, సాగునీటి వసతుల అభివృద్ధి వంటి చర్యల ద్వారా రైతుకు అండగా నిలుస్తున్నామని తెలిపారు.రైతు బాగుంటేనే గ్రామీణ ఆర్థిక వ్యవస్థ బాగుంటుందని, అందుకే రైతు సంక్షేమాన్ని ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ముందువరుసలో ఉంచామని అన్నారు.గోవిందరావుపేట రైతులకు సాగునీటి భరోసా..గోవిందరావుపేట మండల రైతులకు సాగునీటి సమస్య శాశ్వతంగా పరిష్కరించేందుకు కృషి చేస్తానని మంత్రి సీతక్క స్పష్టం చేశారు.లక్నవరం జలాశయంలోకి అవసరమైన నీటిని విడుదల చేయడంతో పాటు, గోదావరి జలాలను లక్నవరం జలాశయంలోకి తీసుకువచ్చే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. పంటల సాగుకు అవసరమైన నీరు అందుబాటులో ఉండేలా చేసి, గోవిందరావుపేట మండలాన్ని కరువు రహిత మండలంగా తీర్చిదిద్దడమే తన లక్ష్యమని సీతక్క పేర్కొన్నారు.

గోవిందరావుపేటలో అభివృద్ధి పనులకు పెద్దపీట

మండలంలోని గ్రామాల్లో ఇప్పటికే చేపట్టిన సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఆలయాల అభివృద్ధి, కమ్యూనిటీ హాళ్లు, రహదారులు, ఇతర మౌలిక వసతుల పనులను సమావేశంలో ప్రస్తావించారు. ప్రజలకు తాగునీరు, రహదారులు, డ్రైనేజీలు, కమ్యూనిటీ అవసరాలు వంటి మౌలిక వసతులు అందుబాటులో ఉండేలా గ్రామాల వారీగా అభివృద్ధి కార్యక్రమాలను కొనసాగిస్తామని నాయకులు తెలిపారు.ములుగు జిల్లా అభివృద్ధికి భారీ ప్రణాళికములుగు జిల్లాను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లేందుకు ప్రభుత్వం చేపడుతున్న కీలక కార్యక్రమాలను మంత్రి సీతక్క వివరించారు.ములుగు జిల్లా కేంద్రంలో నూతన బస్టాండ్, ఏటూరునాగారం డిపో, నూతన కలెక్టర్ కార్యాలయం, మెడికల్ కాలేజీ, రోడ్ల అభివృద్ధి, వంతెనల నిర్మాణం, పైలాన్ స్థూపం వంటి కీలక ప్రాజెక్టులు జిల్లాకు భవిష్యత్‌లో ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు.ములుగు జిల్లాకు మెరుగైన రవాణా, వైద్యం, పరిపాలనా సౌకర్యాలు, విద్యా అవకాశాలు కల్పించడమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందన్నారు. విద్యార్థులు--యువత భవిష్యత్తుకు భరోసా..విద్యార్థుల విద్యాభివృద్ధి, యువతకు ఉపాధి అవకాశాల కల్పనపై ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని నాయకులు తెలిపారు. యువతలో నిరాశ తొలగించి, చదువు--ఉద్యోగం--ఉపాధి అనే మూడు అంశాలపై ప్రభుత్వం దృష్టి సారిస్తోందన్నారు.ఉద్యోగ నోటిఫికేషన్లతో యువతకు కొత్త ఆశలు..ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేసేందుకు వివిధ దశల్లో ఉద్యోగ నోటిఫికేషన్లు, నియామక ప్రక్రియలు చేపట్టడం ద్వారా నిరుద్యోగ యువతకుఅవకాశాలు కల్పిస్తున్నామని నాయకులు పేర్కొన్నారు.యువత తమ లక్ష్యాలను సాధించేందుకు సిద్ధంగా ఉండాలని, ప్రభుత్వ ఉద్యోగాలతో పాటు స్వయం ఉపాధి అవకాశాలను కూడా వినియోగించుకోవాలని సూచించారు. బీఆర్ఎస్ విమర్శలకు సీతక్క ధీటైన సమాధానం..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు అందిస్తున్న సంక్షేమం, అభివృద్ధిని చూసి బీఆర్ఎస్ నాయకులు ఓర్వలేక ప్రతిరోజూ ఏదో ఒక అంశంపై విమర్శలు చేస్తున్నారని మంత్రి సీతక్క అన్నారు."వాళ్లు చేసే విమర్శలన్నీ మాకు అభినందనలే. విమర్శలకు కుంగేది లేదు.. పొగడ్తలకు పొంగేది లేదు. ప్రజల కోసం పనిచేస్తున్నప్పుడు ఎవరు ఏమన్నా పట్టించుకోను. నా లక్ష్యం ఒక్కటే.. ములుగు జిల్లా అభివృద్ధి. ప్రజల అవసరాలను తీర్చేందుకు నిరంతరం పనిచేస్తూనే ఉంటాను" అని సీతక్క స్పష్టం చేశారు.ప్రజలు ఇచ్చిన బాధ్యతను రాజకీయ విమర్శలకు సమాధానం చెప్పడంలో కాకుండా

ఉపాధి, చిన్న వ్యాపారాలు, జీవనోపాధి కార్యక్రమాలు చేపట్టి

అభివృద్ధి పనులతో, సంక్షేమ కార్యక్రమాలతో, ప్రజలకు అందుబాటులో ఉండే పాలనతో నిరూపిస్తామని ఆమె పేర్కొన్నారు.ములుగు జిల్లా అభివృద్ధే నా ధ్యేయం': పైడాకుల అశోక్ములుగు జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పైడాకుల అశోక్ మాట్లాడుతూ.. మంత్రి సీతక్క నాయకత్వంలో ములుగు జిల్లాలో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత ముందుకు తీసుకెళ్లేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కృషి చేస్తాయని తెలిపారు.విమర్శలు చేసే వారు ఎన్ని విమర్శలు చేసినా ప్రజల కోసం మా ప్రయాణం ఆగదు. విమర్శలకు కుంగేది లేదు.. పొగడ్తలకు పొంగేది లేదు. ములుగు జిల్లా అభివృద్ధి కోసం నిరంతరం పాటుపడుతాను. ప్రజల సమస్యలను పరిష్కరించడం, ప్రభుత్వ పథకాలను అర్హులకు అందించడం, కాంగ్రెస్ పార్టీని గ్రామస్థాయిలో బలోపేతం చేయడం నా బాధ్యతగా భావిస్తున్నాను అని అశోక్ అన్నారు.వైఎస్సార్ సేవలకు ఘన నివాళిదివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి మంత్రి సీతక్క, జిల్లా అధ్యక్షులు అశోక్, మండల నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల కోసం వైఎస్సార్ చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలను నాయకులు స్మరించుకున్నారు. ప్రజల సంక్షేమాన్ని రాజకీయాలకు అతీతంగా ముందుకు తీసుకెళ్లిన ఆయన సేవలు చిరస్మరణీయమన్నారు.గ్రామ కాంగ్రెస్ కమిటీల కు నూతన సారథులుసమావేశంలో మండలంలోని వివిధ గ్రామాలకు నూతన కాంగ్రెస్ గ్రామ కమిటీ అధ్యక్షులను ప్రకటించారు. నూతనంగా నియమితులైన అధ్యక్షుల పేర్లను ప్రకటించి, వారికి పార్టీ కండువాలు కప్పి బాధ్యతలు అప్పగించారు.గ్రామస్థాయిలో పార్టీని మరింత బలోపేతం చేయాలని, ప్రతి ఇంటికీ కాంగ్రెస్ ప్రభుత్వ సంక్షేమ పథకాలను తీసుకెళ్లాలని, ప్రజల సమస్యలను పార్టీ దృష్టికి తీసుకువచ్చి పరిష్కారం కోసం కృషి చేయాలని నాయకులు సూచించారు. ప్రజలతో మమేకమై.. అభివృద్ధి బాటలో కాంగ్రెస్.గోవిందరావుపేట మండల స్థాయి విస్తృత సమావేశం కేవలం పార్టీ సమావేశంగా కాకుండా వెయ్యి రోజుల ప్రజాపాలనలో జరిగిన అభివృద్ధి--సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరించే వేదికగా, భవిష్యత్ కార్యాచరణకు దిశా నిర్దేశం చేసే సమావేశంగా సాగింది.రైతుకు సాగునీరు.. మహిళకు ఆర్థిక స్వావలంబన.. పేదలకు ఆహార భద్రత.. వృద్ధులకు పెన్షన్.. విద్యార్థులకు విద్య.. యువతకు ఉద్యోగ అవకాశాలు.. గ్రామాలకు మౌలిక వసతులు.. ములుగు జిల్లాకు భారీ అభివృద్ధి ప్రాజెక్టులు ఇవే ప్రజాపాలనలో కాంగ్రెస్ ప్రభుత్వ ప్రాధాన్యతలని నాయకులు స్పష్టం చేశారు.ప్రజలే బలం.. అభివృద్ధే లక్ష్యం.. సంక్షేమమే ధ్యేయం.. ములుగు జిల్లా ప్రగతే అంతిమ లక్ష్యం అనే నినాదంతో సమావేశం ఉత్సాహభరితంగా ముగిసింది. ఈ కార్యక్రమంలో ములుగు గ్రంథాలయ సంస్థ చైర్మన్ బానోత్ రవిచందర్, స్టేట్ డైరెక్టర్ బైరెడ్డి భగవాన్ రెడ్డి, కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు గొల్లపల్లి రాజేందర్ గౌడ్, కార్మిక శాఖ జిల్లా అధ్యక్షులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు మద్దాలి నాగమణి, జిల్లా యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఎండి.ఇస్సార్ ఖాన్, జిల్లా ఎన్ ఎస్ యూ ఐ అధ్యక్షులు మామిడిశెట్టి కోటి, నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు మారం సుమన్ రెడ్డి, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ రసపుత్ సీతారామ్ నాయక్, సహకార సంఘ అధ్యక్షులు పన్నాల ఎల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి జెట్టి సోమయ్య, జిల్లా కార్యనిర్వహణ కార్యదర్శి తేళ్ల హరిప్రసాద్, చాపల ఉమాదేవి, సూదిరెడ్డి జనార్ధన్ రెడ్డి, జంపాల చంద్రశేఖర్, చింత క్రాంతి, బైరి అభిలాష్, చొప్పదండి వసంత, భూక్యా రాజుతో పాటుగా నూతన గ్రామ కమిటి అధ్యక్షులు, మహిళలు, యువజన నాయకులు, ప్రజా ప్రతినిధులు, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

హైదరాబాద్ పీపుల్స్ న్యూస్ దినపత్రిక
గురువారం, సెప్టెంబర్ 03, 2026



# ములుగు గడ్డపై గుబాలించిన గులాబీ జెండా

● కాంగ్రెస్ వైఫల్యాల పై మొదలైన నిరసనలు

**420 ఫీట్ల ఫ్లెక్సీ తో ములుగు లో భారీ ర్యాలీపాల్గొన్న జిల్లా అధ్యక్షుడు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, నియోజకవర్గ ఇన్చార్జ్ నాగజ్యోతి**























తెలంగాణ ఉద్యమానికి పురుడుపోసిన గడ్డపై బుధవారం గులాబీ జెండా గుబాలించింది. ఇచ్చిన హామీలను తుంగలో తొక్కి తెలంగాణ ప్రజలపై సవతి తల్లి ప్రేమను కనబరుస్తున్న కాంగ్రెస్ వైఫల్యాలను ఎండగడుతూ బిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆదేశానుసారం ములుగు జిల్లా కేంద్రంలో 420 ఫీట్ల తో కాంగ్రెస్ పార్టీ హామీలు గుర్తు చేసే విధంగా ఫ్లెక్సీ ఏర్పాటు చేసి భారీ ర్యాలీ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి బి ఆర్ ఎస్ ములుగు అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మీనరసింహారావు, ములుగు నియోజకవర్గ ఇన్చార్జ్ బడే నాగజ్యోతిలు హాజరయ్యారు. ములుగు శివారులోని డిఎల్ఆర్ ఫంక్షన్ హాల్ నుంచి మొదలైన ర్యాలీ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి వరకు కొనసాగింది. ఈ సందర్భంగా ములుగు జిల్లా కేంద్రంలోని ప్రధాన చౌరస్తాలో కాసేపు చేపట్టిన నిరసన కార్యక్రమంలో వారు మాట్లాడారు.అడవి బిడ్డల ఆత్మగౌరవానికి ప్రతీక అయిన ఈ గడ్డపై నిన్నటి వరకు ప్రశాంతంగా ఉన్న గులాబీ జెండా ఈ రోజు తిరగబడిందని అన్నారు.ఇది కేవలం ఒక పార్టీ జెండా తిరుగుబాటు కాదని,మోసపోయిన తెలంగాణ ప్రజల తిరుగుబాటని పేర్కొన్నారు. ములుగు కేంద్రంలో జరిగిన ఈ భారీ ర్యాలీ కాంగ్రెస్ ప్రభుత్వానికి చెంపపెట్టు లాంటిదని అన్నారు. “100 రోజుల్లో చేస్తామని చెప్పి,1000 రోజులైనా కాంగ్రెస్ ప్రభుత్వం ఒక్క హామీని నిలబెట్టుకోలేదని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడానికి మందు ఇచ్చిన ఆరు గ్యారెంటీలు, అనేక ఉప హామీలు నేడు కాగి తాలకే పరిమితమయ్యాయని వారు ఎద్దేవా చేశారు. మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు నెలకు రూ.2500 అన్నారు. ఏ మహిళకు అందుతోందో చెప్పాలని అన్నారు.తులం బంగారం, స్కూటీ హామీలు ఏమయ్యాయని వారు ప్రశ్నించారు.రైతు భరోసా రైతుబంధు స్థానంలో రైతు భరోసా పేరుతో రూ.15,000 ఇస్తామన్నారని,కానీ వానాకాలం, యాసంగి సీజన్లు గడిచిపోతున్నా రైతు ఖాతాలో పడేది శూన్యమన్నారు.కౌలు రైతులకు భరోసా ఎక్కడ ఉందని అన్నారు.యువతకు 2 లక్షల ఉద్యోగాలు అన్నారని,నేటికి నోటిఫికేషన్లు ఇవ్వలేదని అన్నారు.నిరుద్యోగ భృతి రూ.4000 ఏమైందని,పేపర్ లీకేజీలతో యువత జీవితాలతో కాంగ్రెస్ ప్రభుత్వం చెలగాటమా డుతున్నారు.పాలన చేతకాక కేసీఆర్ పై నిందలు వేసే కాంగ్రెస్ ది దివాలాకోరు రాజకీయమని అన్నారు.మూడేళ్లకు చేరువవుతు న్న కాంగ్రెస్ పాలనలో సొంతంగా చెప్పుకోవడానికి ఒక్క విజయం లేదని పేర్కొన్నారు.ప్రతి వైఫల్యాన్ని కప్పిపుచ్చు కోవడానికి ఒకే ఒక్క ఆయుధం కేసీఆర్ గారిపై నిందలు వేయవటమేనని ఆరోపిం చారు.కాళేశ్వరం కూలిందని, అప్పులు పెరిగాయని, ఉద్యోగాలు ఇవ్వలేదని అంటూ తెలంగాణను 10 ఏళ్లు అభివృద్ధి పథంలో నడిపిన నాయకుడిపై బురద జల్లడమే పనిగా పెట్టుకున్నారని అన్నారు.ప్రజలు అమాయకులు కారని, కాళేశ్వరం లో భాగమైన సమ్మక్క బ్యారేజ్ వల్లే ములుగు లాంటి ఏజెన్సీ ప్రాంతాల్లో కూడా చెరువులు నిండాయని అన్నారు.మిషన్ భగీరథ వల్ల ప్రతి గిరిజన గూడెంలో నల్లా వచ్చిందని తెలిపారు.రైతుబంధు వల్ల రైతు ఆత్మగౌరవంగా బతికాడని, అభివృద్ధిని చూసిన కళ్ళు అబద్ధాలను నమ్మవని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా నిద్రమత్తులో ఉందని , ఈ తిరుగు బాటు ములుగుకే పరిమితం కాదని అన్నారు. తెలంగాణలోని ప్రతి గడ్డపై, ప్రతి గ్రామంలో ఇదే గులాబీ తిరుగుబాటు తప్పదని తెలిపారు.హామీలతో గెలిచి, మోసంతో పాలించాలని చూస్తే ప్రజలు క్షమించరని హెచ్చరించారు. ములుగు గడ్డపై ఎగిసిన ఈ గులాబీ జెండా, తెలంగాణ ఆత్మగౌరవ పునరుద్ధరణకు నాంది అని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఇప్పటికైనా మేల్కొని ఇచ్చిన హామీలను నెరవేర్చాలని,లేదంటే ప్రజా తిరుగుబాటు తప్పదని అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో పాటు మండల స్థాయి నాయకులు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరోగ్య సమస్యలతో మనస్తాపం.. యువకుడి ఆత్మహత్య

**సురారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఘటన.. కేసు నమోదు చేసి దర్యాప్తు**

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)



సురారం పోలీస్ స్టేషన్ పరిధిలో ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడిన ఘటన కలకలం రేపింది. పోలీసుల వివరాల ప్రకారం.. ఒడిశాలోని గంజాం జిల్లాకు చెందిన కానా సబత్ (24) సురారం భగత్‌సింగ్ నగర్‌లో నివాసం ఉంటూ రాపిడో, జొమాటో డెలివరీ డ్రైవర్‌గా పనిచేస్తున్నాడు. ఈరోజు ఉదయం అతని సోదరుడు సబత్ చిన్మయ (22) ఉద్యోగానికి వెళ్లి తిరిగి గదికి వచ్చిన సమయంలో కానా సబత్ నైలాన్ తాడుతో ఉరివేసుకున్న స్థితిలో కనిపించాడు. దీంతో వెంటనే కుటుంబ సభ్యులకు సమాచారం అందించడంతో పాటు పోలీసులకు ఫిర్యాదు చేశారు.కాగా, కానా సబత్ కొంతకాలంగా ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు పోలీసులకు తెలిపారు. ఈ కారణంగానే మనస్తాపానికి గురై ఆత్మహత్యకు పాల్పడి ఉండవచ్చని పోలీసులు ప్రాథమికంగా భావిస్తున్నారు.సోదరుడు ఇచ్చిన లిఖితపూర్వక ఫిర్యాదు ఆధారంగా సురారం పోలీసులు దీచీూా సెక్షన్ 194 కింద కేసు నమోదు చేశారు. మృతదేహాన్ని వైద్యపరీక్షల నిమిత్తం తరలించి, ఘటనకు దారితీసిన పరిస్థితులపై పోలీసులు దర్యాప్తు చేపట్టారు. పూర్తి వివరాలు దర్యాప్తు అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

# మాదాపూర్‌లో విద్యుత్ షాక్‌తో గుర్తు తెలియని వ్యక్తి మృతి

**- మృతుడి ఆచూకీ కోసం పోలీసుల విజ్ఞప్తి**







సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2

(పీపుల్స్ న్యూస్) మాదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో విద్యుత్ షాక్‌కు గురై గుర్తు తెలియని వ్యక్తి మృతి చెందిన ఘటన చోటుచేసుకుంది. పోలీసుల వివరాల ప్రకారం.. సిద్ధిక్‌నగర్ రోడ్ నంబర్–10లోని ప్రభుత్వ పార్క్ వెనుక ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ వద్ద బుధవారం మధ్యాహ్నం సుమారు 2 గంటల సమయంలో ఓ వ్యక్తి విద్యుత్ షాక్‌కు గురై మృతి చెందాడు.మృతుడి వయసు సుమారు 25 నుంచి 30 సంవత్సరాల మధ్య ఉంటుందని పోలీసులు తెలిపారు. మృతుడు బ్రౌన్ రంగు షర్ట్, గ్రీన్ రంగు జీన్స్ ప్యాంట్ ధరించి ఉన్నట్లు వెల్లడించారు.మృతుడిని ఎవరైనా గుర్తించినట్లయితే వెంటనే మాదాపూర్ పోలీస్ స్టేషన్‌కు సమాచారం అందించాలని పోలీసులు కోరారు. సమాచారం అందించేందుకు మాదాపూర్ ఎస్‌హెచ్‌ఓ: 8712663109 నంబర్‌ను సంప్రదించాలని సూచించారు. ఘటనపై పోలీసులు దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ఫతేనగర్ డివిజన్ లో వైఎస్ఆర్ 17వ వర్ధంతి వేడుకలు

**-- ప్రజా సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన మహానేత వైఎస్ఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు**

**-- డీసీసీ కార్యదర్శి వినయ్ ముదిరాజ్**

బాలానగర్ సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్)

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత మహానేత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతిని పురస్కరించుకుని ఫతేనగర్ ఫ్లైఓవర్ సమీపంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళుల కార్యక్రమాన్ని నిర్వహించారు. స్థానిక కాంగ్రెస్ పార్టీ డీసీసీ కార్యదర్శి వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొని వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా టీపీసీసీ ప్రోటోకాల్ సమన్వయ కమిటీ కార్యదర్శి సూరజ్ తీవరి హాజరయ్యారు. ఈ సందర్భంగా నాయకులు వైఎస్ఆర్ చేసిన ప్రజాసేవలను, సంక్షేమ కార్యక్రమాలను స్మరించుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పేదలు, రైతులు, మహిళలు, విద్యార్థులు, బలహీన వర్గాల సంక్షేమానికి వైఎస్ఆర్ ప్రభుత్వం అనేక సంక్షేమ పథకాలను అమలు చేసిందని గుర్తుచేశారు. ప్రజల సమస్యలను ప్రత్యక్షంగా తెలుసుకుని, వారి



జీవితాల్లో మార్పు తీసుకురావాలనే లక్ష్యంతో పనిచేసిన మహానేతగా వైఎస్ఆర్ ప్రజల హృదయాల్లో చెరగని ముద్ర వేసుకున్నారని అన్నారు. వైఎస్ఆర్ ఆశయాలు, ప్రజా సంక్షేమ స్ఫూర్తిని కొనసాగిం చడమే ఆయనకు అందించే నిజమైన నివాళి అని నాయకులు పేర్కొన్నారు. భారీగా పాల్గొన్న కాంగ్రెస్ శ్రేణులు పాల్గొనగా వినయ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన అనంతరం కార్యకర్తలకు, స్థానికులకు స్వీట్లు పంపిణీ చేశారు. కార్యక్రమంలో పార్టీ శ్రేణులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ అధ్యక్షుడు రమేష్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షుడు క్రాంతి ముదిరాజ్, వెల్డింగ్ నర్సింగ్, అరుణ్, కిట్టు, అహ్మద్, నవ్వేథ్ తదితర కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సోషల్ మీడియాలో ప్రజాప్రతినిధిపై అభ్యంతరకర వ్యాఖ్యలు

**పోలీస్ కానిస్టేబుల్‌పై సస్పెన్షన్ వేటు.. సైబరాబాద్ సీపీ డా. ఎం. రమేష్ కఠిన చర్యలు**

సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)

సోషల్ మీడియాలో ఓ ప్రజాప్రతినిధిని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన ఆర్మ్డ్ రిజర్వ్ పోలీస్ కానిస్టేబుల్‌పై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ కఠిన చర్యలు తీసుకున్నారు. 2018 బ్యాచ్‌కు చెందిన ఆర్మ్డ్ రిజర్వ్ కానిస్టేబుల్ కె. అనిల్‌ను సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు జారీ చేశారు.ప్రస్తుతం సైబరాబాద్ జూ= నుంచి ఆర్డర్ టు సర్వ్ భాగంగా హైదరాబాద్ జూ= హెడ్‌క్వార్టర్స్‌లో విధులు నిర్వహిస్తున్న కె. అనిల్ సోషల్ మీడియాలో ఓ ప్రజాప్రతినిధిని ఉద్దేశించి అభ్యంతరకర వ్యాఖ్యలు చేసిన విషయం పోలీసు ఉన్నతాధికారుల దృష్టికి వచ్చింది. ఈ వ్యవహారాన్ని తీవ్రంగా పరిగణించిన సీపీ నిబంధనల ప్రకారం చర్యలు చేపట్టారు.క్రమశిక్షణే కీలకంపోలీస్ శాఖలో విధులు నిర్వహించే ప్రతి ఉద్యోగి క్రమశిక్షణ, వృత్తిపరమైన ప్రవర్తన, గౌరవప్రదమైన వ్యవహారశైలిని తప్పనిసరిగా పాటించాలని సీపీ డా. ఎం. రమేష్ స్పష్టం చేశారు. సోషల్ మీడియా వినియోగంలోనూ పోలీసు సిబ్బంది బాధ్యతాయుతంగా, సంయమనంతో వ్యవహరించాలని సూచించారు.పోలీస్ శాఖ ప్రతిష్టకు భంగం కలిగించే విధంగా వ్యవహరించినందుకు కె. అనిల్‌పై నిబంధనల మేరకు సస్పెన్షన్ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు. పోలీసు సిబ్బంది విధి నిర్వహణతో పాటు వ్యక్తిగత సోషల్ మీడియా వినియోగంలోనూ శాఖకు తగిన ప్రవర్తనా ప్రమాణాలను పాటించాల్సిందేనని ఈ చర్య ద్వారా స్పష్టం చేశారు.

# మహబూబ్‌నగర్ జిల్లాలో పోలీసు యాక్ట్ అమలు.

**- ముందస్తు అనుమతి తప్పనిసరి - జిల్లా ఎస్పీ డి.జానకి**




**మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 3 :** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణ, ప్రజా ప్రశాంతతను దృష్టిలో ఉంచుకుని సెప్టెంబర్ 1 నుండి సెప్టెంబర్ 30 వరకు జిల్లా వ్యాప్తంగా పోలీస్ యాక్ట్ సెక్షన్--30 అమల్లో ఉంటుందని జిల్లా ఎస్పీ డి.జానకి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పలు కీలక హెచ్చరికలు చేశారు. సెక్షన్--30 అమల్లో ఉన్న కాలంలో సంబంధిత పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేకుండా ఎలాంటి ర్యాలీలు, ఊరేగింపులు, ధర్నాలు, నిరసన కార్యక్రమాలు, బహిరంగ సభలు, సమావేశాలు నిర్వహించరాదు. పెద్ద సంఖ్యలో ప్రజలు గుమిగూడే కార్యక్రమాలకు కూడా అనుమతి తప్పనిసరి. నిబంధనలను ఉల్లంఘించి శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటాం" అని ఎస్పీ స్పష్టం చేశారు. సామాజిక మాధ్యమాల వేదికగా తప్పుడు ప్రచారం, వదంతులు, మత విద్వేషాలు రెచ్చగొట్టే పోస్టులు, వీడియోలు, సందేశాలను ప్రచారం చేసినా లేదా ఫార్వర్డ్ చేసినా చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రజలందరూ చట్టాన్ని గౌరవిస్తూ పోలీసు శాఖకు సహకరించాలని, ఏదైనా కార్యక్రమం నిర్వహించాలనుకునే వారు ముందుగా పోలీసు అధికారుల అనుమతి పొందాలని జిల్లా ఎస్పీ కోరారు.

# ఫతేనగర్ డివిజన్ సమస్యలకు శాశ్వత పరిష్కారం చూపాలి

**-- ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి ప్రజా సమస్యలను తీసుకెళ్లిన బీజేపీ సీనియర్ నేత కాంచి మహేందర్**

**బాలానగర్ సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్)** మల్కాజ్‌గిరి పార్లమెంట్ సభ్యులు, బీజేపీ సీనియర్ నాయకులు ఈటల రాజేందర్ బుధవారం ఫతేనగర్‌లో పర్యటించారు. ఈ సందర్భంగా బీజేపీ సీనియర్ నాయకులు కంచి మహేందర్ ఫతేనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను ఎంపీ ఈటల రాజేందర్ దృష్టికి తీసుకెళ్లారు. ముఖ్యంగా ఫతేనగర్ వంతెన సమస్యను కాంచి మహేందర్ ఎంపీ ఈటల రాజేందర్‌తో పాటు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వడ్డేపల్లి రాజేశ్వర్ దృష్టికి తీసుకెళ్లారు. వంతెన సమస్య కారణంగా స్థానిక ప్రజలు, వాహనదారులు ఎదుర్కొంటున్న ఇబ్బంది లను వివరించారు. ప్రజల సమస్యలను సానుకూలంగా పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్ త్వరలోనే అవసరమైన చర్యలు చేపట్టి, భూమిపూజ నిర్వహించి వంతెన నిర్మాణ పనులను ప్రారంభించేలా కృషి చేస్తామని హామీ ఇచ్చారు.



**-- శ్మశానవాటిక సమస్యపైనా ఎంపీకి వినతి.....**

ఈ మేరకు పాత విమానాశ్రయం ప్రాంతంలోని శ్మశానవాటికను కాంచి మహేందర్‌తో కలిసి ఎంపీ ఈటల రాజేందర్ సందర్శించారు. గత ప్రభుత్వ హయాంలో ప్రారంభమైన అభివృద్ధి పనులు ఇప్పటికీ పూర్తికాకపోవడంతో స్థానిక ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులను కాంచి మహేందర్ ఎంపీ దృష్టికి తీసుకెళ్లారు. ప్రస్తుత ప్రభుత్వం కూడా ఈ సమస్య పరిష్కారంపై తగిన శ్రద్ధ చూపడం లేదని వివరించారు. ప్రజల ఇబ్బందులను పరిశీలించిన ఎంపీ ఈటల రాజేందర్ సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యలను త్వరితగతిన పరిష్క రించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా కాంచి మహేందర్ మాట్లాడుతూ, ఫతేనగర్ ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేందుకు బీజేపీ తరఫున నిరంతరం కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ సీనియర్ నాయకులు, ఫతేనగర్ డివిజన్ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు తదితరులు పాల్గొన్నారు

# తెలంగాణ రాజ్యాధికార పార్టీ మండల అధ్యక్షుడిగా.. రాములు



**జిల్లేడు చౌదరిగుడా, సెప్టెంబర్ 3** తీన్మార్ మల్లన్న నేతృత్వంలోని తెలంగాణ రాజ్యాధికార పార్టీ ద్వారానే బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి సాధ్యపడుతుందని, ఆ పార్టీ ద్వారానే వారికి రాజ్యాధి కారం లభిస్తుందని జిల్లేడు చౌదరిగుడా నూతన మండల అధ్యక్షుడు రాములు పేర్కొన్నారు. ?తెలంగాణ రాజ్యాధికార పార్టీ రంగారెడ్డి జిల్లా చౌదరిగుడా మండలం, వీరన్నపేట్ గ్రామానికి చెందిన రాములును ఆ పార్టీ జిల్లేడు చౌదరిగుడా మండల అధ్యక్షులుగా నియమించారు. ఈ మేరకు రాష్ట్ర అధ్యక్షులు తీన్మార్ మల్లన్న స్వయంగా రాములుకు నియామక పత్రాన్ని అందజేసి, శుభాకాంక్షలు తెలిపారు. ?ఈ సందర్భంగా మండల అధ్యక్షులు రాములు మాట్లాడుతూ.. పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానని, బడుగు, బలహీన వర్గాల హక్కుల కోసం నిరంతరం పోరాడుతానని స్పష్టం చేశారు. త్వరలోనే మండలంలోని అన్ని గ్రామాలలోనూ గ్రామ కమిటీలను పకడ్బందీగా ఎన్నుకోనున్నట్లు ఆయన తెలిపారు. ?ఈ కార్యక్రమంలో పలువురు జిల్లా, మండల స్థాయి నాయకులు పాల్గొన్నారు.

# నర్స్ ఊకే శిరీష హత్య కేసు నిందితుడిని కఠినంగా శిక్షించాలి

**- బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 (పీపుల్స్ న్యూస్)** ఏటూరు నాగారం ఆదివాసీ ఆడబిడ్డ, నర్స్ ఊకే శిరీష దారుణ హత్యను నిరసిస్తూ, ఆమె ఆత్మకు శాంతి చేకూరాలని కోరుతూ "ఆల్ ఇండియా ఆదివాసీ ఎంప్లాయ్ ఫెడరేషన్" మరియు గిరిజన సంఘాల ఆధ్వర్యంలో ఏటూరునాగారంలో కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించారు. ఔఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు పాల్గొని మాట్లాడుతూ శిరీషను దారుణంగా హత్య చేసిన నిందితుడిని చట్ట ప్రకారం వేగంగా విచారించి కఠినంగా శిక్షించాలి. బాధిత గిరిజన కుటు




ంబానికి ప్రభుత్వం తక్షణమే ఆర్థిక సహాయం అందించి, పూర్తి




స్థాయి న్యాయం చేయాలిఈ కార్యక్రమంలో పలువురు ప్రజా ప్రతినిధులు,గిరిజనసంఘాలనాయకులు మహిళలు పాల్గొన్నారు

# దివంగత తోట వీరయ్య పెద్దకర్మ కార్యక్రమానికి హాజరైన బీఆర్ఎస్ నాయకులు

**- ములుగు జిల్లా అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు**

ములుగు జిల్లా మంగపేట మండలం పాలాయిగూడెం గ్రామం లో ఏర్పాటు చేసిన దివంగత తోట వీరయ్య పెద్దకర్మ (దినకార్యం) కార్యక్రమానికి ములుగు జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్య









**ములుగు జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 02 ( పీపుల్స్ న్యూస్)**

క్షులు కాకులమర్రి లక్ష్మణ్ బాబు హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన వీరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పిం చారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని ఆకాంక్షించారు. అనంతరం సొసైటీ ఛైర్మన్ తోట రమేష్, తోట సుధాకర్ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి, తమ సానుభూతిని తెలియ జేశారు?. ఈ కార్యక్రమంలో లక్ష్మణ్ బాబు తో పాటు స్థానిక బీఆర్ఎస్‌నాయకులు, ప్రజాప్రతినిధులు కార్యకర్తలు పాల్గొన్నారు

# ప్రభుత్వంపై 420 అడుగుల భారీ ఫ్లెక్సీతో బీఆర్ఎస్ వినూత్న నిరసన

**- హామీల అమలులో ప్రభుత్వం విఫలమైందంటూ మండిపాటు**
**- వందలాదిగా తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు**
**- బీఆర్ఎస్ శ్రేణుల నినాదాలతో షాద్‌నగర్ చౌరస్తా మార్మోగింది.**



**షాద్‌నగర్, సెప్టెంబర్ 3** : కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 1000 రోజులు పూర్తయిన సందర్భంగా, ఆ పార్టీ వైఫల్యాలను ఎత్తిచూపుతూ బీఆర్ఎస్ అధిష్ఠానం విడుదల చేసిన చార్జ్‌షీట్ మేరకు షాద్‌నగర్‌లో భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎమ్మెల్యే వై. అంజయ్య యాదవ్ ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వందలాదిగా బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, యువకులు పాల్గొన్నారు.షాద్‌నగర్ చౌరస్తా నుంచి రోడ్డు పొడవునా ఏర్పాటు చేసిన 420 అడుగుల భారీ ఫ్లెక్సీ ఈ కార్యక్రమానికి ప్రధాన ఆకర్షణగా నిలిచింది. కాంగ్రెస్ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, ఎన్నికల హామీల వైఫల్యాలను ఈ ఫ్లెక్సీ ద్వారా ప్రదర్శించారు. దీంతో చౌరస్తా ప్రాంతం అంతా గులాబీమయంగా మారింది. ?ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు వై. అంజయ్య యాదవ్, వై. రవీం దర్ యాదవ్, వంకాయల నారాయణరెడ్డి, ఎం. సత్యనారాయణ తదితరులు మాట్లాడుతూ.. కాంగ్రె స్ ప్రభుత్వం ప్రజా పాలనను విస్మరించి, అవినీతి, అరాచక పాలన సాగిస్తోందని మండిపడ్డారు.

**- రైతు సంక్షేమం గాలికి..**

రుణమాఫీ, రైతుబంధు, సాగునీరు, యూరియా అందక రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. సంక్షేమం, అభివృద్ధిని విస్మరించిన ప్రభుత్వం రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టింది. ఎన్నికల సమయంలో ఇచ్చిన ఏ ఒక్క హామీని కూడా పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తోంది. ?ప్రభుత్వ వైఫల్యాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లేందుకే ఈ నిరసన కార్యక్రమం చేపట్టినట్లు నేతలు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో దేవేందర్ యాదవ్, ఈట గణేష్, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు.

# పోలీస్ సిబ్బంది బదిలీలు తాత్కాలికంగా వాయిదా వేయాలని విజ్ఞప్తి

**● విద్యా సంవత్సరం మధ్యలో బదిలీలతో కుటుంబాలపై భారం గణేష్ ఉత్సవాల బందోబస్తు దృష్ట్యా నిర్ణయం కోరిన క్రెడిట్ సొసైటీ**

**సైబరాబాద్ కమిషనరేట్: క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** విద్య సంవత్సరం మధ్యలో పోలీస్ సిబ్బంది బదిలీలు చేపట్టకుండా తాత్కాలికంగా వాయిదా వేయాలని సైబరాబాద్ పోలీస్ కో-ఆపరేటివ్ క్రెడిట్ సొసైటీ మేనేజింగ్ కమిటీ కోరింది. ఈ మేరకు కమిటీ సభ్యులు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్, ఐపీఎస్‌ను కలిసి వినతిపత్రం సమర్పించారు. పిల్లల స్కూల్ ఫీజులు, అడ్మిషన్లు ఇప్పటికే పూర్తయిన సమయంలో బదిలీలు జరిగితే పోలీస్ సిబ్బంది ఆర్థికంగా, కుటుంబపరంగా ఇబ్బందులు ఎదుర్కొనే అవకాశం ఉందని కమిటీ సభ్యులు కమిషనర్‌కు వివరించారు. ముఖ్యంగా పిల్లల విద్యకు



సంబంధించి మధ్యలో పాఠశాల మార్పు చేయాల్సి రావడం వల్ల ఇబ్బందులు తలెత్తే అవకాశం ఉందని పేర్కొన్నారు. అదేవిధంగా త్వరలో జరగనున్న గణేష్ ఉత్సవాల బందోబస్తు విధులను సమర్థవంతంగా నిర్వహించేందుకు ప్రస్తుతం పోలీస్ సిబ్బంది బదిలీలను నిలిపివేయడం అవసరమని కమిటీ కోరింది. పండుగ బందోబస్తు సమయంలో సిబ్బంది అందుబాటులో ఉండటం, ఇప్పటికే ఉన్న విధుల కేటాయింపుల్లో అంతరాయం లేకుండా చూడటం ముఖ్యమని వివరించింది. సానుభూతితో పరిశీలిస్తాం: సీపీకమిటీ విజ్ఞప్తిపై సైబరాబాద్ పోలీస్ కమిషనర్ డా. ఎం. రమేష్ సానుకూలంగా స్పందించారు. పోలీస్ సిబ్బంది కుటుంబ, విద్యా సంబంధిత సమస్యలను దృష్టిలో ఉంచుకుని బదిలీల వాయిదా అంశాన్ని సానుభూతితో పరిశీలిస్తామని తెలిపారు. ఈ సమావేశంలో డీసీపీ (అడ్మిన్) టి. అన్నపూర్ణ, ఐపీఎస్, ట్రెజరర్ జి. మల్లేశం, ఎస్ఐ, డైరెక్టర్లు ఎ. రాజేందర్, పీసీ, బి. బలవంత రెడ్డి, హెచ్‌సీ, సి. మల్లేశం, హెచ్‌సీ, పి. అశోక్, ఏఆర్‌పీసీ, జె. రాజిని, ఏఆర్‌డబ్ల్యూపీసీ, డి. పద్మలత తదితరులు పాల్గొన్నారు.

# గణేష్ ఉత్సవాల నిర్వహణకు శాఖల సమన్వయం

- మండపాల నిర్వాహకులతో మేడిపల్లి ఏసీపీ సమన్వయ సమావేశం
- భద్రత, ట్రాఫిక్, పారిశుద్ధ్యం, విద్యుత్, అగ్నిమాపక చర్యలపై సూచనలు







**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** గణేష్ ఉత్సవాలను సురక్షితంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు పోలీస్ శాఖ ఆధ్వర్యంలో గణేష్ మండపాల నిర్వాహకులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎంఎంసీ, విద్యుత్, రోడ్లు--భవనాల శాఖ, పారిశుద్ధ్యం, ట్రాఫిక్, అగ్నిమాపక శాఖలకు చెందిన అధికారులు సమావేశంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా గణేష్ మండపాల నిర్వాహకులతో ఉత్సవాల నిర్వహణకు సంబ ంధించిన ఏర్పాట్లు, భద్రతా చర్యలపై చర్చించారు. మండపాల వద్ద అగ్ని ప్రమాదాల నివారణకు అవసరమైన ముందస్తు చర్యలు తీసుకోవాలని, విద్యుత్ కనెక్షన్లు, వైరింగ్ విషయంలో భద్రతా ప్రమాణాలను పాటించాలని అధికారులు సూచించారు.వ ండపాల పరిసరాల్లో అవసరమైన చోట్ల సీసీ కెమెరాల ఏర్పాటు, పారిశుద్ధ్య నిర్వహణ, భక్తుల రద్దీ నియంత్రణ, వాహనాల రాకపోకలకు అంతరాయం కలగకుండా ట్రాఫిక్ నిర్వహణ వంటి అంశాలపై సమావేశంలో సమీక్షించారు. మండపాల నిర్వాహకులు సంబంధిత శాఖల అధికారులతో సమన్వయం చేసుకుంటూ ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.ఉత్సవాల సమయంలో మండపాల వద్ద ప్రజలు, భక్తులకు ఇబ్బందులు తలెత్తకుండా రద్దీ నిర్వహణకు తగిన చర్యలు చేపట్టాలని, శాంతిభద్రతలకు సంబంధించిన అంశాల్లో పోలీసులకు సహకరించాలని ఏసీపీ మేడిపల్లి నిర్వాహకులకు సూచించారు.అదేవిధంగా మండపాల వద్ద అగ్నిమాపక భద్రతా చర్యలు, విద్యుత్ భద్రత, సీసీ కెమెరాల పర్యవేక్షణ, పారిశుద్ధ్యం తదితర అంశాల్లో సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని అధికారులు తెలిపారు.గణేష్ ఉత్సవాలు ప్రశాంత వాతావరణంలో సజావుగా జరిగేలా అన్ని శాఖలు పోలీస్ శాఖతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సమావేశంలో నిర్ణయించారు. ప్రజలు, మండపాల నిర్వాహకులు భద్రతా సూచనలు పాటిస్తూ పోలీస్ మరియు సంబంధిత శాఖలకు సహకరించాలని అధికారులు కోరారు.

# సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన

- డిజిటల్ అరెస్ట్ మోసాలపై అప్రమత్తంగా ఉండాలని సూచన
- అనుమానాస్పద కార్యకలాపాలపై వెంటనే ఫిర్యాదు చేయాలని పిలుపు







**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించేందుకు నేరెడ్‌మెట్ డిఫెన్స్ కాలనీలో సైబర్ క్రైమ్ అవేర్‌నెస్ కార్యక్రమం నిర్వహించారు. సైబర్ క్రైమ్ డీసీపీ ఎస్.వి. నాగలక్ష్మి, సైబర్ క్రైమ్ ఏసీపీ పాల్గొని సైబర్ నేరాల నివారణకు తీసుకోవాల్సిన జాగ్రత్తలను వివరించారు. ముఖ్యంగా 'డిజిటల్ అరెస్ట్' పేరుతో జరుగుతున్న మోసాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పోలీసులు, ప్రభుత్వ అధికారులు, న్యాయస్థానాల పేరుతో ఫోన్ చేసి భయపెట్టి డబ్బులు బదిలీ చేయాలని కోరితే స్పందించవద్దని తెలిపారు.అను ూనాస్పద ఫోన్ కాల్స్, సందేశాలు, లింకుల విషయంలో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, ఓటీపీలు, పాస్‌వర్డ్‌లు వెల్లడించవద్దని సూచించారు. సైబర్ మోసాలకు సంబంధించిన అనుమానాస్పద కార్యకలాపాలు గుర్తించిన వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని అధికారులు కోరారు.

# ఓఆర్ఆర్‌పై భద్రతా చర్యలపై ట్రాఫిక్ పోలీసుల తనిఖీ

- మొబైల్ పెట్రోలింగ్ వాహనాలు, హైవే పెట్రోల్ వాహనం పరిశీలన
- ప్రమాదాల సమయంలో సత్వర స్పందన, గోల్డెన్ అవర్ చికిత్సపై దృష్టి











**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** ఓఆర్ఆర్, హైవేలపై ప్రమాదాల నివారణతో పాటు అత్యవసర పరిస్థితుల్లో సత్వర స్పందనకు చేపడుతున్న చర్యలను ట్రాఫిక్ పోలీసులు సమీక్షించారు. ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, ఐపీఎస్ మూడు కొత్త ఓఆర్ఆర్ మొబైల్ పెట్రోలింగ్ వాహనాలు, ఒక హైవే పెట్రోల్ మొబైల్ వాహనాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా వాహనాల్లో అందుబాటులో ఉన్న అత్యవసర పరికరాలు, పెట్రోలింగ్‌కు సిద్ధంగా ఉన్న పరిస్థితిని తనిఖీ చేశారు. హైవేపై ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైనప్పుడు వేగంగా స్పందించేలా సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని సూచించారు.అనంతరం ఓఆర్ఆర్ అంబులెన్స్‌లు, ట్రామా సెంటర్‌ను డీసీపీ పరిశీలించారు. ప్రమాదాల అనంతరం కీలకమైన గోల్డెన్ అవర్‌లో బాధితులకు తక్షణ వైద్య సహాయం అందేలా సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ప్రమాదాల నివారణ, తక్షణ సహాయం, అత్యవసర సేవల సమన్వయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని అధికారులకు సూచించారు.ఓఆర్ఆర్‌పై నిరంతర పెట్రోలింగ్, సత్వర స్పందన, సమర్థవంతమైన అత్యవసర సేవల ద్వారా ప్రమాద బాధితులకు వేగంగా సహాయం అందించేలా చర్యలు కొనసాగించాలని డీసీపీ సూచించారు.

# వనపర్తి బ్రాంచ్ లో ఎల్ఐసి 70వ భీమా వారోత్సవాలు



**పెబ్బేరు,సెప్టెంబర్ 02 :** ఎల్ఐసి 70వ భీమా వారోత్సవాలను పురస్కరించుకుని వనపర్తి ఎల్ఐసి బ్రాంచ్ లో మంగళ, బుధవారాల్లో మెగా ఉచిత వైద్య శిబిరం ఘనంగా నిర్వహించారు.
లియాఫీ యూనియన్ ఆధ్వర్యంలో, యశోద హాస్పిటల్ మలక్ పేట సహకారంతో ఏర్పాటు చేసిన ఈ శిబిరాన్ని బ్రాంచ్ మేనేజర్ చక్రవర్తి ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్ఐసి ఏజెంట్లు, వారి కుటుంబ సభ్యుల కోసం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం ఎంతో అభినందనీయమన్నారు. ప్రస్తుత జీవనశైలి కారణంగా వస్తున్న ఆరోగ్య సమస్యల పట్ల ఏజెంట్లు అప్రమత్తంగా ఉండాలని సూచించారు.లియాఫీ అధ్యక్షుడు కృష్ణ, కార్యదర్శి రాజశేఖర్, కోశాధికారి ప్రభాకర్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో దాదాపు 400 మందికి షుగర్, బీపీ, ఈసీజీ, 2డీ ఎకో, థైరాయిడ్, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు, కళ్లద్దాలు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఏబీఎం కృష్ణ ప్రసాద్, బ్రాంచ్ సిబ్బంది, డెవలప్ మెంట్ ఆఫీసర్లు, లియాఫీ నాయకులు, యశోద ఆసుపత్రి వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బదిలీపై వెళ్లిన అధ్యాపకులకు ఘన వీడ్కోలు



**శ్రీకాకుళం జిల్లా, 02 సెప్టెంబర్**
సోంపేట మండలం బారువ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బదిలీపై వెళ్లిన అధ్యాపకులకు వీడ్కోలు సమ్మేళన సభను కళాశాల ప్రాంగణంలో బుధవారం సాయంత్రం ఘనంగా నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రామారావు గారి అధ్యక్షతన, వైస్ ప్రిన్సిపాల్ కె. శ్రీనివాసరావు గారి పర్యవేక్షణలో ఈ ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం జరిగింది.ఇటీవల వివిధ కళాశాలలకు బదిలీ అయిన అధ్యాపకులు:శ్రీ పండి రామకృష్ణశ్రీ బడ్డ రాంబాబుశ్రీ కాంచరాన హేమసుందరరావుడాక్టర్ రుప్ప శేషగిరి రావు శ్రీ సాలీన కృష్ణారావు మరియు ఆఫీసు సబార్డినెట్ శ్రీ కే. సంతోష్ కుమార్ ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ డాక్టర్ డి. రామారావు మాట్లాడుతూ, కళాశాల అభివృద్ధిలోను, విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును తీర్చిదిద్దడంలోను బదిలీపై వెళ్తున్న అధ్యాపకులు అందించిన సేవలను కొనియాడారు. అనంతరం బదిలీ అయిన అధ్యాపకులను దుశ్శాలువలు, జ్ఞాపికలతో ఘనంగా సత్కరించి, వారి భవిష్యత్తు మరింత విజయవంతం కావాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది, మిత్రులు పెద్ద సంఖ్యలో పాల్గొని వీడ్కోలు పలికారు.

# పూజలతో అనారోగ్యం నయం చేస్తామని రూ.62లక్షలు స్వాహా! - నిందితులు అరెస్టు

**సిరిసిల్ల:** అనారోగ్యానికి గురైతే ఆసుపత్రుల్లో వైద్యం చేయించుకుంటాం. నయం కాకపోతే ఇంకో ప్రయత్నం చేస్తాం. అయినా సమస్య పరిష్కారం కాకపోతే మరిన్ని మార్గాలు అన్వేషిస్తాం. ఆ మహిళ కూడా అదే పనిచేసింది. ఓ ఇద్దర్ని నమ్మింది. ఏళ్లుగా ఇబ్బంది పడెడుతున్న తన అనారోగ్యాన్ని నయం చేస్తారని భావించింది. వారు కూడా ఆమెకు అదే స్థాయిలో భరోసా ఇచ్చారు. మేముండగా నీకెందుకు చింత అని చెప్పుకొచ్చారు. వారు చెప్పిందల్లా ఆమె చేసింది. ఆరోగ్యం కోసం నానాపాట్లు పడింది. చివరకు మోసపోయానని గ్రహించి పోలీసులను ఆశ్రయించింది. అసలు వారెవరు? అనారోగ్యాన్ని నయం చేయడానికి వారు ఎంచుకున్న మార్గం ఏంటి? చివరకు పోలీసులు ఏం తేల్చారుక్షుద్రపూజలతో అనారోగ్యాన్ని నయం చేస్తామని : గతనెల సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌కు ఓ మహిళ ఆందోళనగా వచ్చింది. ఇద్దరు వ్యక్తులు తనకు ఇవ్వాల్సిన సుమారు 62 లక్షల రూపాయలను ఇవ్వడం లేదంటూ ఫిర్యాదు చేసింది. అంత పెద్ద మొత్తంలో డబ్బు ఇచ్చారంటే అప్పుగానో ఆస్తికోసమో అని అంతా అనుకున్నారు. కానీ తనకున్న అనారోగ్యాన్ని నయం చేసేందుకు వారికి డబ్బులు ఇచ్చానని ఆ మహిళ చెప్పింది. రోగాన్ని నయం చేస్తారంటే డబ్బులు తీసుకున్న వ్యక్తులు డాక్టర్లో కార్పొరేట్ ఆసుపత్రి వాళ్లో అనుకుంటే పొరపాటే. డబ్బులు తీసుకున్న వాళ్లు అసలు వైద్యులే కాదు పూజలు చేసి ఆమె ఆరోగ్యాన్ని నయం చేస్తామని నమ్మించిన కేటుగాళ్లు.హైదరాబాద్ ఉప్పల్‌కు చెందిన లత పూజా సామాగ్రి కోసం తూంకుంటలోని భద్రకాళీ పూజా స్టోర్‌కు తరచూ వెళ్లేది. దుకాణ నిర్వాహకుడు శ్యాం కుమార్‌తో ఉన్న పరిచయంతో చాలాకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నానని ఎన్ని ఆసుపత్రులు తిరిగినా నయం కావడం లేదని తన బాధల్ని పంచుకుంది. వైద్యం దాకా ఎందుకు క్షుద్ర పూజలతో అనారోగ్యాన్ని ఇట్టే నయం చేయొచ్చని శ్యాంకుమార్ చెప్పాడు. మంత్రాలతో దీర్ఘకాలిక వ్యాధులు నయం చేసే వ్యక్తి తనకు పరిచయం ఉన్నాడని చెప్పాడు. వేములవాడ అగ్రహారానికి చెందిన లక్ష్మీరాజాన్ని సిరిసిల్ల పాత బస్టాండ్ వద్ద ఆమెకు పరిచయం చేశాడు. అనారోగ్యానిదేముంది నయం చేసేద్దామని లక్ష్మీరాజం లతకు చెప్పాడు.మహిళ నుంచి రూ.62 లక్షలు కాజేసి : తొలుత పూజాసామాగ్రి కోసం శ్యామ్‌కుమార్, లక్ష్మీరాజం 10లక్షల రూపాయలు అడిగారు. వెంటనే లత 10లక్షలు ముట్టజెప్పింది. పూజల పేరుతో ఆమెను వివిధ స్థలాలకు తిప్పారు. యాదగిరి గుట్ట వద్ద 21 లక్షలు, కాశీలో 13 లక్షల రూపాయలు తీసుకున్నారు. మళ్లీ డబ్బుకావాలంటే శ్యామ్‌కుమార్ ఇచ్చిన బ్యాంకు అకౌంట్లకు విడతల వారీగా మొత్తం 62 లక్షలు ఆ మహిళ పంపించింది.తెల్లకాగితాలపైన మహిళ సంతకాలు సైతం తీసుకున్నారు. ఎన్ని పూజలు చేసినా రోగం నయం కాలేదు. తగ్గే సూచనలూ కనిపించలేదు. దీంతో డబ్బులిచ్చేయండని లత వారిని నిలదీసింది. దీంతో అటువైపు నుంచి బెదిరింపులు మొదలయ్యాయి. చేతబడి చేసి ఆమెను, ఆమె కుటుంబాన్ని అంతమొందిస్తామని బెదిరించారు. నమ్మించారు. డబ్బులివ్వాల్సిందేనని లత పట్టుబట్టడంతో ఈ నెల 23న డబ్బులు తిరిగి ఇస్తామని చెప్పి సిరిసిల్ల బస్టాండ్ వద్దకు రమ్మన్నారు. ఆమె వెళ్లింది. కాని ఇద్దరూ రాలేదు. విసిగి వేసారినలత పోలీసు స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు.

# ఢిల్లీలో వైఎస్సార్ ఫౌండేషన్ అవార్డుల ప్రదానోత్సవం

**కార్యక్రమానికి హాజరైన కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**

**వ్యవసాయ రంగం, రైతుల సంక్షేమానికి కృషి చేసిన వారికి అవార్డులు**







**కుత్బుల్లాపూర్ : సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
దేశ రాజధాని ఢిల్లీలోని కాన్స్టిట్యూషన్ క్లబ్‌లో డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమం నిర్వహించారు. మాజీ రాజ్యసభ సభ్యుడు, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు కె.వి.పి. రామచంద్రరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి పలువురు ప్రముఖులు హాజరయ్యారు.కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గే, తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, తెలంగాణ ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తదితరులు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. వారి సమక్షంలో వివిధ రంగాల్లో ప్రతిభ కనబరిచిన వారికి ఎమ్మెస్ స్వామినాథన్ రీసెర్చ్ ఫౌండేషన్ అవార్డులను అందజేశారు.ఈ కార్యక్రమంలో కుత్బుల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ రాష్ట్ర నాయకుడు కూన శ్రీశైలం గౌడ్ పాల్గొని అవార్డు గ్రహీతలను అభినందించారు. వ్యవసాయ రంగ అభివృద్ధి, రైతుల సంక్షేమానికి కృషి చేసిన ప్రముఖుల సేవలను స్మరించుకోవడంతో పాటు వారి ఆలోచనలు, స్ఫూర్తిని భవిష్యత్ తరాలకు అందించడం అవసరమని కార్యక్రమంలో పాల్గొన్న నాయకులు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర మంత్రులు, శాసనసభ్యులు, మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రౌడీషీటర్లకు పోలీసుల వార్నింగ్

**●మారకపోతే చర్యలు తప్పవు..**

**ప్రతి నెలా కదలికలపై నిఘా**

**●రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్లలో**

**184 మందికి కౌన్సెలింగ్**





**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
నేరాలకు దూరంగా ఉండి చట్టబద్ధమైన జీవితం గడపాలని రౌడీషీటర్లకు పోలీసులు స్పష్టం చేశారు. ప్రవర్తనలో మార్పు రాకుండా తిరిగి నేరాలకు పాల్పడితే కఠినమైన చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించారు. నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల పరిధిలో రెండు రోజుల పాటు ప్రత్యేక కౌన్సెలింగ్ కార్యక్రమాన్ని నిర్వహించారు.సెప్టెంబర్ 1, 2 తేదీల్లో జరిగిన ఈ కార్యక్రమానికి రాజేంద్రనగర్ జోన్ నుంచి 136 మంది, శంషాబాద్ జోన్ నుంచి 48 మంది రౌడీషీటర్లు హాజరయ్యారు. మొత్తం 184 మంది రౌడీషీటర్లకు పోలీసు కౌన్సెలింగ్ నిర్వహించారు.

**నేరాలకు దూరంగా ఉండాలి**
రౌడీషీటర్లు తమ ప్రవర్తనలో మార్పు తెచ్చుకుని సమాజంలో బాధ్యతాయుతంగా జీవించాలని అధికారులు సూచించారు. ఎలాంటి చట్టవ్యతిరేక, నేరపూరిత కార్యకలాపాల్లో పాల్గొనకూడదని స్పష్టం చేశారు. అసాంఘిక శక్తులతో సంబంధాలను తెంచుకుని చట్టానికి లోబడి జీవించాలని హెచ్చరించారు.ఇకపై నేరాలకు పాల్పడితే గత నేర చరిత్రను కూడా పరిగణనలోకి తీసుకుని కఠినమైన నివారణ, చట్టపరమైన చర్యలు తీసుకుంటామని పోలీసులు స్పష్టం చేశారు. శాంతియుతమైన జీవనం సాగిస్తూ కుటుంబ సభ్యులతో కలిసి సాధారణ జీవితంలో స్థిరపడాలని సూచించారు.

**ప్రతి నెలా కదలికలపై నిఘా**
రౌడీషీటర్ల కదలికలు, ప్రవర్తన, నివాస వివరాలపై సంబంధిత పోలీసు అధికారులు నిరంతరం నిఘా కొనసాగించనున్నారు. ప్రతి నెలా క్రమం తప్పకుండా తనిఖీలు నిర్వహించి వారి కార్యకలాపాలను పర్యవేక్షించనున్నారు.ఎవరైనా రౌడీషీటర్ మళ్లీ నేరాలకు పాల్పడినట్లు గుర్తిస్తే ఎలాంటి ఉపేక్ష లేకుండా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత పోలీసు అధికారులను ఉన్నతాధికారులు ఆదేశించారు.

**నేరాల పునరావృతికి అడ్డుకట్ట**
రౌడీషీటర్లలో పరివర్తన తీసుకురావడంతో పాటు నేరాల పునరావృతిని అరికట్టడం, ప్రజల్లో భద్రతా భావన పెంపొందించడం ఈ కౌన్సెలింగ్ కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. కేవలం హెచ్చరికలకే పరిమితం కాకుండా రౌడీషీటర్ల ప్రవర్తనను నిరంతరం పర్యవేక్షిస్తూ అవసరమైన చోట నివారణ చర్యలు చేపట్టనున్నట్లు వెల్లడించారు.రాజేంద్రనగర్, శంషాబాద్ జోన్ల పరిధిలో శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలను ఎట్టి పరిస్థితుల్లోనూ సహించబోమని పోలీసులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఏసీపీ కె.ఎస్. రావు, రాజేంద్రనగర్ జోన్ ఇన్‌స్పెక్టర్ రవి, శంషాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ కృష్ణమోహన్‌తో పాటు సంబంధిత పోలీసు అధికారులు పాల్గొన్నారు.



# బైక్ చోరీల ముఠాకు చెక్..

**●హోటల్ ఉద్యోగి అరెస్ట్**

**●ప్లగ్ తొలగించి వైర్లు కనెక్ట్..**

**●క్షణాల్లో బైక్ మాయం**

**●మూడు కేసులు ఛేదించిన మాదాపూర్ పోలీసులు..**

**● 3 చోరీ బైక్‌లు స్వాధీనం**



**సైబరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
మాదాపూర్ పరిధిలో వరుసగా ద్విచక్ర వాహనాలను చోరీ చేస్తున్న యువకుడిని పోలీసులు అరెస్ట్ చేసి, అతని వద్ద నుంచి మూడు చోరీ బైక్‌లను స్వాధీనం చేసుకున్నారు. హోటల్‌లో ఫ్రంట్ ఆఫీస్ బాయ్‌గా పనిచేస్తున్న మేకల మణికంఠ (21) చోరీలకు పాల్పడుతున్నట్లు పోలీసులు గుర్తించారు.
ఇళ్ల ముందు, హాస్టళ్ల వద్ద, వివిధ పార్కింగ్ ప్రదేశాల్లో నిలిపి ఉంచిన బైక్‌లను నిందితుడు టార్గెట్ చేసేవాడు. వాహనాల ప్లగ్ తొలగించి వైర్లను కనెక్ట్ చేసి స్టార్ట్ చేయడం ద్వారా బైక్‌లను ఎత్తుకెళ్లేవాడని పోలీసులు తెలిపారు. చోరీ చేసిన వాహనాలను తన నివాసం సమీపంలో దాచిపెట్టేవాడు.పెట్రోలింగ్ నిర్వహిస్తున్న పోలీసులకు అయ్యప్ప సొసైటీ, మాదాపూర్ వద్ద నిందితుడు అనుమానాస్పదంగా ద్విచక్ర వాహనంపై వెళ్తూ కనిపించాడు. దీంతో అతడిని అదుపులోకి తీసుకుని విచారించగా మూడు బైక్ చోరీలకు పాల్పడినట్లు అంగీకరించినట్లు పోలీసులు తెలిపారు.నిందితుడు ఇచ్చిన సమాచారంతో అతని నివాసం సమీపంలో దాచిన మూడు చోరీకి గురైన ద్విచక్ర వాహనాలను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. మూడు బైక్ చోరీ కేసులను ఛేదించిన పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి తదుపరి దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

**వాహనదారులకు పోలీసుల సూచన:**
బైక్‌లను బహిరంగ ప్రదేశాల్లో పార్క్ చేసేటప్పుడు తప్పనిసరిగా హ్యాండిల్ లాక్‌తో పాటు అదనపు భద్రతా పరికరాలను వినియోగించాలని, అనుమానాస్పద వ్యక్తులు లేదా కదలికలు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని సూచించారు.

# వైఎస్సార్‌కు కాంగ్రెస్ నాయకుల నివాళి

**- మహాదేవపురంలో 17వ వర్ధంతి కార్యక్రమం**





**కుత్బుల్లాపూర్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి 17వ వర్ధంతి సందర్భంగా మహాదేవపురంలోని వైఎస్సార్ విగ్రహం వద్ద కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ పేదలు, రైతులు, బడుగు బలహీన



వర్గాల సంక్షేమం కోసం వైఎస్సార్ చేసిన కృషి స్మరణీయమని పేర్కొన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా ప్రజలకు సేవ చేయాలని పార్టీ నాయకులు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు.అనంతరం నిర్వహించిన ఉచిత ఆరోగ్య పరీక్షల శిబిరాన్ని హన్మంత్ రెడ్డి పరిశీలించి వైద్య సిబ్బందితో మాట్లాడారు. శిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.అనంతరం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంట శివరెడ్డి జన్మదిన వేడుకల్లో పాల్గొని ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డివిజన్ కాంగ్రెస్ అధ్యక్షుడు సిద్ధనోళ్ల సంజీవ రెడ్డి, మైనారిటీ నాయకులు షఫీ, అఫ్జల్, అజామ్, నిజాంపేట్ సర్కిల్ అధ్యక్షుడు కొలన్ రాజశేఖర్ రెడ్డి, డివిజన్ అధ్యక్షుడు మైసిగారి శ్రీనివాస్, రఫియా బేగం, పార్టీ నాయకులు, కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు, స్థానికులు పాల్గొన్నారు.

# నకిలీ క్లినిక్‌లపై సైబరాబాద్ పోలీసుల దాడులు

**10 మంది అరెస్ట్.. వైద్య పరికరాలు, మందులు స్వాధీనం**




**సైబరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
విశ్వసనీయ సమాచారం మేరకు సైబరాబాద్ పోలీసులు, స్పెషల్ ఆపరేషన్స్ టీమ్ (ఎస్ఓటీ), సంబంధిత పోలీస్ స్టేషన్ల సిబ్బంది, డీఎం అండ్ హెచ్ఓ బృందాలతో కలిసి మేడ్చల్, సంగారెడ్డి జిల్లాల పరిధిలోని 10 క్లినిక్‌లపై దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా అవసరమైన వైద్య అర్హతలు, చెల్లుబాటు అయ్యే వైద్య రిజిస్ట్రేషన్ లేకుండా వైద్య సేవలు అందిస్తున్నట్లు గుర్తించిన 10 మందిని పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసుల వివరాల ప్రకారం, నిందితులు తమ క్లినిక్‌లలో రోగులకు వైద్య సంప్రదింపులు, చికిత్స అందిస్తున్నట్లు గుర్తించారు. కొన్ని క్లినిక్‌లలో పడకల సౌకర్యం ఏర్పాటు చేసి రోగులకు చికిత్స అందించినట్లు, ఐవీ ఫ్లూయిడ్స్/సలైన్‌లు వినియోగించినట్లు అధికారులు తెలిపారు. పిల్లలకు కూడా వైద్య సంప్రదింపులు, చికిత్స అందించినట్లు గుర్తించారు.దాడుల సందర్భంగా స్టెతస్కోప్‌లు, బీపీ యంత్రాలు, థర్మామీటర్లు, పల్స్ ఆక్సిమీటర్, తూకం యంత్రం, షుగర్ పరీక్షించే యంత్రం, ప్రిస్క్రిప్షన్ పుస్తకం, సిరంజిలు, మందులు, గడువు ముగిసిన మందులు, ఇంజెక్షన్లు, సెలైన్ బాటిళ్లు, స్టాండ్‌లను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసులు తెలిపారు.

**అరెస్ట్ చేసిన నిందితులు**

1. వుర్కాల బుచ్చయ్య (35) -- ఎల్లమబండ, జగద్గిరిగుట్ట
2. మోతుకూరి సుధాకర్ చారీ (61) ఎన్‌జీవో కాలనీ, మేడ్చల్
3. ధర్మగౌణిఅంజ గౌడ్ (49) చిన్న మల్లారెడ్డి గ్రామం, కామారెడ్డి
4. రమావత్ ప్రకాష్ (26) -- దేవరాయంజల్ గ్రామం, మేడ్చల్
5. మేకల అక్షయ్ కుమార్ (35) -- ముత్యాల బస్తీ, సూరారం
6. కోడి నారాయణ (50) -- రాజీవ్ గాంధీ నగర్, బాచుపల్లి
7. జి. ప్రహలాద్ (55) -- బండ్లగూడ, ఆర్‌సీ పురం
8. కోనపల బుచ్చి బాబు (50) సీతారామ హోమ్స్, బాచుపల్లి
9. ఎస్. శ్రీనివాసరావు (47) -- సాయిరాం కాలనీ, పటాన్‌చెరు
10. పి. గంగారామ్ (55) -- జేపీ నగర్, పటాన్‌చెరు

**10 కేసులు నమోదు**
ఈ దాడులకు సంబంధించి మేడ్చల్ పోలీస్ స్టేషన్‌లో 2, పటాన్‌చెరు పోలీస్ స్టేషన్‌లో 2, పేట్ బషీరాబాద్, జగద్గిరిగుట్ట, సూరారం, బాచుపల్లి, ఆర్‌సీ పురం, ఐడీఏ బొల్లారం పోలీస్ స్టేషన్లలో ఒక్కో కేసు చొప్పున మొత్తం 10 కేసులు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.ఈ చర్యలు సైబరాబాద్ పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు, ఎస్ఓటీ డీసీపీ పి. శోభన్ కుమార్ పర్యవేక్షణలో నిర్వహించినట్లు వెల్లడించారు. ఎస్ఓటీ-1 అదనపు డీసీపీ టి. గోవర్ధన్, ఎస్ఓటీ-2 అదనపు డీసీపీ ఎ. విశ్వ ప్రసాద్, ఎస్ఓటీ ఆర్‌సీ పురం ఇన్‌స్పెక్టర్ పి. సతీష్, ఎస్ఓటీ కుత్బుల్లాపూర్ ఇన్‌స్పెక్టర్ కె. నరసింహ, సంబంధిత ఎస్‌హెచ్‌ఓలు, ఎస్ఓటీ అధికారులు, సిబ్బంది ఈ ఆపరేషన్‌లో పాల్గొన్నారు.

**ప్రజలకు పోలీసుల సూచన**
అర్హతలు, చెల్లుబాటు అయ్యే రిజిస్ట్రేషన్ లేని వ్యక్తుల వద్ద వైద్య చికిత్స తీసుకోవద్దని పోలీసులు సూచించారు. వైద్యుడిని సంప్రదించే ముందు వారి విద్యార్హతలు, వైద్య రిజిస్ట్రేషన్ వివరాలను నిర్ధారించుకోవాలని తెలిపారు. అనధికార క్లినిక్‌లు లేదా అర్హత లేని వ్యక్తులు వైద్యం చేస్తున్నట్లు గుర్తిస్తే సమీప పోలీస్ స్టేషన్ లేదా సంబంధిత ఆరోగ్య అధికారులకు సమాచారం అందించాలని కోరారు.

# నల్గొండ ఎక్స్‌రోడ్ వైపు వెళ్తున్నారా..? ప్రత్యామ్నాయ మార్గాల్లో వెళ్లండి

- ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంతో సెప్టెంబర్ 3న ట్రాఫిక్ మళ్లింపులు
- మధ్యాహ్నం 2 నుంచి రాత్రి 7 గంటల వరకు ఆంక్షలు

నల్గొండ ఎక్స్‌రోడ్ నుంచి ఓవైసీ జంక్షన్ కారిడార్ వరకు నూతనంగా నిర్మించిన ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమం సందర్భంగా గురువారం (సెప్టెంబర్ 3) నగరంలో ట్రాఫిక్ మళ్లింపులు చేపట్టనున్నారు. మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 7 గంటల వరకు ట్రాఫిక్ ఆంక్షలు అమల్లో ఉంటాయని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ డి. జోయల్ డేవిస్, ఐపీఎస్ తెలిపారు.

సైదాబాద్ వై జంక్షన్ నుంచి నల్గొండ ఎక్స్‌రోడ్ మధ్య రహదారిని పూర్తిగా మూసివేయనున్నారు. ఈ మార్గంలో భారీగా ట్రాఫిక్ రద్దీ ఏర్పడే అవకాశం ఉన్నందున వాహనదారులు ఈ రోడ్డును నివారించి ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించాలని ట్రాఫిక్ పోలీసులు సూచించారు.

నల్గొండ ఎక్స్‌రోడ్ మలక్‌పేట్ గంజ్ మూసారాంబాగ్ ఎక్స్‌రోడ్ గడ్డిఅన్నారం ఎక్స్‌రోడ్ రాఘవేంద్ర టిఫిన్ సెంటర్ శివగంగ థియేటర్ హనఫియా మసీదు సంకేశ్వర్ బజార్ సింగరేణి కాలనీ చంపాపేట్ చంపాపేట్ ఎక్స్‌రోడ్ లక్ష్మారెడ్డి గార్డెన్ మీదుగా డీఎంఆర్ఎల్ రోటరీ వైపు వెళ్లాలి.

సైదాబాద్ వై జంక్షన్ డీసీపీ-3 కార్యాలయం సైదాబాద్ లా అండ్ ఆర్డర్ పోలీస్ స్టేషన్ సరస్వతి నగర్ కమాన్ సంకేశ్వర్ బజార్ ఇండియన్ పెట్రోల్ బంక్ హనఫియా మసీదు గడ్డిఅన్నారం ఎక్స్‌రోడ్ మీదుగా నల్గొండ ఎక్స్‌రోడ్ చేరుకోవాలి.

మీర్‌చౌక్ నుంచి డబీర్‌పురా బ్రిడ్జి మీదుగా సైదాబాద్ వై జంక్షన్ వైపు:ట్రిబ్యునల్ కోర్ట్ (ఏపీఏటీ) డబీర్‌పురా కమాన్ షేక్ ఫయాజ్ కమాన్ గంగా నాలా బడా బజార్ యాకుత్‌పురా ఆర్‌యూబీ 82 బస్‌స్టాప్ మదన్నాపేట్ మండి సంతోష్‌నగర్ మెయిన్‌రోడ్ మీదుగా వెళ్లాలి. డబీర్‌పురా కమాన్ నుంచి చంచల్‌గూడ ఎక్స్‌రోడ్ మీదుగా మలక్‌పేట్ వైపు:ట్రిబ్యునల్ కోర్ట్ (ఏపీఏటీ) దారుల్‌షిఫా గ్రౌండ్ సక్సెస్ స్కూల్ ఎస్‌జే రోటరీ, చాదర్‌ఘాట్ మలక్‌పేట్ మెయిన్‌రోడ్ వైపు వెళ్లాలి.

ఫ్లైఓవర్ ప్రారంభోత్సవ కార్యక్రమం నేపథ్యంలో ప్రయాణికులు ముందుగానే తమ ప్రయాణాలను ప్లాన్ చేసుకోవాలని, ప్రత్యామ్నాయ మార్గాలను వినియోగించి ట్రాఫిక్ పోలీసులకు సహకరించాలని అధికారులు కోరారు. తాజా ట్రాఫిక్ సమాచారం కోసం హైదరాబాద్ ట్రాఫిక్ పోలీసుల సోషల్ మీడియా ఖాతాలను పరిశీలించాలని సూచించారు. అత్యవసర సమయం లో ట్రాఫిక్ హెల్ప్‌లైన్ 9010203626ను సంప్రదించాలని హైదరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్. జోయల్ డేవిస్ తెలిపారు.

# ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిల్చిన మహా నేత వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి

ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి



**ఢిల్లీ:** అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలతో తనదైన ముద్ర వేసి ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహా నేత డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి అని ముఖ్యమంత్రి ఎ.రేవంత్ రెడ్డి కొనియాడారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వై.ఎస్.రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఢిల్లీలోని తన అధికారిక నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆయన చిత్రపటానికి బుధవారం పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ సాగు నీటి ప్రాజెక్టులు, ఔటర్ రింగు రోడ్డు వంటి అభివృద్ధి పనులు, రుణమాఫీ, ఫీజు రీయింబర్స్‌మెంట్, ఆరోగ్యశ్రీ వంటి సంక్షేమ పథకాలతో పాలనపై చెరగని ముద్ర వేసిన నాయకుడు డాక్టర్ వైఎస్సార్ అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. కార్యక్రమంలో మంత్రి జి.వివేక్ వెంకటస్వామి, ఎంపీలు డాక్టర్ మల్లు రవి, సురేశ్ షెట్కార్, పోరిక బలరాం నాయక్, ఎం.అనిల్ కుమార్ యాదవ్ పాల్గొన్నారు.

# కేబీఆర్ పార్క్ వన్-వే విధానంపై క్షేత్రస్థాయి పరిశీలన

- బాటిల్‌నెక్స్ గుర్తింపు.. రోడ్ల విస్తరణ, మరమ్మతులు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి చర్యలు
- ఫిల్మ్‌నగర్--రోడ్ నంబర్ 45 మధ్య ట్రాఫిక్ సాఫీగా సాగేందుకు ప్రత్యేక ప్రణాళిక













**హైదరాబాద్ కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**

కేబీఆర్ పార్క్ చుట్టూ అమలు చేస్తున్న వన్-వే ట్రాఫిక్ విధానాన్ని హైదరాబాద్ నగర పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనర్, ఐపీఎస్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్, ఐఏఎస్ బుధవారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఆగస్టు 18న ప్రారంభించిన నూతన వన్-వే విధానం అమల్లోకి వచ్చి 15 రోజులు పూర్తైన నేపథ్యంలో ఇప్పటివరకు ఎదురైన సమస్యలు, వాహనదారుల నుంచి వచ్చిన సూచనలను పరిగణనలోకి తీసుకుని వివిధ శాఖల అధికారులతో కలిసి వారు విస్తృతంగా పర్యటించారు. పర్యటనలో ఫిల్మ్‌నగర్, జర్నలిస్ట్ కాలనీ, రోడ్ నంబర్ 45, జూబ్లీహిల్స్ చెక్‌పోస్ట్, కేబీఆర్ పార్క్ మెయిన్ గేట్ ప్రాంతాల్లో ట్రాఫిక్ పరిస్థితులను పరిశీలించారు. ఆయా జంక్షన్ల వద్ద వాహనాలు ఎలాంటి ఆటంకాలు లేకుండా సాఫీగా వెళ్లేలా తీసుకోవాల్సిన దిద్దుబాటు చర్యలపై అధికారులతో చర్చించారు.

**బాటిల్‌నెక్స్ ప్రాంతాల గుర్తింపు**

వాహనాల వేగం మందగిస్తున్న బాటిల్‌నెక్స్ ప్రాంతాలను అధికారులు గుర్తించారు. ఆయా ప్రాంతాల్లో రహదారులను అవసరమైన మేరకు విస్తరిస్తే ట్రాఫిక్ ప్రవాహం మరింత మెరుగుపడుతుందని అధికారులు అభిప్రాయపడ్డారు. ట్రాఫిక్ ఒత్తిడి అధికంగా ఉన్న ప్రాంతాల్లో రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయడంతో పాటు రహదారి మరమ్మతులను తక్షణమే పూర్తి చేయాలని నిర్ణయించారు. డ్రైనేజీ సమస్యలను కూడా ప్రాధాన్యతతో పరిష్కరించేందుకు చర్యలు చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.

**యుటిలిటీల తరలింపునకు ఆదేశాలు**

ముఖ్యంగా ఫిల్మ్‌నగర్ జంక్షన్ నుంచి రోడ్ నంబర్ 45 జంక్షన్ మధ్య వాహనాల రాకపోకలను మరింత సులభతరం చేసేందుకు ప్రాధాన్యతా క్రమంలో చర్యలు చేపట్టాలని నిర్ణయించారు. రోడ్డు విస్తరణకు అడ్డుగా ఉన్న విద్యుత్ స్తంభాలు, నీటి సరఫరా, డ్రైనేజీ తదితర యుటిలిటీ లైన్లను యుద్ధప్రాతిపదికన తరలించాలని అధికారులకు సూచించారు.

**వాహనదారులకు కృతజ్ఞతలు**

హైదరాబాద్ నగర సమగ్ర అభివృద్ధిలో భాగంగా కేబీఆర్ పార్క్ చుట్టూ 'హెచ్-సిటీ' ప్రాజెక్టు కింద ఫ్లైఓవర్ల నిర్మాణం కోసం అమలు చేస్తున్న వన్-వే విధానానికి నగరవాసులు, వాహనదారులు బాధ్యతాయుతంగా సహకరిస్తున్నారని హైదరాబాద్ సీపీ వీసీ సజ్జనర్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్‌వి కర్ణన్ తెలిపారు. సహకరిస్తున్న ప్రజలకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ పర్యటనలో ట్రాఫిక్ విభాగం జాయింట్ సీపీ డి. జోయెల్ డెవిస్, డీసీపీ ట్రాఫిక్ కాజల్ సింగ్, టీజీఎస్‌పీడీసీఎల్ సీఎండీ జితేష్ వి. పాటిల్, ఐఏఎస్‌తో పాటు వివిధ ప్రభుత్వ శాఖలకు చెందిన ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ఖర్గేను కలిశాను.. ఏం చేస్తారో వేచి చూస్తున్నా: మంత్రి కొండా సురేఖ



**ఢిల్లీ, సెప్టెంబర్ 2 :** ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గేను కలిసినట్లు తెలంగాణ మంత్రి కొండా సురేఖ తెలిపారు. అధిష్ఠానం పిలుపు మేరకు ఢిల్లీ వెళ్లిన ఆమె బుధవారం మీడియాతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడారు. ఖర్గేతో భేటీలో రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలతో పాటు తనకు సంబంధించిన అంశాలను వివరించినట్లు మంత్రి తెలిపారు. ఇప్పటికే ఖర్గే, రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు అధిష్ఠానంలోని ముఖ్య నేతలందరికీ అన్ని విషయాలను రాతపూర్వకంగా తెలియజేశానని చెప్పారు. అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకోవాలని ఖర్గేను కోరినట్లు వెల్లడించారు. "నన్ను రాజీనామా చేయమని ఇప్పటివరకు ఎవరూ చెప్పలేదు. కేసీ వేణుగోపాల్‌తో ఇంకా మాట్లాడలేదు. అధిష్ఠానం ఏం నిర్ణయం



తీసుకుంటుందో వేచి చూస్తున్నా" అని కొండా సురేఖ పేర్కొన్నారు. తన సామాజిక వర్గాన్ని ప్రస్తావిస్తూ.. "బీసీనైన నాకు ఒక న్యాయం, ఇతర సామాజిక వర్గాలకు మరో న్యాయం పాటిస్తారా?" అని ప్రశ్నించారు. కేబినెట్‌లో ఉన్న ఇతర సామాజిక వర్గాలకు చెందిన పలువురు నేతలపై కూడా అనేక ఆరోపణలు పెద్ద ఎత్తున ఉన్నాయని, వాటన్నింటిపై ఏం సమాధానం చెబుతారు? ఎలాంటి చర్యలు తీసుకుంటారని ప్రశ్నించారు. తాను ఇప్పటికే అధిష్ఠానం పెద్దలందరికీ అన్ని అంశాలను వివరించానని, ఇప్పుడు పార్టీ నాయకత్వం తీసుకునే నిర్ణయం కోసం వేచి చూస్తున్నానని మంత్రి కొండా సురేఖ తెలిపారు.

# ఆపదలో అండగా షీ టీమ్.. విద్యార్థులకు అవగాహన

**పెద్దపల్లి, 02 సెప్టెంబం**

మహిళలు, బాలికల భద్రతతో పాటు విద్యార్థులు ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అవగాహన కల్పించేందుకు పెద్దపల్లి షీ టీమ్ ఆధ్వర్యంలో గోదావరిఖని రమేష్‌నగర్‌లోని వాసవ్య హైస్కూల్‌లో అవగాహన సదస్సు నిర్వహించారు. రామగుండం పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు షీ టీమ్ ఇన్‌చార్జి ఎస్సై లావణ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా షీ టీమ్ సభ్యురాలు స్నేహలత విద్యార్థులకు బాలికలు, మహిళల భద్రతకు సంబంధించిన పలు అంశాలపై అవగాహన కల్పించారు. ముఖ్యంగా మంచి స్పర్శ, చెడు స్పర్శకు మధ్య ఉన్న తేడా, యుక్తవయసులో విద్యార్థుల్లో చోటుచేసుకునే ప్రవర్తనా మార్పులు, అపరిచిత వ్యక్తులతో ఎలా అప్రమత్తంగా వ్యవహరించాలి, బాలలపై లైంగిక నేరాల నిరోధక చట్టం (పోక్సో) వంటి అంశాలను వివరించారు. అలాగే సామాజిక మాధ్యమాల ప్రభావం విద్యార్థులపై ఎలా ఉంటుందనే విషయాన్ని వివరిస్తూ, వాటిని జాగ్రత్తగా వినియోగించాలని సూచించారు. విద్యార్థులు తమ ప్రవర్తనను నియంత్రించుకోవడంతో పాటు ఎలాంటి సమస్య ఎదురైనా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు. మహిళల భద్రత, అంతర్జాల మోసాలు, మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై కూడా విద్యార్థులకు అవగాహన కల్పించారు. మహిళలు, బాలికల రక్షణ కోసం



ప్రతిరోజూ బస్టాండ్‌లు, ప్రధాన కూడళ్లు, జనసమీకరణ ప్రాంతాలు, కళాశాలల వద్ద షీ టీమ్ సిబ్బంది నిఘా కొనసాగిస్తారని తెలిపారు. ఎవరైనా వేధింపులకు గురైతే భయపడకుండా 6303923700 నంబర్‌కు ఫోన్ చేసి సమస్యను తెలియజేయాలని సూచించారు. ఫిర్యాదు చేసిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని స్పష్టం చేశారు. మహిళలకు ప్రమాదం ఎదురైనా, ఎవరైనా బెదిరింపులకు పాల్పడినా వెంటనే 100 లేదా 112కు ఫోన్ చేయాలని సూచించారు. అంతర్జాల మోసాలకు గురైన వారు ఆలస్యం చేయకుండా 1930కు సమాచారం అందించాలని తెలిపారు. మహిళలు ప్రయాణ సమయంలో భద్రత కోసం 'టీ-సేఫ్' మొబైల్ అనువర్తనాన్ని వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయుడు చంద్రమౌళి, డైరెక్టర్ విక్రమ్, ఉపాధ్యాయులు, షీ టీమ్ సభ్యులు సురేష్, మౌనిక పాల్గొన్నారు.

# తుక్కుగూడ నర్స్ కేసు.. సుమోటాగా స్వీకరించిన ఎన్‌సీడబ్ల్యూ




**హైదరాబాద్, సెప్టెంబర్02:** ఇటీవలే తుక్కుగూడలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో నర్సుగా పనిచేస్తున్న ఓ యువతిపై అత్యాచారం చేసి.. ఆపై హత్య చేసిన ఘటన రాష్ట్ర వ్యాప్తంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో జాతీయ మహిళా కమిషన్ నర్సు హత్య కేసును సుమోటాగా స్వీకరించింది. ఈ ఘటనపై ఏడు రోజుల్లో పూర్తి నివేదిక సమర్పించాలని తెలంగాణ డీజీపీకి ఆదేశాలు జారీ చేసింది. ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు, హత్యకు గల కారణాల గురించి సమగ్రంగా దర్యాప్తు చేపట్టాలని జాతీయ మహిళా కమిషనర్ లేఖలో పేర్కొన్నారు. నిందితుడిని కస్టడీలోకి తీసుకుని, త్వరితగతిన కేసు దర్యాప్తు పూర్తి చేయాలని ఆమె సూచించారు. నిందితుడి పూర్వ నేరచరిత్రపై ఆరా తీయాలని ఉన్నతాధికారులను ఆదేశించారు. ఈ మేరకు నిందితుడిపై తక్షణమే కఠినచర్యలు తీసుకోవాలని జాతీయ మహిళా కమిషన్ ఆదేశాలు జారీ చేసింది.

# ఒకే వాహనంలో ప్యాసింజర్లు, సరకు రవాణా - ఈ కుర్రాడి టాలెంట్‌కు ఫిదా అవ్వాల్సిందే



చాలామంది విద్యార్థులు చదువు, పరీక్షలకే పరిమితం అవుతుంటారు. కానీ, ఆ యువకుడు మాత్రం చదువులో మేటిగా ఉంటూనే సమాజానికి ఉపయోగపడే సరికొత్త ఆవిష్కరణకు శ్రీకారం చుట్టాడు. రేయింబవళ్లు శ్రమించి ప్యాసింజర్ లోడ్ క్యారీర్ ఈవీ గ్రా.నా.జ.జు.ఎ అనే ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్‌ను రూపొందించాడు. ఒకే వాహనంలో ప్యాసింజర్లు, సరకు రవాణా చేసేలా డిజైన్‌ను పలువురి ప్రశంసలు అందుకుంటున్నాడు. మరి ఎవరా యువ ఆవిష్కర్త? ఆ వాహనం విశేషాలేంటి? నేటి కథనంలోచూద్దాం.మల్టీపర్పస్ ఈవీ ఆవిష్కరణ చేసిన విద్యార్థి : డిగ్రీలు పొందిన తర్వాత కొత్త ఆవిష్కరణలు చేయటం నిన్నటి మాట. కానీ, జెన్ జీ అందుకు పూర్తి భిన్నం. విద్యాభ్యాసం కొనసాగిస్తూనే సరికొత్త ఆవిష్కరణలు చేయడంపై దృష్టి సారిస్తున్నారు. సమాజానికి ఉపయోగపడే వాటిని రూపొందిస్తున్నాడు. ఇందుకు ఉదాహరణే ఈ యువకుడు. ప్రస్తుతం ప్యాసింజర్స్ కోసం, గూడ్స్ రవాణా చేయడానికి వేరువేరుగా వాహనాలు అందుబాటులో ఉన్నాయి. సరిగ్గా ఈ పాయింట్‌నే క్యాచ్ చేశాడీ యువకుడు. ఈ రెండు అవసరాలు తీర్చేలా మల్టీపర్పస్ ఈవీ వెహికల్ డిజైన్ చేశాడు.ఎలక్ట్రిక్ వెహికల్‌పై ఉన్న ఈ యువకుడి పేరు పార్థసారథి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరుకు చెందిన పెద్ద వీరభద్రరావు, లావణ్య దంపతుల కుమారుడు. తండ్రి స్టిక్కరింగ్ వృత్తి, తల్లి గృహిణి. అడ్వాన్స్‌డ్ టెక్నాలజీ సెంటర్స్-ఏటీసీ కేంద్రంలో మెకానికల్ ఎలక్ట్రిక్ వెహికల్ ట్రేడ్‌లో శిక్షణ పూర్తి చేసుకున్నాడు. వైవిధ్యంగా ఏదైనా తయారు చేయాలన్న ఆసక్తితో ఎలక్ట్రిక్ ఫోర్ వీలర్‌ని రూపొందించాలని సంకల్పించాడు. తల్లిదండ్రులు, అధ్యాపకుల సపోర్ట్‌తో ప్రయాణికులతో పాటు సరకులు కూడా తరలించేలా నూతన ఆవిష్కరణ చేశాడు."ఈ ఈవీ వాహనం తయారు చేసేందుకు సుమారు ఏడాది కాలం పట్టింది. దీనిని రూపొందించేందుకు రూ.1.60 లక్షలు ఖర్చయ్యింది. నేను ఓ వైపు కళాశాలకు వెళుతూనే ఈవీని తయారు చేశాను. దీనిని అప్?గ్రేడ్ చేసేందుకు కొంత ఫండ్ అవసరం ఉంది. ఈవీ వాహనం వల్ల నిర్వహణ ఖర్చు తగ్గుతుంది. ప్రభుత్వం ప్రోత్సహించినట్లయితే తక్కువ ఖర్చుతోనే తయారు చేసేందుకు అవకాశముంటుంది. భవిష్యత్‌లో ఇలాంటి ప్రాజెక్టులు మరిన్ని తయారు చేయాలని భావిస్తున్నాను. ఈ వాహనాన్ని టూ ఇన్ వన్‌గా ఉపయోగించుకోవచ్చు. నలుగురు ప్రయాణికులు, 300 కేజీల బరువున్న వస్తువులను మోయొచ్చు" -పార్థసారథి, ఈవీ రూపకర్తఈవీ ప్రత్యేకతలు ఇవే : ఈ వెహికల్ తయారీ కోసం అయాన్ బ్యాటరీ ప్యాక్, 48 వోల్ట్, 1.250 వాట్ల బీఎల్?డీసీ మోటర్, 50 యాంపియర్ కంట్రోలర్, ఈ-రిక్షా వైరింగ్ హార్నెస్, స్టీరింగ్ ర్యాక్, డిఫరెన్షియల్, లైటింగ్ సిస్టమ్ వంటి ఆధునిక పరికరాలు ఉపయోగించాడు పార్థసారథి. 300 కేజీల బరువును సునాయాసంగా మోస్తూ ఎక్కువ దూరం ప్రయాణించవచ్చని అంటున్నారు. వేగంగా ఛార్జింగ్ కావడం, తక్కువ నిర్వహణ ఖర్చుతో పనిచేయడం లాంటి ప్రయోజనాలు ఇందులో ఉన్నాయని చెబుతున్నాడు.ఈవీ తయారీకి లక్ష 65 వేల రూపాయలు ఖర్చయిందని చెబుతున్నాడీ యువ ఆవిష్కర్త. విద్యార్థులు కేవలం నైపుణ్య శిక్షణకే పరిమితం కాకుండా వినూత్న ఆవిష్కరణలు చేసేలా ఏటీసీ కేంద్రం ప్రోత్సహిస్తుందని చెబుతున్నాడు. పెట్రోల్, డీజిల్ వాహనాలతో కాలుష్యం పెరిగిపోతున్న తరుణంలో పర్యావరణ హితమైన వాహనం తయారు చేయాలనే ఆలోచనతోనే ఈ వెహికల్ తయారు చేసినట్లు వివరిస్తున్నాడు.భవిష్యత్?లో మరిన్ని ప్రాజెక్టులు : ఈవీని తయారు చేసేందుకు పార్థసారథికి ఏడాది సమయం పట్టింది. గ్రో గ్రీన్ గ్రో ఎలక్ట్రిక్ , ఈవీ జీరో ఎమిషన్, క్లీన్ ఎనర్జీ బ్రైట్ ఫ్యూచర్ లాంటి నినాదాలతో వెహికల్‌ని ఆవిష్కరించాడు. ఒక వైపు చదువుకుంటూనే మరోవైపు ఫోర్ వీలర్ తయారీపై దృష్టి పెట్టానని చెబుతున్నాడు పుస్తకాల విజ్ఞానంతోనే సరిపెట్టుకోకుండా అన్నింటిలో నైపుణ్యం సాధిస్తే సరికొత్త ఆవిష్కరణలు రూపొందించవచ్చని చెబుతున్నాడీ యువ ఆవిష్కర్త. ప్రస్తుతం ఈ వీలర్ వాహనం గంటకు 35కిలో మీటర్ల వేగంతో ప్రయాణిస్తోందని అంటున్నాడు పార్థసారథి. భవిష్యత్తులో మరిన్ని ప్రాజెక్టులు తయారు చేయాలనే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నాడు.

# నకిలీ కరెన్సీ ముఠా గుట్టురట్టు.. ముగ్గురు అరెస్ట్

**హైదరాబాద్ కమిషనరేట్ : క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**






నగరంలో నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను తయారు చేసి చలామణి చేస్తున్న ముఠా గుట్టును కమిషనర్ టాస్క్‌ఫోర్స్ షామ్‌షాబాద్ జోన్ బృందం, బాలాపూర్ పోలీసులు సంయుక్తంగా రట్టు చేశారు. నకిలీ నోట్ల తయారీ, చలామణికి పాల్పడుతున్న ముగ్గురు నిందితులను పోలీసులు అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి రూ.2,91,100 విలువైన నకిలీ కరెన్సీ నోట్లు, నకిలీ నోట్ల తయారీకి ఉపయోగించిన పలు పరికరాలు, ఇతర సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. పోలీసుల వివరాల ప్రకారం చింతల్ తండా, వడ్డిపట్లకు చెందిన రామావత్ రాము అలియాస్ మహమ్మద్ (36), రామావత్ మోతీలాల్ (35), రామావత్ గాంధీ (19) నకిలీ నోట్ల తయారీ, చలామణికి పాల్పడుతున్నట్లు తెలిపారు. ఈ కేసులో నాగోల్, బండ్లగూడకు చెందిన సుధీర్ జాన్ చెలా అలియాస్ వంశీ పరారీలో ఉన్నట్లు పోలీసులు వెల్లడించారు. రాము జొమాటో డెలివరీ బాయ్‌గా, మోతీలాల్ రాపిడో డ్రైవర్‌గా, గాంధీ ఆటో డ్రైవర్‌గా పనిచేస్తున్నట్లు తెలిపారు. కుటుంబ, ఆర్థిక సమస్యల కారణంగా అక్రమ మార్గంలో డబ్బు సంపాదించేందుకు రాము ప్రయత్నించినట్లు పోలీసులు తెలిపారు. ఈ క్రమంలో తన బంధువు మోతీలాల్‌తో కలిసి యూట్యూబ్, ఇన్‌స్టాగ్రామ్‌లో నకిలీ కరెన్సీ తయారీకి సంబంధించిన వీడియోలను చూసి ఆ విధానాన్ని నేర్చుకున్నట్లు పేర్కొన్నారు. మోతీలాల్‌కు ఆన్‌లైన్‌లో నకిలీ కరెన్సీ తయారీకి సంబంధించిన సమాచారం లభించడంతో అందులో ఉన్న ఫోన్ నంబర్‌ను సంప్రదించి, నకిలీ నోట్లు తయారు చేసేందుకు అవసరమైన రంగు ప్రింటర్, స్కానర్, బాండ్ పేపర్లు తదితర సామగ్రిని సమకూర్చుకున్నట్లు తెలిపారు. అనంతరం ముగ్గురూ కలిసి నకిలీ భారతీయ కరెన్సీ నోట్లను తయారు చేసినట్లు పోలీసులు తెలిపారు. అసలు నోట్లను పోలిన విధంగా నకిలీ నోట్లను తయారు చేయడంతో పాటు వాటర్‌మార్క్ మాదిరి గుర్తులను ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. తయారు చేసిన నకిలీ నోట్లను రాత్రి వేళల్లో వైన్ షాపులు, కూరగాయల మార్కెట్లలో తక్కువ మొత్తాల్లో చలామణి చేసినట్లు తెలిపారు. అలాగే రామావత్ గాంధీ ద్వారా మరిన్ని నకిలీ నోట్లను మార్కెట్‌లో చలామణి చేసేందుకు ప్రయత్నించినట్లు విచారణలో వెల్లడైందని పోలీసులు పేర్కొన్నారు. నిందితుల వద్ద నుంచి 500 రూపాయల విలువైన 437 నకిలీ నోట్లు, 100 రూపాయల విలువైన 648 నకిలీ నోట్లు, 200 రూపాయల విలువైన 39 నకిలీ నోట్లు కలిపి మొత్తం రూ.2,91,100 నకిలీ కరెన్సీని స్వాధీనం చేసుకున్నారు. వీటితో పాటు నకిలీ రూ.500 నోట్ల బండిళ్లు, పిల్లల బ్యాంక్ ఆఫ్ ఇండియా పేరుతో ఉన్న నకిలీ నోట్ల బండిళ్లు, ఎప్సన్ రంగు ప్రింటర్, రంగు స్కానర్, లామినేటర్, పేపర్ కట్టర్, వివిధ రంగుల ద్రావణాలు, తెల్ల కాగితాల బండిళు ్లు, గాంధీ చిత్రాలతో ముద్రించిన బాండ్ పేపర్లు, వాటర్‌మార్క్ పేపర్లు, ఇనుప స్కేల్, గ్లాస్, ఐదు ప్యాకెట్ల గ్రీన్ కలర్ ర్యాపింగ్ పేపర్లు, మూడు స్మార్ట్‌ఫోన్లు, టీజీ 07 బీఈ 9434 నంబర్ గల ద్విచక్ర వాహనాన్ని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. నిందితులను, స్వాధీనం చేసుకున్న సామగ్రిని తదుపరి దర్యాప్తు నిమిత్తం బాలాపూర్ పోలీస్ స్టేషన్ అధికారులకు అప్పగించినట్లు పోలీసులు తెలిపారు. ఈ కేసులో నిందితుల గత చరిత్రపై కూడా పోలీసులు విచారణ చేపట్టారు. ప్రధాన నిందితుడు రామావత్ రాముపై గతంలో నల్గొండ మహిళా పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైనట్లు వెల్లడించారు. ఈ నిందితుల అరెస్టు ఆపరేషన్‌లో కమిషనర్ టాస్క్‌ఫోర్స్ షామ్‌షాబాద్ జోన్ ఇన్‌స్పెక్టర్ డి. కృష్ణమోహన్, బాలాపూర్ పోలీస్ ఇన్‌స్పెక్టర్ సుధాకర్, ఎస్ఐ కె. మాన్సూర్ అలీతో పాటు షామ్‌షాబాద్ జోన్ టాస్క్‌ఫోర్స్, బాలాపూర్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# జేఎన్‌టీయూ--హైటెక్ సిటీ మార్గంలో ట్రాఫిక్ కష్టాలకు చెక్

- ఆర్టీసీ బస్సుల దారి మళ్లింపు.. యూటర్న్‌ల మూసివేతపై పరిశీలన
- జేఎన్‌టీయూ జంక్షన్‌లో పాదచారుల అండర్‌పాస్ ప్రతిపాదన





జేఎన్‌టీయూ జంక్షన్ నుంచి హైటెక్ సిటీ, హైటెక్ సిటీ నుంచి జేఎన్‌టీయూ జంక్షన్ వరకు, విప్రో జంక్షన్ పరిసర ప్రాంతాలతో పాటు బొటానికల్ గార్డెన్ నుంచి ఏఎంబీ మాల్ వరకు నిత్యం ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీకి శాశ్వత పరిష్కారం దిశగా సైబరాబాద్ ట్రాఫిక్ పోలీసులు చర్యలు చేపట్టారు.ఈ సమస్యలపై బుధవారం సమన్వయ సమావేశం నిర్వహించారు. సైబరాబాద్ ట్రాఫిక్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ సన్‌ప్రీత్ సింగ్, ఐపీఎస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ట్రాఫిక్ అదనపు డీసీపీ-1, మాదాపూర్ ట్రాఫిక్ ఏసీపీ, ట్రాఫిక్ అడ్వైజర్ ప్రశాంత్ పాల్గొన్నారు.ప్రధాన మార్గాల్లో ప్రస్తుతం ఉన్న ట్రాఫిక్ ప్రవాహం, రద్దీకి కారణమవుతున్న ప్రాంతాలు, వాహనాల పరస్పర మార్గాల వద్ద ఏర్పడుతున్న సమస్యలను అధికారులు సమగ్రంగా పరిశీలించారు. ట్రాఫిక్ రద్దీని తగ్గించేందుకు ఇంజినీరింగ్, ట్రాఫిక్ నిర్వహణ పరంగా తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు.

జేఎన్‌టీయూ నుంచి హైటెక్ సిటీ, హైటెక్ సిటీ నుంచి జేఎన్‌టీయూ వైపు రాకపోకలు సాగించే ఆర్టీసీ బస్సులను ప్రత్యామ్నాయ మార్గాల్లోకి మళ్లించే అవకాశాలను పరిశీలించారు. రద్దీగా ఉండే ప్రధాన మార్గంపై వాహనాల భారాన్ని తగ్గించడమే లక్ష్యంగా ఈ ప్రతిపాదనను పరిశీలిస్తున్నారు.

ప్రధాన రహదారిలో ఉన్న యూటర్న్‌లను పరిశీలించి, అవసరమైన కొన్ని యూటర్న్‌లను మూసివేయడం ద్వారా వాహనాల క్రాస్ మూవ్‌మెంట్‌ను తగ్గించే అవకాశాలపై చర్చించారు. అనవసరమైన వాహన సంఘర్షణలను నివారించి ట్రాఫిక్‌ను అంతరాయం లేకుండా కొనసాగించడమే ఉద్దేశంగా అధికారులు తెలిపారు.అదేవిధంగా ప్రధాన రహదారికి ఎడమ, కుడి వైపుల నుంచి కలిసే ఓపెనింగ్స్, యాక్సెస్ పాయింట్ల సంఖ్య, వాటి వల్ల ఏర్పడుతున్న వాహనాల విలీనం, మార్గమారి డి సమస్యలను కూడా సమావేశంలో అధ్యయనం చేశారు.

జేఎన్‌టీయూ జంక్షన్‌లో పాదచారుల కోసం అండర్‌పాస్ ఏర్పాటు చేసే ప్రతిపాదనపైనా చర్చ జరిగింది. దీనివల్ల పాదచారులు సురక్షితంగా రహదారిని దాటడంతో పాటు వాహనాలు--పాదచారుల మధ్య ఏర్పడే సంఘర్షణలను తగ్గించవచ్చని అధికారులు భావిస్తున్నారు.

విప్రో జంక్షన్, పరిసర ప్రాంతాల్లో నెలకొంటున్న ట్రాఫిక్ పరిస్థితులను అధికారులు సవివరంగా పరిశీలించారు. వాహనాల రాకపోకలు, రద్దీ పేరుకుపోయే ప్రాంతాలు, వాహనాలు కలిసే పాయింట్లు, బాటిల్‌నెక్స్‌ను స్పష్టంగా గుర్తించేందుకు డ్రోన్ వీడియో ఫుటేజీని పరిశీలించారు. ఈ అధ్యయనం ఆధారంగా ట్రాఫిక్ సర్క్యులేషన్‌ను మెరుగుపరిచే చర్యలపై చర్చించారు.

బొటానికల్ గార్డెన్ నుంచి ఏఎంబీ మాల్ వరకు, ముఖ్యంగా కొత్తగూడ ఫ్లైఓవర్, దాని అప్రోచ్ రోడ్ల వద్ద ఏర్పడుతున్న ట్రాఫిక్ రద్దీని కూడా సమావేశంలో సమీక్షించారు. వాహనాల ప్రవాహాన్ని క్రమబద్ధీకరించడం, రద్దీ ప్రాంతాలను తగ్గించడం, సాఫీగా వాహనాల రాకపోకలు సాగేందుకు అవసరమైన చర్యలను పరిశీలించారు.గుర్తించిన ప్రాంతాల్లో తదుపరి క్షేత్రస్థాయి అధ్యయనాలు, ట్రాఫిక్ ఫ్లో విశ్లేషణ, ఇంజినీరింగ్ చర్యలు చేపట్టాల్సిన అవసరం ఉందని సమావేశంలో నిర్ణయించారు. ప్రతిపాదిత చర్యల సాధ్యాసాధ్యాలు, ప్రభావాన్ని పూర్తిస్థాయిలో పరిశీలించిన అనంతరం అమలు చేయనున్నట్లు అధికారులు తెలిపారు. జేఎన్‌టీయూ--హైటెక్ సిటీతో పాటు పరిసర ప్రధాన కారిడార్లలో సురక్షితమైన, సాఫీగా, అంతరాయం లేని వాహన రాకపోకలను కల్పించడమే లక్ష్యంగా చర్యలు చేపడుతున్నట్లు ట్రాఫిక్ అధికారులు వెల్లడించారు.

# 1200 దాటిన నేపాల్ మృతుల సంఖ్య- వరదలకు అదే కారణమని తేల్చిన ప్రధాని బాలేంద్ర షా



**నేపాల్:**నేపాల్‌లో ఆకస్మిక వరదల కారణంగా ప్రాణాలు కోల్పోయిన వారి సంఖ్య 1200 దాటేసింది. ఈ వరదల్లో ఇప్పటిదాకా 1243 మంది మృత్యువాత పడ్డారు. మరో 4000 మందికి పైగా ఇప్పటికీ గల్లంతయ్యారని జాతీయ విపత్తు అధికారులు తెలిపారు. ఇందులో విదేశీయులు, భద్రతా సిబ్బంది కూడా ఉన్నారు. రసువాలో 45, నౌవాకోట్‌లో 155, ధాడింగ్‌లో 59 మృతదేహాలను సహాయక సిబ్బంది వెలికితీశారు. చిత్వాన్‌లో 348, గూర్ఖాలో 66, తనహున్‌లో 38, తూర్పు నవల్‌పరాసిలో 217, పశ్చిమ నవల్‌పరాసిలో 190 మృతదేహాలు లభ్యమయ్యాయి. వరద ఉధ్ధృతికి కొట్టుకుపోయిన మరో తొమ్మిది మంది మృతదేహాలను భారత్‌లో గుర్తించినట్లు నేపాల్ పోలీసులు తెలిపారు.ఆకస్మిక వరదలకు వాతావరణ మార్పులే కారణంమరోవైపు, నేపాల్?లోని వరదలకు వాతావరణ మార్పులే కారణమని నేపాల్? ప్రధాని బాలేంద్ర షా ధ్రువీకరించారు.

# ఘనంగా గంట శివరెడ్డి జన్మదిన వేడుకలు

**శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన కరణ్‌సింగ్**

**కుత్బుల్లాపూర్: సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**



మహాదేవపురం సీనియర్ కాంగ్రెస్ నాయకుడు గంట శివరెడ్డి జన్మదిన వేడుకలు శుక్రవారం ఆయన నివాసం వద్ద ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భగత్‌సింగ్‌నగర్ సొసైటీ అధ్యక్షుడు కరణ్‌సింగ్ గంట శివరెడ్డిని శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కరణ్‌సింగ్ మాట్లాడుతూ గంట శివరెడ్డి నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ప్రజా సేవలో మరింత కాలం కొనసాగుతూ ప్రజలకు సేవలందించాలని కోరారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, స్థానికులు పాల్గొని గంట శివరెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# చెంగిచెర్లలో వ్యక్తి అదృశ్యం..

**మల్కాజిగిరి కమిషనరేట్, క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**



చెంగిచెర్ల కమలానగర్ కాలనీలో ఓ వ్యక్తి అదృశ్యమైన ఘటనపై మేడిపల్లి పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లాకు చెందిన గుగులోతు మంగ కుటుంబంతో కలిసి ఉపాధి కోసం చెంగిచెర్లకు వచ్చి గత మూడేళ్లుగా కమలానగర్ కాలనీలో నివాసం ఉంటున్నారు. ఆమె భర్త గుగులోతు బాలాజీ (34), తండ్రి బిక్య, మేస్త్రిగా పనిచేస్తున్నాడు. ఆగస్టు 28న సాయంత్రం 5.30 గంటల సమయంలో బాలాజీ ఇంటి నుంచి బయటకు వెళ్లి తిరిగి ఇంటికి రాలేదు. దీంతో కుటుంబ సభ్యులు ఆందోళనకు గురై అతని ఆచూకీ కోసం ప్రయత్నించినప్పటికీ ఫలితం లేకపోవడంతో మేడిపల్లి పోలీసులను ఆశ్రయించారు. ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి బాలాజీ ఆచూకీ కోసం దర్యాప్తు చేపట్టారు. ఆయనకు సంబంధించిన సమాచారం తెలిసిన వారు మేడిపల్లి పోలీసులకు తెలియజేయాలని పోలీసులు కోరారు.

# ఓఆర్ఆర్‌పై కనిపించేలా పెట్రోలింగ్..
# అత్యవసర పరిస్థితుల్లో వెంటనే స్పందించాలి

**- ట్రాఫిక్ భద్రతపై సిబ్బందికి డీసీపీ కె. రాహుల్ రెడ్డి ఆదేశాలు**













**మల్కాజిగిరి కమిషనరేట్ :క్రైమ్ బ్యూరో సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
ఔటర్ రింగ్ రోడ్ (ఓఆర్ఆర్)పై రహదారి భద్రత, అత్యవసర స్పందన, ట్రాఫిక్ నిర్వహణను మరింత బలోపేతం చేసేందుకు పోలీసులు చర్యలు చేపట్టారు. ఇందులో భాగంగా మల్కాజిగిరి ట్రాఫిక్-1 డీసీపీ కె. రాహుల్ రెడ్డి, తిరుమలగిరి డివిజన్ ట్రాఫిక్ ఏసీపీ జి. శంకర్ రాజు, ఆల్వాల్ ట్రాఫిక్ ఇన్‌స్పెక్టర్ జి. పవన్ కుమార్ రెడ్డి, ట్రాఫిక్ అడ్మినిస్ట్రేషన్ ఇన్‌స్పెక్టర్ కె. రాజు, రోడ్ సేఫ్టీ వింగ్ ఇన్‌స్పెక్టర్ ఎస్. ప్రదీప్ గౌడ్, ఐఆర్‌బీ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలపర్స్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ బిశ్వజిత్ సింగ్ (కిట్టు)తో కలిసి షమీర్‌పేట్ టోల్‌గేట్ (ఎగ్జిట్-07)ను సందర్శించారు. ఈ సందర్భంగా ఓఆర్ఆర్ పెట్రోల్ మొబైల్స్ 1, 2, 3 సిబ్బందితో డీసీపీ మాట్లాడి వారి విధులు, బాధ్యతలపై స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. ఓఆర్ఆర్‌పై నిరంతరాయంగా గస్తీ నిర్వహిస్తూ పోలీసుల ఉనికి వాహనదారులకు స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రమాదాలు ఎక్కువగా జరిగే సమయాల్లో, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో ప్రత్యేక అప్రమత్తత పాటించాలని, ప్రమాదాలకు అవకాశం ఉన్న ప్రాంతాల్లో నిరంతరం పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు. రోడ్డు ప్రమాదాలు లేదా ఇతర అత్యవసర పరిస్థితులు ఎదురైతే ఆలస్యం చేయకుండా సంఘటనా స్థలానికి చేరుకుని, వెంటనే ట్రాఫిక్ కంట్రోల్ రూమ్‌కు సమాచారం అందించాలని సూచించారు. నిర్దేశిత విధానాల ప్రకారం అవసరమైన ప్రాంతాల్లో డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు నిర్వహించాలని, రహదారిపై గుంతలు, రోడ్డు నష్టాలు, అడ్డంకులు, ఇతర ప్రమాదకర పరిస్థితులను గుర్తించిన వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని డీసీపీ ఆదేశించారు. అవసరమైన మరమ్మతులు, సవరణల కోసం సంబంధిత ఏజెన్సీలు, రోడ్ సేఫ్టీ విభాగంతో సమన్వయం చేసుకోవాలని సూచించారు.

**రాత్రివేళల్లో మరింత అప్రమత్తంగా ఉండాలి**
ఓఆర్ఆర్ పెట్రోలింగ్ సిబ్బంది భద్రతతో పాటు వాహనదారులకు వారి ఉనికి స్పష్టంగా కనిపించేలా చర్యలు తీసుకోవాలని డీసీపీ స్పష్టం చేశారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో, ప్రతికూల వాతావరణ పరిస్థితుల్లో విధులు నిర్వహించే సమయంలో రిఫ్లెక్టివ్ జాకెట్లు ధరించడం, ఎల్ఈడీ లాఠీలు వెంట ఉంచుకోవడం తప్పనిసరి అని ఆదేశించారు. ఓఆర్ఆర్‌పై ప్రమాదాలను తగ్గించడంతో పాటు వాహనదారులకు సురక్షిత ప్రయాణం కల్పించేందుకు నిరంతర పెట్రోలింగ్, ప్రమాదాలను ముందుగానే గుర్తించడం, అత్యవసర పరిస్థితుల్లో వేగంగా స్పందించడం, అన్ని సంబంధిత విభాగాలతో సమర్థవంతమైన సమన్వయం కీలకమని డీసీపీ కె. రాహుల్ రెడ్డి పేర్కొన్నారు.

# మంథని బస్టాండ్ లో దొంగల హల్ చల్

**నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే మంథని ప్రయాణ ప్రాంగణంలో దొంగలు హల్చల్ చేస్తున్నారు.**




**మంథని,2 సెప్టెంబర్**
నిత్యం ప్రయాణికులతో రద్దీగా ఉండే మంథని ప్రయాణ ప్రాంగణంలో దొంగలు హల్చల్ చేస్తున్నారు. బస్టాండుకు వచ్చే ప్రయాణీకులు తమ గమ్యాన్ని చేరడానికి బస్సు కొరకు నిరీక్షణ చేస్తుంటారు. బస్సు రావడంతో ప్రయాణీకులు ఒక్కసారిగా బస్సు ఎక్కడానికి ప్రయత్నిస్తున్న సమయంలో ఇదే అదునుగా చూసుకొని దొంగలు ప్రయాణికుల వద్ద నుంచి సెల్ ఫోన్ లు దొంగిలిస్తున్నారు. పట్ట పగలే బస్టాండ్ లో చోరీలు..మంథని బస్టాండ్ లో పట్టపగలే దొంగతనాలు జరుగుతున్నాయని రాత్రి సమయంలో ప్రయాణికుల వస్తువులకు రక్షణ ఉంటుందా..? అని ప్రయాణికుల నుంచి ఆవేదన వ్యక్తం అవుతోంది. దొంగలు రద్దీగా ఉన్న బస్టాండ్ తో పాటు కురగాయల మార్కెట్ లో దొంగలు దోపిడీకి పాల్పడుతున్నారన్న స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. సీసీ కెమెరాలకు గ్రహణం..?మంథని బస్టాండ్ లో సీసీ కెమెరాలకు గ్రహణం పట్టిందా..? అని ప్రయాణికుల నుంచి విమర్శలు వస్తున్నాయి. ఆర్టీసీ అధికారులు, పోలీస్ అధికారులు సమన్వయంతో బస్టాండ్ లో పగలు, రాత్రి వేళల్లో దొంగతనాలు జరగకుండా ప్రయాణికులకు రక్షణ కల్పించాలని వేడుకుంటున్నారు.

# కూచిరాజుపల్లిలో కోతుల వీరంగం..

## భయంతో వణుకుతున్న ప్రజలు
## కోతుల దాడిలో యువకుడికి తీవ్ర గాయాలు





**మంథని,2 సెప్టెంబర్ :**
మంథని మున్సిపాలిటీ పరిధిలోని ఐదో వార్డు కూచిరాజుపల్లిలో కోతుల బెడద రోజురోజుకూ తీవ్రంగా మారుతుంది. కోతుల భయంతో ప్రజలు ఇళ్ల నుంచి బయటకు రావలంటేనే వణుకుతున్న పరిస్థితి నెలకొంది. బుధవారం అంబటి శ్రావణ్ పై కోతులు దాడి చేయడంతో తీవ్రంగా గాయపడ్డాడు. స్థానికులు అతడిని ప్రథమ చికిత్స కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. గత వారం రోజులుగా వార్డులో పలువురిపై కోతులు దాడి చేసి గాయపరిచినట్లు స్థానికులు చెబుతున్నారు. ముఖ్యంగా పనుల నిమిత్తం రహదారుల వెంట వెళ్లే ప్రజలను,చిన్నారులను కోతులు వెంబడిస్తూ భయాందోళనకు గురిచేస్తున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇళ్ల పరిసరాల్లోకి చొరబడుతూ నిత్యవసర వస్తువులను ఎత్తుకెళ్లడం,ప్రజలపై దాడులకు పాల్పడటం వంటి ఘటనలు తరచూ జరుగుతున్నాయని పేర్కొన్నారు. కోతుల సమస్య తీవ్రంగా ఉన్నప్పటికీ మున్సిపల్ అధికారులు తగిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదని వార్డు ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కోతుల నివారణకు చర్యలు చేపడుతున్నామని అధికారులు చేసుకున్నప్పటికీ,క్షేత్ర స్థాయిలో సమస్యకు పరిష్కారం కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. కోతుల దాడుల కారణంగా ఎప్పుడు ఏ ప్రమాదం జరుగుతుందోనని ప్రజలు ఆందోళన చెందుతున్నారు. మున్సిపల్ అధికారులు, అటవీశాఖ సిబ్బంది సమన్వయంతో ప్రత్యేక చర్యలు చేపట్టి కోతుల బెడదను నియంత్రించాలని, ప్రజలకు భద్రత కల్పించేలా శాశ్వత పరిష్కారం చూపాలని కూచిరాజుపల్లి వార్డు ప్రజలు కోరుతున్నారు.

# బాలల అభివృద్ధి సంరక్షణకు అంకురా--న్యూ హొరైజన్స్ భాగస్వామ్యం

**-గచ్చిబౌలి, కేపీహెచ్‌బీలో న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ల ప్రారంభం**



**హైదరాబాద్: ప్రతినిధి శ్రవణ్ కుమార్, సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)**
హైదరాబాద్‌లో చిన్నారులకు సమగ్ర బాలల అభివృద్ధి సేవలను మరింత చేరువ చేసేందుకు అంకురా హాస్పిటల్స్ ఫర్ ఉమెన్ & చిల్డ్రన్, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ భాగస్వామ్యాన్ని ప్రారంభించాయి. ఈ భాగస్వామ్యంలో భాగంగా గచ్చిబౌలి, కేపీహెచ్‌బీలోని అంకురా హాస్పిటల్స్ యూనిట్లలో న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్లను బుధవారం ఏర్పాటు చేశారు. ఈ కేంద్రాలను అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం, న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్ డాక్టర్ సమీర్ హెచ్. దల్వాయి లతో కలిసి అల్లు స్నేహా రెడ్డి ప్రారంభించారు. ఈ భాగస్వామ్యం ద్వారా అంకురా హాస్పిటల్స్‌కు చెందిన సమగ్ర వైద్య సేవల వ్యవస్థ, న్యూ హొరైజన్స్‌కు చెందిన బాలల అభివృద్ధి రంగంలోని ప్రత్యేక నైపుణ్యం ఒకే వేదికపైకి రానుంది. నవజాత శిశువులు, చిన్నారులు, కౌమారదశలో ఉన్న పిల్లలకు అభివృద్ధి, ప్రవర్తన, భావోద్వేగం, కమ్యూనికేషన్ తదితర అంశాల్లో అవసరమైన ప్రత్యేక సేవలు అందుబాటులోకి రానున్నాయి.

2003లో ముంబైలో ప్రారంభంన్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ 2003లో ముంబైలో ప్రారంభమై, బాలల అభివృద్ధి రంగంలో ప్రత్యేక సేవలను అందిస్తూ ముందుకు సాగుతోంది. ప్రస్తుతం ముంబైలో ఏడు శాఖలతో పాటు వడోదరలోనూ కేంద్రాన్ని నిర్వహిస్తోంది. ఆన్‌లైన్ ద్వారా కూడా సేవలను అందిస్తోంది. ఆటిజం, ఏడీహెచ్‌డీ, సెరెబ్రల్ పాల్సీ, డౌన్ సిండ్రోమ్, అభ్యసన సమస్యలు, ఇతర న్యూరో-డెవలప్‌మెంటల్ సమస్యలు ఎదుర్కొంటున్న పిల్లల అవసరాలకు అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను సంస్థ నిర్వహిస్తోంది. వివిధ విభాగాల నిపుణులతో సేవలుగచ్చిబౌలి, కేపీహెచ్‌బీలో ఏర్పాటు చేసిన కేంద్రాల్లో డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్లు, ఆక్యుపేషనల్ థెరపిస్టులు, ఫిజియోథెరపిస్టులు, క్లినికల్, కౌన్సెలింగ్ సైకాలజిస్టులు, ప్రత్యేక విద్యా నిపుణులు, స్పీచ్, లాంగ్వేజ్ అండ్ కమ్యూనికేషన్ థెరపిస్టులు సేవలు అందించనున్నారు. పిల్లల అభివృద్ధి అవసరాలను ముందుగానే గుర్తించడం, వారి సామర్థ్యానికి అనుగుణంగా ప్రత్యేక కార్యక్రమాలను రూపొందించడం, తల్లిదండ్రులకు అవసరమైన మార్గదర్శకత్వం అందించడం ఈ కేంద్రాల ప్రధాన లక్ష్యంగా పేర్కొన్నారు. ఒకే కేంద్రంలో వైద్య, చికిత్సా, అభివృద్ధి సంబంధిత వివిధ విభాగాల నిపుణుల సేవలు అందుబాటులో ఉండటంతో కుటుంబాలు వేర్వేరు ప్రాంతాల్లోని నిపుణులను సంప్రదించాల్సిన అవసరం తగ్గుతుందని నిర్వాహకులు తెలిపారు.

**పిల్లలకు సరైన సమయంలో సరైన సేవలు అందాలి: డాక్టర్ కృష్ణ ప్రసాద్**
అంకురా హాస్పిటల్స్ వ్యవస్థాపకులు, మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రసాద్ రావు వున్నం మాట్లాడుతూ ప్రతి చిన్నారికి సరైన సమయంలో సరైన వైద్య సేవలు అందుబాటులో ఉండాలన్నదే తమ లక్ష్యమని తెలిపారు. పిల్లల శారీరక ఆరోగ్యంతో పాటు వారి అభివృద్ధి, భావోద్వేగ అవసరాలను కూడా సమగ్రంగా పరిష్కరించాల్సిన అవసరం ఉందన్నారు. న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్‌తో భాగస్వామ్యం ద్వారా వివిధ రంగాలకు చెందిన నిపుణులను ఒకే వేదికపైకి తీసుకువచ్చామని తెలిపారు. గచ్చిబౌలి, కేపీహెచ్‌బీ కేంద్రాల ద్వారా హైదరాబాద్‌లోని కుటుంబాలకు సమగ్ర బాలల అభివృద్ధి సంరక్షణను మరింత సులభతరం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. పిల్లలు అవసరమైన ప్రత్యేక సహాయాన్ని పొందుతూ తమ పూర్తి సామర్థ్యాన్ని సాధించేలా సహకరించడమే తమ ఉద్దేశమని పేర్కొన్నారు. హైదరాబాద్‌కు విస్తరించడం ఆనందంగా ఉంది: డాక్టర్ సమీర్ దల్వాయిన్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్ వ్యవస్థాపకులు, డైరెక్టర్, డెవలప్‌మెంటల్ పీడియాట్రిషియన్ డాక్టర్ సమీర్ దల్వాయి మాట్లాడుతూ ముంబైలో 24 సంవత్సరాలుగా బాలల అభివృద్ధి రంగంలో కొనసాగిస్తున్న తమ సేవలను హైదరాబాద్‌కు విస్తరించడం ఆనందంగా ఉందన్నారు. భారతీయ కుటుంబాల అవసరాలకు అనుగుణంగా తమ 150 మంది నిపుణులతో కూడిన బృందం న్యూ హొరైజన్స్ డెవలప్‌మెంటల్ ప్రోగ్రామ్‌ను రూపొందించినట్లు తెలిపారు. అంకురా హాస్పిటల్స్‌తో భాగస్వామ్యం ద్వారా హైదరాబాద్‌లో మరింత మంది పిల్లలకు ప్రత్యేక సేవలు అందించే అవకాశం లభించిందన్నారు. ఈ కార్యక్రమానికి హాజరై తమను ప్రోత్సహించిన అల్లు స్నేహా రెడ్డికి, భాగస్వామ్యానికి సహకరించిన అంకురా హాస్పిటల్స్‌కు డాక్టర్ సమీర్ దల్వాయి కృతజ్ఞతలు తెలిపారు. ఉదయం 9 నుంచి రాత్రి 8 గంటల వరకు సేవలుగచ్చిబౌలి, కేపీహెచ్‌బీలోని న్యూ హొరైజన్స్ చైల్డ్ డెవలప్‌మెంట్ సెంటర్లు సోమవారం నుంచి శనివారం వరకు ఉదయం 9 గంటల నుంచి రాత్రి 8 గంటల వరకు పనిచేస్తాయి. హైదరాబాద్‌లో బాలల అభివృద్ధి సేవలకు ప్రాప్యతను మరింత పెంచడంతో పాటు, పిల్లలు, వారి కుటుంబాలకు సమన్వయంతో కూడిన వైద్య, చికిత్సా, అభివృద్ధి సేవలను అందించడంలో ఈ కేంద్రాల ప్రారంభం కీలక ముందడుగుగా నిలుస్తుందని నిర్వాహకులు తెలిపారు.

# మహానేతకు ఘన నివాళు
# లర్పించిన కాంగ్రెస్ శ్రేణులు



**పెబ్బేరు,సెప్టెంబర్ 02**
మహానేత,దివంగత మాజీ ముఖ్యమంత్రి డా.వై.ఎస్. రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా సుభాష్ చౌరస్తాలో బుధవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘన నివాళి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం నాయకులు మాట్లాడుతూ.. ఆరోగ్యశ్రీ, ఫీజు రీయింబర్స్ మెంట్, 108,104 వంటి పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు వైఎస్ అందించిన సంక్షేమ పాలన చిరస్మరణీయమన్నారు. ఆయన ప్రవేశపెట్టిన పథకాలు నేటికీ ప్రజలకు ఆదర్శమని, ఆయన ఆశయ సాధన కోసం కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సుమిత్రఎల్లారెడ్డి, కౌన్సిలర్లు జములమ్మ,తాటికొండ కృష్ణ, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, మండల అధ్యక్షుడు రాంరెడ్డి, కిసాన్ సెల్ జగదీశ్వర్ రెడ్డి,తోకల సత్యనారాయణ,వెంకటరమణ నరసింహ,శివ,రజక నరసింహ పెద్ద రాముడు,చంటి నాయుడు, అంజి,సునీల్ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పాలనకు చెరగని సంతకం.. పేదల గుండెల్లో వైఎస్సార్ పేరు శాశ్వతం

**- ప్రజా సంక్షేమమే పరమావధిగా పాలన.. రైతు, పేద, బడుగు వర్గాలకు అండగా నిలిచిన మహానేత**

**- వైఎస్సార్ ఆశయాలను కొనసాగించడమే ఆయనకు నిజమైన నివాళి: సత్యం శ్రీరంగం**



**కూకట్‌పల్లి: సెప్టెంబర్ 2 (పీపుల్స్ న్యూస్)** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, దివంగత డాక్టర్ వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి సందర్భంగా ఆయన సేవలను స్మరించుకుంటూ పీసీసీ సభ్యుడు, టీపీసీసీ అధికార ప్రతినిధి, కూకట్‌పల్లి నియోజకవర్గ నాయకుడు సత్యం శ్రీరంగం ఘన నివాళులు అర్పించారు. ప్రజా సంక్షేమాన్ని పాలనలో ప్రధాన లక్ష్యంగా చేసుకుని, పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాల జీవితాల్లో మార్పు తీసుకువచ్చిన నాయకుడిగా వైఎస్సార్ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు.వైఎస్సార్ రాజకీయ జీవితాన్ని ప్రజలతో మమేకమై సాగించిన నాయకుడిగా సత్యం శ్రీరంగం కొనియాడారు. ప్రజల సమస్యలను తెలుసుకునేందుకు ఆయన చేపట్టిన పాదయాత్ర ఒక చారిత్రాత్మక ఘట్టమని అన్నారు. మండుటెండలను సైతం లెక్కచేయకుండా వేల కిలోమీటర్లు ప్రజల మధ్య నడిచి, రైతులు, కూలీలు, మహిళలు, యువత, విద్యార్థులు, ఉద్యోగులు, పేదలు ఎదుర్కొంటున్న సమస్యలను ఒగా తెలుసుకున్నారని గుర్తుచేశారు.

**పాదయాత్రతో ప్రజల కష్టాలను తెలుసుకున్న నాయకుడు**

ప్రజల కష్టాలను కార్యాలయాల నుంచి తెలుసుకోవడం కాకుండా స్వయంగా వారి వద్దకు వెళ్లి తెలుసుకోవాలనే ఉద్దేశంతో వైఎస్సార్ చేపట్టిన పాదయాత్ర ఆయన రాజకీయ ప్రస్థానంలో కీలక మలుపుగా నిలిచిందని సత్యం శ్రీరంగం అన్నారు. ఆ పాదయాత్రలో ప్రజల నుంచి వచ్చిన సూచనలు, సమస్యలను పాలనలో ప్రతిబింబింపజేశారని తెలిపారు.ప్రజలు ఎదుర్కొంటున్న ఆరోగ్య సమస్యలు, రైతుల ఆర్థిక ఇబ్బందులు, విద్యార్థుల చదువుకు ఎదురవుతున్న అవరోధాలు, పేద కుటుంబాల జీవన పరిస్థితులను దగ్గరగా పరిశీలించిన వైఎస్సార్ అధికారంలోకి వచ్చిన అనంతరం వాటి పరిష్కారానికి అనేక సంక్షేమ కార్యక్రమాలను అమలు చేశారని పేర్కొన్నారు.

**ఆరోగ్యశ్రీతో పేదలకు వైద్య భరోసా**

పేద కుటుంబాల్లో తీవ్రమైన అనారోగ్యం వస్తే ఆస్తులు అమ్ముకోవాల్సిన పరిస్థితులను మార్చేందుకు ఆరోగ్యశ్రీ వంటి కార్యక్రమానికి వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని సత్యం శ్రీరంగం తెలిపారు. ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాలకు కార్పొరేట్ స్థాయి వైద్యం అందుబాటులోకి రావడానికి ఈ పథకం దోహదపడిందని అన్నారు.పేదల ఆరోగ్యం ప్రభుత్వ బాధ్యత అనే ఆలోచనను ప్రజల్లో బలంగా నాటిన నాయకుడిగా వైఎస్సార్ గుర్తుండిపోతారని పేర్కొన్నారు.

**రైతు సంక్షేమానికి పెద్దపీట**

రైతుల సమస్యలను వైఎస్సార్ అత్యంత ప్రాధాన్యతతో పరిగణించారని సత్యం శ్రీరంగం అన్నారు. రైతులకు ఉచిత విద్యుత్, సాగునీటి ప్రాజెక్టులకు ప్రాధాన్యత, వ్యవసాయ రంగానికి ప్రోత్సాహం వంటి నిర్ణయాలతో రైతుల్లో భరోసా కల్పించారని తెలిపారు.వ్యవసాయాన్ని కేవలం ఒక రంగంగా కాకుండా రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు వెన్నెముకగా భావించి రైతుల ప్రయోజనాలకు అనుగుణంగా విధానాలు రూపొందించారని అన్నారు. రైతు కుటుంబాల సంక్షేమం కోసం వైఎస్సార్ తీసకున్న నిర్ణయాలు చర్చనీయాంశంగా ఉన్నాయని పేర్కొన్నారు. విద్యార్థుల భవిష్యత్తుకు ఫీజు రీయింబర్స్‌మెంట్ అండపేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఆర్థిక ఇబ్బందుల కారణంగా ఉన్నత విద్యకు దూరం కాకూడదనే ఉద్దేశంతో ఫీజు రీయింబర్స్‌మెంట్ వంటి కార్యక్రమాలకు వైఎస్సార్ ప్రభుత్వం ప్రాధాన్యత ఇచ్చిందని సత్యం శ్రీరంగం తెలిపారు.విద్య ద్వారా సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన కుటుంబాల పిల్లలకు మెరుగైన భవిష్యత్తు కల్పించవచ్చనే ఆలోచనతో విద్యారంగంలో అనేక చర్యలు చేపట్టారని అన్నారు. వేలాది మంది విద్యార్థులకు ఉన్నత విద్య అందేలా ఈ కార్యక్రమాలు దోహదపడ్డాయని పేర్కొన్నారు.

**పేదలసంక్షేమమే పాలనకు ప్రామాణికం**

వైఎస్సార్ పాలనలో పేదల సంక్షేమం, రైతుల అభివృద్ధి, విద్య, వైద్యం వంటి అంశాలకు ప్రాధాన్యత లభించిందని సత్యం శ్రీరంగం అన్నారు. ప్రభుత్వ పథకాలు కేవలం కాగితాలకే పరిమితం కాకుండా అర్హులైన ప్రజలకు చేరేలా చర్యలు తీసుకున్నారని తెలిపారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిగా, సామాన్యుల సమస్యలను ఓపికగా వినే నేతగా వైఎస్సార్‌కు ప్రత్యేక గుర్తింపు ఉందన్నారు. అందుకే ఆయన మరణించి సంవత్సరాలు గడిచినా ప్రజల హృదయాల్లో ఆయనపై ఉన్న అభిమానం ఏమాత్రం తగ్గలేదని పేర్కొన్నారు.ప్రజల మనసుల్లో చెరగని ముద్రవైఎస్సార్ అధికారంలో ఉన్న కాలం తక్కువే అయినప్పటికీ ఆయన చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు, అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల జీవితాలపై గణనీయమైన ప్రభావం చూపాయని సత్యం శ్రీరంగం అన్నారు.పేదల ఇళ్లలో సంక్షేమ పథకాల ద్వారా కనిపించిన మార్పు, రైతుల్లో ఏర్పడిన భరోసా, విద్యార్థులకు లభించిన విద్యా అవకాశాలు, పేద కుటుంబాలకు అందిన వైద్య సహాయం వైఎస్సార్ పాలనకు గుర్తుగా నిలిచాయని పేర్కొన్నారు."వైఎస్సార్ పేరు ఒక రాజకీయ నాయకుడి పేరు మాత్రమే కాదు.. పేదల జీవితాల్లో భరోసాకు ప్రతీక. సంక్షేమం, సామాజిక న్యాయం, ప్రజాసేవకు ఆయన చూపిన మార్గం నేటి తరానికి కూడా స్ఫూర్తిదాయకం" అని సత్యం శ్రీరంగం అన్నారు.ఆశయా సాధనతోనే నిజమైన నివాళివైఎస్సార్ వర్ధంతి సందర్భంగా కేవలం ఆయన చిత్రపటానికి నివాళులు అర్పించడం కాకుండా, ఆయన ఆశయాలను ఆచరణలో పెట్టడమే నిజమైన నివాళి అని సత్యం శ్రీరంగం అన్నారు. పేదలు, రైతులు, బడుగు బలహీన వర్గాలకు అండగా నిలవడం, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేయడం ద్వారా వైఎస్సార్ ఆశయాలను ముందుకు తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.ప్రజా సంక్షేమం కోసం జీవితాంతం కృషి చేసిన వైఎస్సార్ సేవలను ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని, ఆయన చూపిన ప్రజాసేవా మార్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ముందుకు సాగాలని సత్యం శ్రీరంగం పిలుపునిచ్చారు.మరపురాని మహానేత వైఎస్సార్‌కు వర్ధంతి సందర్భంగా ఘన నివాళులు అర్పిస్తున్నట్లు సత్యం శ్రీరంగం తెలిపారు.



# ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే చర్చకు రండి.. కేటీఆర్, హరీశ్‌కు మంత్రి అడ్లూరి సవాల్



**హైదరాబాద్, సెప్టెంబర్ 2:** కాంగ్రెస్ వెయ్యి రోజుల పాలనకు సంబంధించి బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌పై మంత్రి అడ్లూరి లక్ష్మణ్ స్ట్రాంగ్ కౌంటర్ ఇచ్చారు. (బుధవారం) ఏబీఎన్-ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ.. వెయ్యి రోజుల్లో కాంగ్రెస్ చేసిన అభివృద్ధి లిస్ట్‌ను మాజీ మంత్రులు కేటీఆర్, హరీశ్ రావుకు వాట్సాప్‌లో పంపిస్తున్నట్లు చెప్పారు. ఛార్జ్‌షీట్ కాదు దమ్ముంటే అసెంబ్లీలో చర్చకు రావాలని సవాల్ విసిరారు. బీఆర్ఎస్ ఛార్జ్‌షీట్‌లో అబద్ధాలు మాత్రమే ఉన్నాయని మండిపడ్డారు.కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన పనులను హరీశ్ రావు, కేటీఆర్, కేసీఆర్‌కు రిపోర్ట్ పంపిస్తున్నట్లు మంత్రి తెలిపారు. వెయ్యి రోజుల పాలనపై చర్చకు సిద్ధమా అని ప్రశ్నించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేపట్టిన పథకాలను అమలు చేస్తూనే కొత్త పథకాలు కూడా ఇస్తున్నామని చెప్పారు. 'మాకు ఇంకా రెండున్నరేళ్ల సమయం ఉంది. అప్పుడే కేటీఆర్‌కు తొందర ఎందుకు' అని ప్రశ్నించారు. బీఆర్ఎస్ 2014-18 మ్యానిఫెస్టో, కాంగ్రెస్ 2023 మ్యానిఫెస్టోపై చర్చకు సిద్ధమా అంటూ ఛాలెంజ్ చేశారు. 'మీ పదేళ్ల పాలన, మా రెండున్నరేళ్ల పాలనపై దమ్ముంటే చర్చకు రండి' అంటూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ సవాల్ చేశారు.

# కాంగ్రెస్‌లో కొత్తవాళ్ల పెత్తనాన్ని సహించను



మునుగోడు ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఉమ్మడి ఏపీ మాజీ సీఎం, దివంగత వైఎస్ రాజశేఖర్ రెడ్డి వర్ధంతి కార్యక్రమంలో పాల్గొన్న ఆయన.. కాంగ్రెస్ పార్టీలో జరుగుతున్న పరిణామాల పై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. కొత్తగా పార్టీలోకి వచ్చిన కొందరు కాంగ్రెస్‌ను కబ్జా చేసి అధికారం చెలాయించాలని చూస్తున్నారని ఆరోపించారు. అలాంటి ప్రయత్నాలను తాను చూస్తూ ఊరుకోబోనని హెచ్చరించారు.తెలంగాణలో వైఎస్ రాజశేఖర్ రెడ్డికి లక్షలాది మంది అభిమానులు ఉన్నారని రాజ్‌గోపాల్ రెడ్డి అన్నారు. తాము వైఎస్సార్ నిజమైన శిష్యులమని పేర్కొన్నారు. వైఎస్సార్ స్ఫూర్తితోనే తాను రాజకీయాల్లోకి వచ్చానని చెప్పారు. రాజకీయాల్లో ఉన్నంతకాలం ఆయన ఆశయాల సాధన కోసం పనిచేస్తానని, వైఎస్సార్‌ను ఎప్పటికీ మరచిపోబోనని అన్నారు. ఎంతమంది కుట్రలు చేసినా, బెదిరింపులకు పాల్పడినా తాను భయపడేది లేదన్నారు. ఎన్నో ఏళ్లుగా కాంగ్రెస్‌ను నమ్ముకున్న నిజమైన కార్యకర్తలకు అన్యాయం జరగకుండా చూస్తానని రాజగోపాల్‌రెడ్డి స్పష్టంచేశారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు, వైఎస్సార్ అభిమానులు పెద్దఎత్తున 'సీఎం.. సీఎం' అంటూ నినాదాలు చేశారు. దీనిపై స్పందించిన రాజ్‌గో పాల్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. 'నన్ను సీఎం.. సీఎం' అని పిలుస్తున్నారు. ఆ సమయం గనక వస్తే దాన్ని బ్రహ్మదేవుడు కూడా ఆపలేడు' అని అన్నారు. రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను మరోసారి అధికారంలోకి తీసుకొచ్చి 'రాజన్న రాజ్యం' కొనసాగిస్తామని రాజ్‌గోపాల్ రెడ్డి పేర్కొన్నారు.

# భోధన్ నుంచి కవిత పోటీ చేయాలనుకుంటే స్వాగతిస్తానన్న షకీల్ అహ్మద్




**నిజామాబాద్ జిల్లా :** రాజకీయాల్లో బోధన్ మాజీ ఎమ్మెల్యే షకీల్ అహ్మద్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర దుమారం రేపుతున్నాయి. రాబోయే ఎన్నికల్లో కల్వకుంట్ల కవిత బోధన్ నియోజకవర్గం నుంచి పోటీ చేయాలని భావిస్తే ఆమెను మనస్ఫూర్తిగా ఆహ్వానిస్తూ ఘన స్వాగతం పలుకుతానని ఆయన స్పష్టం చేశారు. కవిత భర్త అనిల్ స్వగ్రామం 'పొత్తంగల్' బోధన్ నియోజకవర్గం పరిధిలోనే ఉందని, ఆ రకంగా బోధన్ నియోజకవర్గానికి ఆమె సొంత అత్తగారి ఊరు, కోడలిగా పోటీ చేయడానికి పూర్తి హక్కు, అర్హత ఉన్నాయని పేర్కొన్నారు.ఇటీవల కవిత బహిరంగంగా కన్నీళ్లు పెట్టుకున్న ఘటనపై షకీల్ స్పందిస్తూ... ఆ దృశ్యం చూసి తనకు తీవ్ర బాధ కలిగిందని, అది ఆమె వ్యక్తిగత వేదన కావచ్చునని ఆవేదన వ్యక్తం చేశారు. అయితే, కవిత కుటుంబంలో అంతర్గతంగా ఏం జరిగిందనే దానిపై తనకు ఎలాంటి సమాచారం లేదని వ్యాఖ్యానించారుసొంత నియోజకవర్గాన్ని వేరొకరికి ఆఫర్ చేస్తూ షకీల్ చేసిన ఈ ప్రకటనతో ఆయన రాజకీయ భవిష్యత్తుపై కొత్త చర్చ మొదలైంది. ఆయన బీఆర్ఎస్‌ను వీడి కొత్త రాజకీయ దారి వెతుక్కుంటారా లేక పార్టీ మారనున్నారా అనే ఊహాగానాలు నిజామాబాద్ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారాయి.

# స్మార్ట్ రేషన్ కార్డుల కోసం జనం పరేషాన్




**కరీంనగర్ టౌన్:** స్మార్ట్ రేషన్‌కార్డుల్లోని తప్పులను చూసి జనం తలలు పట్టుకుంటున్నారు. జిల్లాలో 3,21,740 మందికి స్మార్ట్‌రేషన్‌కార్డులను పంపిణీ చేసే కార్యక్రమం జరుగుతోంది. మండల కేంద్రాలు, గ్రామీణ ప్రాంతాల్లో కార్డుల పంపిణీ ప్రక్రియ చిన్నచిన్న ఇబ్బందులతో సాగుతుంటే, కరీంనగర్ నగరపాలక సంస్థ పరిధిలో పూర్తిగా అస్తవ్యస్తంగా మారింది. నగరంలోని 66 డివిజన్లలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమాన్ని నగరపాలక సంస్థ శానిటేషన్ విభాగంలోని జవాన్లకు అప్పగించి రెవెన్యూ అధికారులు చేతులు దులుపుకున్నారు.పాత రేషన్‌కార్డుల మాదిరిగా కుటుంబ యజమానురాలి పేరుతోపాటు ఇంటి నంబరు, కాలనీ పేరు, షాపు నెం చెందుతు న్నారు. ఇప్పటి వరకు నగరంలోని కొన్ని డివిజన్లలోనే స్మార్ట్ రేషన్‌కార్డుల పంపిణీ జరుగుతోంది.కొన్ని చోట్ల అసలు ఎప్పుడు, ఎవరు, ఎక్కడ పంపిణీ చేస్తారో, వార్డు కార్యాలయాల్లో ఇస్తారో, ఇంటింటికి తెచ్చి ఇస్తారో తెలియక ప్రజలు అయోమ యానికి గురవుతున్నారు. కొందరు కార్పొ రేటర్లు వారి సమీప డివిజన్లలోని జవాన్లందరిని పిలి పించి దుకాణాల వారీగా విభజించి పంపిణీ చేస్తు న్నారు. కొన్ని చోట్ల అసలు కార్పొరేటర్లు పట్టించు కోకుండా జవాన్ల వద్దకు వెళ్లాలని చెబు తుండడంతో రేషన్‌కార్డుల పంపిణీ గందరగోళంగా మారింది.

# పాంచజన్య సంకల్ప సభ విజయవంతం చేసిన జిల్లా ప్రజలకు ధన్యవాదాలు




**నిజామాబాద్, సెప్టెంబర్ 02 :** నిజామాబాద్ జిల్లా టీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్ మీట్ నిర్వహించినా జిల్లా నాయకులు.టీఆర్ఎస్ పార్టీ ఆర్మూర్ నియోజకవర్గం అధ్యక్షులు మంతెన నవీన్ రెడ్డి మాట్లాడుతూ..నిజామాబాద్ పాంచజన్య సంకల్ప సభ విజయవంతం చేసిన జిల్లా ప్రజలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నము అన్నారు.ఏదైతే పాంచజన్య సంకల్ప సభ లో మా నాయకురాలు కవితక్క కు జరిగిన అన్యాయాన్ని గురించి మాట్లాడడం జరిగింది.సభ లో నిజామాబాద్ మాజీ బిఆర్ఎస్ ఏమ్మెల్యే లు చేసిన అవినీతిని వారు తనకు చేసిన మోసాన్ని ఎండగట్టడంతో నిన్న కానీ ఈ రోజు మాట్లాడిన మాజీ బిఆర్ఎస్ ఏమ్మెల్యే లకు కౌంటర్ ఇచ్చిన జిల్లా నాయకులు.ఏదైతే నిన్న ప్రశాంత్ రెడ్డి మా నాయకురాలి గురించి మాట్లాడుతూ కొన్ని మాటలు మాట్లాడడం జరిగింది.ఈ రోజు ప్రశాంత్ రెడ్డి కి ఈ ప్రెస్ మీట్ ద్వారా చెప్పేది ఒక్కటే మొదటి సారి ఎలక్షన్ లో గెలిచాక మా కవితక్క దగ్గరకి వచ్చి అక్క మీరు మాకోసం చాలా కష్టపడ్డారు అని, నివు ఆర్మూర్ జీవన్ రెడ్డి కళ్ళు మొక్కిన మాట నిజం కదా అని, అడుగుతున్న నీ తీరు అందితే కళ్ళు లేకుంటే జుట్టు పట్టే రకం ఉంది,ఈ రోజు నువు బాల్కొండ లో ఏమి అవినీతి చేస్తున్నావో ప్రజలకు తెల్వది అనుకుంటున్నావ్. బట్టపూర్ క్వారీ లో ఎన్ని అక్రమాలు చేస్తున్నావో నీ అవినీతి చిట్టా అంత ఉంది. అమాయక యువకుల మీద కేసు పెట్టి వారి జీవితాలను నాశనం చేసిన చరిత్ర నిధి.నివు మంత్రి గా ఉన్నప్పుడు ఎలా వ్యవహరించావో ప్రజలందరికీ తెలుసు నీ పతనం. మొన్ననే అయిపోతుండే ఏదో లక్కీగా గెలిచి బయట పడ్డావ్. ఇంకోసారి మా నాయకూరాలి మీద మీరు కానీ మీ అనుచరులు కానీ అనుచితంగా మాట్లాడితే సహించేది లేదని, ఈ వేదిక ద్వారా హెచ్చరిస్తున్నా అన్నారు.జిల్లా నాయకులు దొంత ప్రవీణ్ బోధన్ మాజీ ఏమ్మెల్యే షకీల్ తీరును ఎండగడుతూ కవిత తో బిఆర్ఎస్ లో ఉన్నప్పుడు కవితతో సన్నిహితంగా ఉంది.పనులు చేసుకున్న నీకు గతం మర్చిపో యావా అని షకీల్ అన్నారు. ఇప్పటికైనా మా నాయకురాలి మీద మాట్లాడం బంద్ చేసి ప్రజలు ఎదుర్కొంటున్న బాధల మీద మీ దృష్టి పెట్టండి అన్నారు.జిల్లా నాయకురాలు విజయ లక్ష్మి బీజేపీ ఎంపీ అరవింద్ కి వారి అనుచరులకు కౌంటర్ ఇచ్చారు. అభివృద్ధి చేయడం చేతాగని ఎంపీ ఎవరన్న ఉన్నారు. అంటే అది ధర్మపురి అరవింద్ అన్నారు.ఎన్ని ఏండ్లు గడుస్తున్నా మాధవనగర్ బ్రిడ్జి పూర్తి చేయడానికి నీకు చేస్తా అయితలేదు. నిజామాబాద్ అభివృద్ధి గురించి మాట్లాడితే ఈ రోజు నీ అనుచరులతో ప్రెస్ మీట్ మాట్లాడిస్తున్నావు, అభివృద్ధి చేతాగాదని ఈ రోజు మహిళా నాయకురాలు తో పెట్టించిన ప్రెస్ మీట్ తేట తెల్లం అయిపోయింది.జిల్లా నాయకులు నిజామాబాద్ రూరల్ నాయకులు నరేష్ మాట్లాడుతూ... మా నాయకురాలు జిల్లా కు పార్టీ స్థాపించి మొదటీ సారి గా విచ్చేసినందుకే మా నియోజకవర్గం బిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే కు దడ పుట్టింది.అయిన ఏమ్ మాట్లాడుతున్నాడో ఆయనకే అర్థం అవుతలేదు.అయ్య బాజిరెడ్డి మా కవిత మీరు ఏమీ అభివృద్ధి చేశారో ఎండగట్టింది దానికే మీరు ఆగం అయిపోయి ప్రశాంత్ రెడ్డి చెప్పితే ప్రెస్ మీట్ పెట్టి ఏము మాట్లాడాలో తెల్వక మాట్లాడుతున్నారు.షోకాజ్ నోటీస్ ఇచ్చారా,సస్పెండ్ లెటర్ ఇచ్చారా, తెలుసుకొని మాట్లాడండి అన్నారు.

Printed, Published & Owned by CH. Rajkumar, Published at H.no. 5-5-616, Kothirampur.Dist- Karimnagar 505001. TELANGANA State printed at SRI BALAJI PRINTING PRESS, H.NO.4-4-55, Tilak Road, Karimnagar -505001,
Head office: 2-66-121/122 near ramky one Marvel gajullaramaram Quthbulapur medchal Malkajgiri district. TELANGANA STATE. CHIEF EDITOR : K.SRAVAN KUMAR 9866330400 , RNI. NO. APTEL/2010/35724. EMAIL:Peoplesnews0909@gmail.com